సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
19వ వసంతంలోకి ...
visit us @ https://www.suryaepaper.com
మంగళవారం | 17 మార్చి 2026 | విజయవాడ
సంపుటి 19 | సంచిక 148
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - శిశిర ఋతువు, ఫాల్గుణ మాసం బహుళ పక్షం, త్రయోదశి ఉ.8.11 శతభిషం తె.5.40, వర్జ్యం మ.12.35 నుంచి 2.13 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.41 నుంచి 9.28 వరకు తిరిగి రా.10.58 నుంచి 11.47 వరకు

## అంతరాయం లేకుండా

# ప్రజలకు గ్యాస్ సరఫరా

- గ్యాస్ సిలిండర్లను బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే కఠిన చర్యలు
- ఇండక్షన్ స్టవ్స్ వంటి ప్రత్యామ్నాయాలను అన్వేషించండి
- ఆస్పత్రులు, స్కూళ్లు, దేవాలయాలకు ఇబ్బంది ఉండకూడదు
- గ్యాస్ నిల్వలు, సరఫరాపై ఆర్టీజీఎస్ నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష



2 లో

గృహ వినియోగానికి సంబంధించిన వంట గ్యాస్ సిలిండర్ల సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఆస్పత్రులు, స్కూళ్లు, దేవాలయాలకు ఇబ్బంది రాకుండా నిరంతర సరఫరా ఉండాలని సీఎం సూచించారు. సోమవారం ఆర్టీజీఎస్ నుంచి రాష్ట్రంలోని ఎల్పీజీ నిల్వలు, బుకింగ్, సరఫరా వంటి అంశాలపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఈ సమావేశానికి ఓఎన్జీసీతోపాటు భారత్ పెట్రోలియం, హిందుస్తాన్ పెట్రోలియం, ఇండియన్ ఆయిల్ సహా గ్యాస్ సరఫరా కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. రాష్ట్రంలోని ఎల్పీజీ నిల్వలు, సరఫరా వంటి అంశాలపై పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో 17,209 మెట్రిక్ టన్నుల ఎల్పీజీ స్టాక్ అందుబాటులో ఉందని ఉన్నతాధికారులు వివరించారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన హెచ్ పీసీఎల్,బీపీసీఎల్, ఐఓసీఎల్ సంస్థలకు చెందిన 1154 ఏజెన్సీల నుంచి గ్యాస్ సరఫరా అవుతోందని అధికారుల వెల్లడించారు. ఈ సందర్భంగా ఎల్పీజీ సిలిండర్లు బ్లాక్ మార్కెట్ కు తరలి పోకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రతి వినియోగదారు నుంచి ఓటీపీ తీసుకునే విధానాన్ని అవలంభించడం ద్వారా డొమెస్టిక్ సిలిండర్లు దుర్వినియోగం కాకుండా చూస్తున్నామని అధికారులు చెప్పారు. ్వూజూ సంస్థ 90 శాతానికి పైగా ఓటీపీలతోనే గ్యాస్ సరఫరా చేస్తోందని...ఆ తర్వాత స్థానాల్లో దీూజూ, Xూజూ ఉన్నాయని అధికారులు తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ గౌరవం

# 'స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైస్'

- త్యాగానికి మానవరూపం పొట్టి శ్రీరాములు
- పొట్టి శ్రీరాములు విగ్రహం తెలుగుజాతి గొప్పతనాన్ని అమరావతి నుంచి అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లింది
- నేను తెలుగువాడినని గర్వంగా చెప్పుకుంటున్నాను
- ఆ గౌరవం మనందరికీ ఇచ్చింది పొట్టి శ్రీరాములు
- అమరావతిలో అమరజీవి విగ్రహం ఏర్పాటు చేస్తాననే యువగళం హామీని నిలబెట్టుకున్నా
- అమరావతిలో 58 అడుగుల అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి లోకేష్




2 లో

ఆంధ్రప్రదేశ్ గౌరవం 'స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైస్'. త్యాగానికి మానవరూపం పొట్టి శ్రీరాములు గారు. వారి విగ్రహం ఏర్పాటు తెలుగుజాతి గొప్పతనాన్ని అమరావతి నుంచి అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిందని విద్య, ఐటీ శాఖల మంత్రి మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.




## ఫాస్టాగ్ ఏడాది పాస్ ధర పెంపు

- కొత్త ధరలు ఏప్రియల్ 1 నుంచి అమలు
- వినియోగదారుల జేబుకు చిల్లు

భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ-కీలక నిర్ణయం తీసుకుంది. ఫాస్టాగ్ యాన్యువల్ పాస్ ధర ఛార్జీలు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఏడాదికి మూడు వేలుగా ఉన్న ఈ పాస్ ధరకు మరో రూ.75 పెంచింది. దీంతో రూ. 3075గా నిర్ణయించింది ఆ సంస్థ.




6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## ఈస్ట్-వెస్ట్ కార్గో

# కారిడార్‌గా ఏపీ

- నూతన పోర్టుల్లో త్వరితగతిన ఆపరేషన్లు
- రెండో దశ ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం వేగవంతం
- పోర్టులు, ఫిషింగ్ హార్బర్లపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



2 లో

రాష్ట్రంలోని వివిధ పోర్టుల నుంచి కార్గో హ్యాండ్లింగ్ ఆపరేషన్ల ద్వారా ఈస్ట్ -వెస్ట్ కార్గో కారిడార్గా ఏపీని అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. రాష్ట్రంలో నూతనంగా నిర్మితం అవుతున్న మూలపేట, మచిలీపట్నం, రామాయపట్నం పోర్టుల్లో త్వరితగతిన కార్గో హ్యాండ్లింగ్ ఆపరేషన్లు ప్రారంభం కావాలని సీఎం స్పష్టం చేశారు. సచివాలయంలో పోర్టులు, ఫిషింగ్ హార్బర్లపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ మూడు పోర్టుల నుంచి పొరుగు రాష్ట్రాలైన ఒడిశా, చత్తీస్ఘడ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, తెలంగాణా, కర్ణాటకల హింటర్ ల్యాండ్ నుంచి కార్గో రవాణా జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. మచిలీపట్నం, రామాయపట్నం పోర్టులు 2026 డిసెంబరు నాటికి పూర్తి అవుతాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

## టీడీపీ కేంద్ర కార్యాలయంలో పొట్టి శ్రీరాములు

# జయంతి వేడుకలు

- ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడికి నివాళులు
- పార్టీ నేతలు, కార్యకర్తల ఘన నివాళి



3 లో

ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పొట్టి శ్రీరాములు విగ్రహానికి పార్టీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన నిరాహార దీక్ష దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని తెలిపారు.

## లాభాల్లో స్టాక్

# మార్కెట్లు




5 లో

- గత మూడు రోజులుగా స్టాక్ మార్కెట్ సూచీలు పతనం
- నేడు ట్రేడింగ్ చివరి గంటలో కొనుగోళ్ల జోరు
- మార్కెట్లకు అండగా నిలిచిన ఆటో, బ్యాంకింగ్ షేర్లు
- సెన్సెక్స్ 939, నిఫ్టీ 257 పాయింట్ల లాభంతో ముగింపు

## అంతా ఇంతే!




ఒక్క జగన్‌కు తప్ప...!

## చమురుపై

# ట్రంప్ కన్ను



6 లో

### ఖర్గ్ స్వాధీనానికి సన్నాహాలు

యుద్ధం ప్రారంభమై, సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీని అంతమొందించి రెండు వారాలు దాటినా.. ఇరాన్‌లో పాలనాయంత్రాంగం మాత్రం కొనసాగుతోంది. దీంతో వెనెజువెలా మాదిరిగానే ఇక్కడి వనరులపై పెత్తనం చేయాలన్న ట్రంప్ ఆశ తీరలేదు. అందుకే.. ఇరాన్ ఆర్థిక వ్యవస్థకు ఆయువుపట్టు అయిన ఖర్గ్ ఐలాండ్ పై కన్నేసిన అమె రికా అధ్యక్షుడు.. ఇప్పుడు ఏకంగా దాన్ని ఆక్రమించాలని ప్రణాళికలు చేస్తున్నారు.

## శ్రీవారి దర్శన జూన్

# స్లాట్స్ విడుదల



3 లో

2026 జూన్ నెలకు సంబంధించి టీటీడీ విడుదల చేసే వివిధ దర్శనాల, గదుల కోటా వివరాలు ఈ విధంగా ఉన్నాయి. తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల( సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవ) కు సంబంధించిన మే నెల కోటాను మార్చి 18న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ సేవా టికెట్లు ఎలక్ట్రానిక్ డిప్ కోసం మార్చి 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఈ టికెట్లు పొందిన వారు మార్చి 20 నుండి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి టికెట్లు మంజూరవుతాయి.

## ముస్లింల అభివృద్ధి

# సంక్షేమమే మా లక్ష్యం

- విజయవాడలో ప్రభుత్వ ఇఫ్తార్ విందులో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- ముస్లింల ఆర్థిక, రాజకీయ అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టీకరణ
- 21 నెలల్లో అమలు చేసిన పలు సంక్షేమ పథకాలను వివరించిన ముఖ్యమంత్రి
- గత ప్రభుత్వం తెచ్చిన జీవో 47ను రద్దు చేసి వక్ఫ్ ఆస్తులను కాపాడుతున్నామని వెల్లడి
- మైనారిటీల బడ్జెట్‌ను పెంచామని, ఉర్దూ అకాడమీకి నిధులు కేటాయించామని ప్రకటన

విజయవాడలో సోమవారం ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో కఠోర ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులందరికీ ఆయన రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.



3 లో

## పశ్చిమాసియాలో

# ఉద్రిక్తతలు



6 లో

- 5,500కుపైగా విమానాలు రద్దు
- రాజ్యసభలో వెల్లడించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

ఇజ్రాయెల్-అమెరికా, ఇరాన్‌ల మధ్య దాడులు, ప్రతిదాడులతో పశ్చిమాసియాలో ఉద్రి క్త పరిస్థితులు నెలకొన్నాయి. అగ్రరాజ్య స్థావరా లపై దాడుల పేరిట ఈ ప్రాంతంలోని దేశాలపై ఇరాన్ డ్రోన్లు, క్షిపణులను ప్రయోగిస్తోంది.




# ఆంధ్రప్రదేశ్ గౌరవం 'స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైస్'




- త్యాగానికి మానవరూపం పొట్టి శ్రీరాములు
- పొట్టి శ్రీరాములు విగ్రహం తెలుగుజాతి గొప్పతనాన్ని అమరావతి నుంచి అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లింది
- నేను తెలుగువాడినని గర్వంగా చెప్పుకుంటున్నాను
- ఆ గౌరవం మనందరికీ ఇచ్చింది పొట్టి శ్రీరాములు
- అమరావతిలో అమరజీవి విగ్రహం ఏర్పాటు చేస్తాననే యువగళం హామీని నిలబెట్టుకున్నా
- అమరావతిలో 58 అడుగుల అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి లోకేష్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ గౌరవం 'స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైస్'. త్యాగానికి మానవరూపం పొట్టి శ్రీరాములు గారు. వారి విగ్రహం ఏర్పాటు తెలుగుజాతి గొప్పతనాన్ని అమరావతి నుంచి అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిందని విద్య, ఐటీ శాఖల మంత్రి మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ఆయన 58 రోజుల ఆమరణ నిరాహార దీక్షకు గుర్తుగా ప్రజారాజధాని అమరావతిలో 'స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైస్' పేరుతో నిర్మించిన 58 అడుగుల అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహ ఆవిష్కరణ మహోత్సవంలో సీఎం చంద్రబాబునాయుడుతో కలిసి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు. పొట్టి శ్రీరాములు 125వ జయంతిని పురస్కరించుకుని అమరజీవి త్యాగ శిల్పం వద్ద మంత్రి లోకేష్ నివాళులు అర్పించారు. అమరావతి ప్రాంతంలోని శాఖమూరులో కూటమి ప్రభుత్వం 6.8 ఎకరాల్లో అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి వనాన్ని ఏర్పాటుచేస్తోంది. 6 నెలల రికార్డు సమయంలోనే ప్రాజెక్ట్ మొదట దశ పనులు పూర్తిచేయడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. జై వాసవీ మాత. ఒక మనిషి త్యాగం.. ఒక జాతి గౌరవం. ఒక దీక్ష.. ఒక రాష్ట్రం. అమరజీవి.. చిరంజీవి. మరణంలేని గొప్ప శక్తి. త్యాగానికి మానవరూపం. ఆంధ్రప్రదేశ్ రూపంలో జీవించే ఉన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు గారి 125వ జయంతి రోజు 58 అడుగుల విగ్రహం రూపంలో మనకోసం మళ్లీ జన్మించారు. ఆంధ్రప్రదేశ్ ఆత్మగౌరవం ఈ 'స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైస్'. దూండి రాకేష్ నా దగ్గరకు వచ్చి ఏం పేరు పెట్టాలనేదానిపై సలహా అడిగారు. అప్పుడు నా మనసులో తోచింది ఒక్కటే ఆ విగ్రహం చూస్తే ఆయన త్యాగం గుర్తుకురావాలి. అందుకే 'స్టాచ్యూ ఆప్ శాక్రిఫైస్' అని పెడదాం అని చెప్పాను. అమరజీవి పొట్టి శ్రీరాములు గారి విగ్రహం తెలుగుజాతి గొప్పతనాన్ని అమరావతి నుంచి అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లింది.

**నేను తెలుగువాడినని గర్వంగా చెప్పుకుంటున్నాను**

నేను తెలుగువాడిని, నేను ఆంధ్రప్రదేశ్ పౌరుడినని గర్వంగా చెప్పుకుంటున్నాను. ఆ గర్వం మనందరికీ ఇచ్చింది పొట్టి శ్రీరాములు గారు. ఆయన ఒక వ్యక్తి కాదు తెలుగు గౌరవం. ఆయన ప్రాణత్యాగం.. మన రాష్ట్రం. ఆ మహనీయుడి జయంతి.. మన ఆంధ్రులకు పండుగ. అమరజీవి పొట్టి శ్రీరాములు గారి జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నాను.

**ఈ విగ్రహం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాన్ని మనకు నిత్యం గుర్తుచేస్తుంది :** యువగళం పాదయాత్రలో నేను ఆర్యవైశ్య సోదరులను అనేకసార్లు కలిశాను. వాళ్లకి ఉన్న సమస్యల గురించి చర్చించాం. అధికారంలోకి వచ్చిన వెంటనే కొన్ని పరిష్కరించాం, ఇంకొన్ని సమస్యలు ఉన్నాయి. అవి కూడా పరిష్కరిస్తాం. అమరావతిలో అమరజీవి విగ్రహం ఏర్పాటు చేస్తామని యువగళం పాదయాత్రలో హామీ ఇచ్చాను. ఇచ్చిన హామీని తక్కువ సమయంలోనే నిలబెట్టుకోవడం ఆనందంగా ఉంది. 'స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైస్' 58 అడుగులు అమరజీవి ఆమరణ దీక్షచేసిన 58 రోజులకు సంకేతం. ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకోసం ఆయన చేసిన త్యాగాన్ని మనకు ప్రతిరోజు గుర్తుచేస్తుంది. మనం ఒకరోజు ఉపవాసం ఉండాలి అంటే ఇబ్బంది పడతాం. అలాంటిది ఒక రాష్ట్ర ఏర్పాటుకోసం ఆయన 58 రోజులు దీక్ష చేసి ప్రాణత్యాగం చేశారు. ఈ చరిత్ర భావితరాలకు అందించడం మన బాధ్యత. 2025 సెప్టెంబర్ 3న విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేశాం. 194 రోజుల్లోనే విగ్రహ ఏర్పాటు పూర్తిచేసిన కూటమి ప్రభుత్వం, ట్రస్ట్, అధికారులు, సిబ్బంది, భవన నిర్మాణ కార్మికులు అందరినీ అభినందిస్తున్నాను. మా రౌడీ దూండీని



ఎప్పుడూ స్పీడ్ పెంచాలి అంటూ ఉంటాను. విగ్రహ ఏర్పాటుమాత్రం జెట్ స్పీడ్ లో చేశారు. ఇంత స్పీడ్ గా చేస్తారు అని నేను ఊహించలేదు.

**అమరజీవి పొట్టి శ్రీరాములు నిత్యపోరాటయోధుడు**

పొట్టి శ్రీరాములు గారు స్వార్థంలేని ఉద్యమం చేశారు. సమాజాభివృద్ధి కోసం ఒక కార్యకర్తలా పనిచేశారు. రాజకీయాలు చేయలేదు. పదవులు ఆశించలేదు. గాంధీ సబర్మతి ఆశ్రమంలో చేరారు. స్వాతంత్ర్యం కోసం పోరాడారు. సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొని జైలుకి వెళ్లారు. నెల్లూరులో దళితులకు ఆలయప్రవేశం కోసం ఉద్యమించారు. అంటరానితనంపై పోరాడారు. ఐదుసార్లు నిరాహార దీక్షలు చేశారు. నాడు ఆంధ్రుల ఇబ్బందులు ప్రత్యక్షంగా చూశారు. ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం చేయకపోవడం మహాపాపం అని ప్రకటించారు. కొందరి స్వార్థం కోసం ఆంధ్రుల ఆత్మగౌరవం బలికాకూడదన్నారు. వస్తే ప్రత్యేక రాష్ట్రం..పోతే తన ప్రాణం అనుకున్నారు. దీక్షకు ఎవరూ స్థలం ఇవ్వకపోతే రోడ్డు మీదే ఆమరణదీక్ష చేస్తానన్నారు. ఆయన నిత్యపోరాటయోధుడు. ఆయన నా యువగళం పాదయాత్రకు స్ఫూర్తి. అప్పటి ప్రభుత్వం నా నైట్ బస్ పెట్టుకోవడానికి ఎవరైనా భూమి ఇస్తే 22-ఏలో పెడతామని బెదిరించారు. అప్పుడు నేను ఒకటే చెప్పేవాడిని. ఎవరూ స్థలం ఇవ్వకపోతే నేను రోడ్డు మీద పడుకుంటా అని.

**58 రోజులపాటు దీక్ష చేసి ప్రాణత్యాగంతో ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించారు** : మద్రాసులో బులుసు సాంబమూర్తి ఇంట్లో 1952 అక్టోబర్ 19వ తేదీన ఆమరణ దీక్ష ప్రారంభించారు. దీక్ష మొదటి రోజు 53.9 కేజీల బరువు ఉన్న పొట్టి శ్రీరాములు 58వ రోజు 38.1 కేజీలకు తగ్గారు. పొట్టి శ్రీరాములు గారి స్థానంలో ఏ ఒక్కరున్నా దీక్ష విరమించేవారు. అమరజీవి తాను అనుకున్నట్టే వస్తే రాష్ట్రం..పోతే ప్రాణం అనుకుని దీక్ష విరమించలేదు. 58 రోజులపాటు దీక్ష చేసి తన ప్రాణాలను త్యాగం చేశారు. ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించారు. ఒక్క ప్రాణత్యాగం కోట్ల మందిని కదిలించింది. ఢిల్లీ దిగివచ్చింది. కర్నూలు రాజధానిగా 1953 అక్టోబర్ 1వ తేదీన ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. భారతదేశ చరిత్ర, భౌగోళిక స్వరూపంపై అమరజీవి తీవ్ర ప్రభావం చూపారు ప్రముఖ చరిత్రకారుడు రామచంద్ర గుహ.. అమరజీవి పొట్టి శ్రీరాములు గురించి ఒక వ్యాసం రాశారు. దురదృష్టం ఏంటంటే ఆంధ్రప్రదేశ్ బయట పొట్టి శ్రీరాములు గారిని మర్చిపోయారు అని రాస్తూ.. ఆయన ఏం చెప్పారో తెలుసా? భారతదేశ చరిత్ర, భౌగోళిక స్వరూపంపై అమరజీవి తీవ్ర ప్రభావం చూపారు. ఆయన దీక్ష తరువాత.. భారతదేశ చిత్రపటంపై భాషాప్రయుక్త రాష్ట్రాల రేఖలు ఏర్పడ్డాయని అన్నారు. పొట్టి శ్రీరాములు గారిని భారతదేశ మెర్కాటర్ గా రామచంద్ర గుహ అభివర్ణించారు. 1569లో ప్రపంచ పటాన్ని తయారు చేసిన జర్మన్-ఫ్లెమిష్ భౌగోళిక శాస్త్రవేత్త ఈ మెర్కాటర్. అంతటి గొప్ప వ్యక్తి మన పొట్టి శ్రీరాములు గారి చరిత్ర దేశం మొత్తం గుర్తుపెట్టుకునేలా ఈ విగ్రహం ఏర్పాటు చేసుకోవడం మన అదృష్టం.రాజకీయాలకు అతీతంగా పనిచేసిన గొప్ప వ్యక్తి రోశయ్య గారు మీతో ఎప్పుడు సమావేశం అయినా మొదట గుర్తొచ్చేది రోశయ్య తాత. ఆయన రాజకీయాల్లో స్టేట్స్ మ్యాన్. ఆయన అసెంబ్లీలో మాట్లాడితే అంతా నిశ్శబ్దం. అంత శ్రద్ధగా వినేవారు. ఆయన లేని లోటు కనిపిస్తోంది. రాష్ట్ర విభజన తర్వాత ప్రతి పుట్టిన రోజుకి నేను ఫోన్ చేసి మాట్లాడేవాడిని. రాజకీయాలకు అతీతంగా పనిచేసిన గొప్ప వ్యక్తి మాజీ సీఎం రోశయ్య గారు.అమరావతిలో అమరజీవి విగ్రహం ఏర్పాటుచేస్తాననే యువగళం హామీని నిలబెట్టుకున్నా ఎన్ని కోరికలు తీర్చినా మన దూండి రాకేష్ కు ఇంకో చివరి కోరిక ఉంటుంది. ఇప్పుడు పొట్టి శ్రీరాములు గారి పేరు మీద స్మారక నాణెం విడుదల చేయాలని అడిగారు. కేంద్ర ప్రభుత్వంలో మాట్లాడి స్మారక నాణెం విడుదల కోసం ప్రయత్నం చేస్తున్నాం. ఆయన జయంతి రోజున నేను ఇచ్చిన హామీ నిలబెట్టుకోవడం నా అదృష్టం. భారతదేశమే ఆశ్చర్యపోయేలా విగ్రహావిష్కరణ జరిగింది. యువగళం హామీ నెరవేర్చిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత గారికి, ట్రస్ట్ వారికి, 10 రూపాయల దగ్గర నుంచి కోటి రూపాయలు విరాళం ఇచ్చిన వారు ఉన్నారు. విరాళం ఎంత అనేది కాదు.. మంచిపనిలో భాగస్వామ్యం అవ్వాలనే ఆలోచన గొప్పది. సీఆర్డీయే, అధికారులు, ఆర్యవైశ్య పెద్దలకు అందరికీ అభినందనలు. 12 నెలల్లోనే స్మృతి వనం, ఫోటో గ్యాలరీ, మ్యూజియం, మినీ థియేటర్, ఆడిటోరియం, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ల నిర్మాణం పూర్తిచేయాలని మంత్రి చెప్పారు.ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు ఎస్. సవిత, టీజీ భరత్, పి.నారాయణ, కందుల దుర్గేష్, నాదెండ్ల మనోహర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, ఆర్యవైశ్య కార్పోరేషన్ ఛైర్మన్ దూండి రాకేష్, ఎమ్మెల్యేలు శ్రీరామ్ రాజగోపాల్(తాతయ్య), ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్ కుమార్, కలెక్టర్ శ్రీమతి ఏ. తమీమ్ అన్సారియా, పొట్టి శ్రీరాములు కుటుంబ సభ్యులు, అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు, ఆర్యవైశ్య సామాజిక వర్గ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




### రాష్ట్రానికి ఎల్ పేజీ

## కేటాయింపులు పెంచాలి

- కేంద్ర పెట్రోలియం మంత్రికి లేఖ రాసిన సీఎం
- ప్రజలకు ఇబ్బందులు లేకుండా సరఫరా పెంచాలని సూచన
- కేంద్రానికి సీఎం చంద్రబాబు నాయుడు విజ్ఞప్తి



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : రాష్ట్రంలో ఎల్పీజీ సరఫరా పరిస్థితిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఎల్పీజీ నిల్వలు, బుకింగ్ల పరిస్థితి, పంపిణీ వ్యవస్థపై అధికారులతో చర్చించారు. ప్రజలకు గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇటీవల కొన్ని ప్రాంతాల్లో బుకింగ్లు పెరగడం, వినియోగం అధికం కావడంతో సరఫరా ఒత్తిడి ఏర్పడుతున్న నేపథ్యంలో కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చే ఎల్పీజీ కేటాయింపులను పెంచాలని సీఎం కోరారు. దీనికి సంబంధించి కేంద్ర పెట్రోలియం శాఖకు అధికారుల ద్వారా వివరాలు పంపించాలని ఆదేశించారు. అంతేకాకుండా ఎల్పీజీ పంపిణీ వ్యవస్థను మరింత సమర్థంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా సమయానికి గ్యాస్ సిలిండర్లు అందేలా పర్యవేక్షణ పెంచాలని చెప్పారు. రాష్ట్రంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎల్పీజీ సరఫరా వ్యవస్థను బలోపేతం చేయడం ప్రభుత్వ లక్ష్యమని సీఎం తెలిపారు. రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా సరఫరా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు.

## ప్రజల్లో ఆందోళన తొలగించాలి

- ప్రజలు ఆందోళన చెందకుండా చర్యలు తీసుకోవాలి
- అధికారులను ఆదేశించిన సీఎం చంద్రబాబు నాయుడు



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి :రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై ప్రజల్లో ఎలాంటి ఆందోళన లేదా అపోహలు ఏర్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ప్రజలకు సరైన సమాచారం అందేలా ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా పనిచేయాలని ఆయన సూచించారు. రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై అనవసరంగా ఆందోళనలు వ్యాప్తి చెందకుండా అధికారులు సమయానికి స్పందించాలని సీఎం తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సమీక్షలో ప్రజల్లో నెలకొనే సందేహాలను నివృత్తి చేయడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. ప్రజలలో ఆందోళన, గందరగోళం తలెత్తకుండా ప్రభుత్వ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సీఎం సూచించారు. ప్రభుత్వ చర్యల గురించి ప్రజలకు స్పష్టమైన సమాచారం అందేలా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. అలాగే రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖలు సమర్థంగా పని చేయాలని సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. అవసరమైన సందర్భాల్లో వెంటనే స్పందించి ప్రజల్లో నమ్మకం పెంచేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

### పొట్టి శ్రీరాముల విగ్రహం

## భావి తరాలకు స్ఫూర్తి

### అమరావతిలో పొట్టి శ్రీరాములు విగ్రహం



రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి 58 రోజుల ఆమరణ దీక్షకు గుర్తుగా 58 అడుగుల అమరజీవి పొట్టి శ్రీరాముల కాంస్య విగ్రహం ఏర్పాటు అభినందనీయమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత కొనియాడారు. రాజధాని అమరావతిలోని తుళ్లూరులో సోమవారం నిర్వహించిన అమరజీవి పొట్టి శ్రీరాముల 58 అడుగుల కాంస్య విగ్రహావిష్కరణ సభలో ఆమె మాట్లాడారు. పొట్టి శ్రీరాముల ఆత్మార్పణ ఫలితంగానే ఆంధ్ర రాష్ట్రం ఆవిర్భావించిందన్నారు. నేటి తెలుగు ప్రజల ఉనికి పొట్టి శ్రీరాముల పోరాటంతోనే సాధ్యమైందన్నారు. పొట్టి శ్రీరాముల త్యాగం భవిష్యత్తు తరాలకు తెలియజేయాలన్న లక్ష్యంతోనే భారీ విగ్రహం ఏర్పాటు చేశారన్నారు. 58 రోజుల ఆమరణ దీక్షకు గుర్తుగా 58 అడుగుల అమరజీవి పొట్టి శ్రీరాముల కాంస్య విగ్రహం ఏర్పాటు చేసిన అభినందనీయమన్నారు. విగ్రహం ఏర్పాటు చేసిన అంబేద్కర్ మెమోరియల్ ట్రస్ట్ సభ్యులను మంత్రి సవిత అభినందించారు. పొట్టి శ్రీరాముల భారీ విగ్రహం భావి తరాలకు ఎంతో స్ఫూర్తిని ఇస్తుందన్నారు. అమరజీవ తరవాత తెలుగు వారి సత్తాను ఢిల్లీ చాటిన ఘనత ఎన్న ఎన్టీఆర్ దన్నారు. పొట్టి శ్రీరాముల ఆశయ సాధన, ఎన్టీఆర్ స్ఫూర్తితో ఆంధ్రుల రాజధాని అమరావతిని సీఎం చంద్రబాబు నిర్మిస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో ఆయన రాష్ట్రాన్ని పరుగులు పెట్టిస్తున్నారని కొనియాడారు. దేశంలోనే ఏపీని నెంబర్ వన్ గా నిలబెట్టడానికి కూటమి ప్రభుత్వం విశేష కృషి చేస్తున్నారని మంత్రి సవిత కొనియాడారు.

### పిఎంఏవై గ్రామీణ్ 2.0 పథకంలో

## నిర్మించే ఇళ్ల యూనిట్ ధర ఖరారు



ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ 2.0 పథకం కింద నిర్మించే ఇళ్లకు రాష్ట్ర ప్రభుత్వం యూనిట్ ధరను ఖరారు చేసింది. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.2.39 లక్షలను మంజూరు చేయాలని నిర్ణయించారు. అమరావతి: ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ 2.0 పథకంలో నిర్మించే ఇళ్లకు రాష్ట్ర ప్రభుత్వం యూనిట్ ధరను ఖరారు చేసింది. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.2.39 లక్షలను యూనిట్ ధరగా నిర్ణయించారు. పీఎంఏవై గ్రామీణ్ 2.0 పథకం కింద మంజూరైన ఇళ్లకు ఇది వర్తించనుంది. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పక్కా ఇళ్లు లేని పేద కుటుంబాలకు ఇళ్లు నిర్మించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక సహాయం అందించనున్నాయి.

యూనిట్ కాస్ట్ వివరాలు : మొత్తం యూనిట్ కాస్ట్: రూ.2.39 లక్షలు

కేంద్రం భరించాల్సిన మొత్తం: రూ.95,400 ,రాష్ట్రం భరించాల్సిన మొత్తం: రూ.63,600 ఒక్కో ఇంటి నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి మొత్తం రూ.2.39 లక్షలు ఇవ్వాలని నిర్ణయించారు. ఈ నిధులతో లబ్ధిదారులు తమ ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో గ్రామీణ ప్రాంతాల్లో నివసించే పేద కుటుంబాలకు గృహ వసతి కల్పించడంలో మరింత సహాయం అందుతుందని అధికారులు తెలిపారు.

## ఈస్ట్-వెస్ట్ కార్గో కారిడార్‌గా ఏపీ

- నూతన పోర్టుల్లో త్వరితగతిన ఆపరేషన్లు
- రెండో దశ ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం వేగవంతం
- పోర్టులు, ఫిషింగ్ హార్బర్లపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

ఏపీ స్టేట్ బ్యూరో అమరావతి : రాష్ట్రంలోని వివిధ పోర్టుల నుంచి కార్గో హ్యాండ్లింగ్ ఆపరేషన్ల ద్వారా ఈస్ట్ -వెస్ట్ కార్గో కారిడార్గా ఏపీని అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. రాష్ట్రంలో నూతనంగా నిర్మితం అవుతున్న మూలపేట, మచిలీపట్నం, రామాయపట్నం పోర్టుల్లో త్వరితగతిన కార్గో హ్యాండ్లింగ్ ఆపరేషన్లు ప్రారంభం కావాలని సీఎం స్పష్టం చేశారు. సచివాలయంలో పోర్టులు, ఫిషింగ్ హార్బర్లపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ మూడు పోర్టుల నుంచి పొరుగు రాష్ట్రాలైన ఒడిశా, చత్తీస్గఢ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, తెలంగాణా, కర్ణాటకల హింటర్ ల్యాండ్ నుంచి కార్గో రవాణా జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. మచిలీపట్నం, రామాయపట్నం పోర్టులు 2026 డిసెంబరు నాటికి పూర్తి అవుతాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ రిఫైనరీ కూడా ఏర్పాటైన అనంతరం కంటైనర్, బల్క్ కార్గో పోర్టుగా రామాయపట్నం మారుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రామాయపట్నం నుంచి కడప స్టీల్ ప్లాంట్ వరకూ ప్రత్యేక మార్గాన్ని వేసేందుకు కూడా రైల్వే శాఖ ఆమోదం తెలిపిందని సీఎం తెలిపారు. మూడు పోర్టులకు సమీపంలోనూ పోర్టు టౌన్ షిప్ ఏర్పాటు చేయడం ద్వారా వాణిజ్య పరమైన లావాదేవీలు కూడా పెరుగుతాయని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. వీటితో



పాటు పోర్టులకు సమీపంలో పారిశ్రామిక కారిడార్లు కూడా అభివృద్ధి చెందేందుకు ఆస్కారం ఉందన్నారు. రెండో దశలో బుడిగట్లపాలెం, పూడిమడక, కొత్తపట్నం ఫిషింగ్ హార్బర్లను కూడా వేగంగా చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. సమీప భవిష్యత్తులో ప్రతీ 50 కిలోమీటర్లకు పోర్టు, ఫిషింగ్ హార్బర్లు రానున్న నేపథ్యంలో ఈస్ట్ కోస్టు లాజిస్టిక్స్ హబ్ గా ఏపీ మారుతుందన్నారు. ఏపీలో ఉన్న పోర్టులు కార్గో హ్యాండ్లింగ్లో గేమ్ ఛేంజర్గా మారాలని సీఎం సూచనలు చేశారు. ప్రస్తుతం యుద్ధం కారణంగా దుబాయ్, గల్ఫ్ దేశాల్లోని ఓడరేవులు ఇబ్బందుల్లో పడ్డాయని.. ఇప్పుడు భారత్ లోని ఈస్ట్ కోస్ట్ లో ఉన్న పోర్టులే సురక్షితం అన్న అభిప్రాయం వచ్చిందని ఈ ప్రయోజనాన్ని అందిపుచ్చుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ సమీక్షలో పెట్టుబడులు, మౌలిక సదుపాయాల కల్పన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, మారి టైమ్ బోర్డు సీఈఓ అభిషేక్ కుమార్ హాజరయ్యారు.

# అంతరాయం లేకుండా ప్రజలకు గ్యాస్ సరఫరా





- గ్యాస్ సిలిండర్లను బ్లాక్ మార్కెట్టుకు తరలిస్తే కఠిన చర్యలు
- ఇండక్షన్ స్టవ్స్ వంటి ప్రత్యామ్నాయాలను అన్వేషించండి
- ఆస్పత్రులు, స్కూళ్లు, దేవాలయాలకు ఇబ్బంది ఉండకూడదు
- గ్యాస్ నిల్వలు, సరఫరాపై ఆర్టీజీఎస్ నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి గృహ వినియోగానికి సంబంధించిన వంట గ్యాస్ సిలిండర్ల సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఆస్పత్రులు, స్కూళ్లు, దేవాలయాలకు ఇబ్బంది రాకుండా నిరంతర సరఫరా ఉండాలని సీఎం సూచించారు. సోమవారం ఆర్టీజీఎస్ నుంచి రాష్ట్రంలోని ఎల్పీజీ నిల్వలు, బుకింగ్, సరఫరా వంటి అంశాలపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఈ సమావేశానికి ఓఎన్జీసీతోపాటు భారత్ పెట్రోలియం, హిందుస్తాన్ పెట్రోలియం, ఇండియన్ ఆయిల్ సహా గ్యాస్ సరఫరా కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. రాష్ట్రంలోని ఎల్పీజీ నిల్వలు, సరఫరా వంటి అంశాలపై పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో 17,209 మెట్రిక్ టన్నుల ఎల్పీజీ స్టాక్ అందుబాటులో ఉందని ఉన్నతాధికారులు వివరించారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన హెచ్ పీసీఎల్,బీపీసీఎల్, ఐఓసీఎల్ సంస్థలకు చెందిన 1154 ఏజెన్సీల నుంచి గ్యాస్ సరఫరా అవుతోందని అధికారుల వెల్లడించారు. ఈ సందర్భంగా ఎల్పీజీ సిలిండర్లు బ్లాక్ మార్కెట్ కు తరలి పోకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రతి వినియోగదారు నుంచి ఓటీపీ తీసుకునే విధానాన్ని అవలంభించడం ద్వారా డొమెస్టిక్ సిలిండర్లు దుర్వినియోగం కాకుండా చూస్తున్నామని అధికారులు చెప్పారు. ఎూజా సంస్థ 90 శాతానికి పైగా ఓటీపీలతోనే గ్యాస్ సరఫరా చేస్తోందని...ఆ తర్వాత స్థానాల్లో దీూజా, xూజా ఉన్నాయని అధికారులు తెలిపారు. ఓటీపీల విషయంలో ఏమైనా ఇబ్బందులుంటే... స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాల ద్వారా సమన్వయం చేసుకుంటూ..ఆర్టీజీఎస్ నుంచి సాంకేతిక సాయాన్ని ఆయా గ్యాస్ సరఫరా కంపెనీలకు అందించే ఏర్పాట్లు చేస్తున్నట్టు అధికారులు సీఎంకు తెలిపారు. గ్యాస్ డెలివరి విషయంలో సిలిండర్లు దుర్వినియోగం కాకుండా టెక్నాలజీని ఉపయోగించి పని చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఎల్పీజీ గ్యాస్ సిలెండర్ల సరఫరా విషయంలో సాధారణ పరిస్థితుల్లో ఒకటిన్నర రోజుల్లోనే డెలివరి జరిగేదని...కానీ ఇప్పుడు రెండున్నర రోజులు పడుతుందని అధికారులు వెల్లడించారు. గతంతో పోల్చుకుంటే రీఫిల్ బుకింగ్ గడవు పెరిగిందని... ఇలాంటి సమయంలో గతంలో మాదిరిగానే డెలివరిని ఒకటిన్నర రోజుల్లోనే అందించగలిగితే ప్రజల్లో గ్యాస్ సరఫరా విషయంలో ఆందోళన ఉండదని సీఎం చంద్రబాబు సూచించారు. ఎల్పీజీ సరఫరా విషయంలో ప్రజల్లోని ఆందోళనలు తొలగించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

కీలక వ్యవస్థలకు ఇబ్బంది కలగకూడదు : కొన్ని కీలక వ్యవస్థలకు గ్యాస్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. అన్నక్యాంటీన్లకు గ్యాస్ సరఫరా విషయంలో ఏమైనా ఇబ్బందులు ఎదురయ్యాయా అని ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఈ సమావేశానికి ఓఎన్జీసీతోపాటు భారత్ పెట్రోలియం, హిందుస్తాన్ పెట్రోలియం, ఇండియన్ ఆయిల్ సహా గ్యాస్ సరఫరా కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. రాష్ట్రంలోని ఎల్పీజీ నిల్వలు, సరఫరా వంటి అంశాలపై పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో 17,209 మెట్రిక్ టన్నుల ఎల్పీజీ స్టాక్ అందుబాటులో ఉందని ఉన్నతాధికారులు వివరించారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన హెచ్ పీసీఎల్,బీపీసీఎల్, ఐఓసీఎల్ సంస్థలకు చెందిన 1154 ఏజెన్సీల నుంచి గ్యాస్ సరఫరా అవుతోందని అధికారుల వెల్లడించారు. ఈ సందర్భంగా ఎల్పీజీ సిలిండర్లు బ్లాక్ మార్కెట్ కు తరలి పోకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రతి వినియోగదారు నుంచి ఓటీపీ తీసుకునే విధానాన్ని అవలంభించడం ద్వారా డొమెస్టిక్ సిలిండర్లు దుర్వినియోగం కాకుండా చూస్తున్నామని అధికారులు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 17 సెంట్రల్లీ కిచెన్ల ద్వారా అన్న క్యాంటీన్లకు ఆహారం సరఫరా జరుగుతోందని... వాటికి ఎలాంటి ఇబ్బందుల్లేవని అధికారులు చెప్పారు. ఈ విషయంలో పూర్తి స్థాయిలో మానిటర్ చేస్తున్నామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీంతో పాటు ఆస్పత్రులు, స్కూళ్లు, దేవాలయాలు వంటి వాటిల్లో రోజు వారీ కార్యాకలాపాలకు ఇబ్బందులు రాకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని..నిరంతరం ఆయా శాఖలకు చెందిన అధికారులతో సంప్రదింపులు జరుపుతూ ఉండాలని సీఎం ఆదేశించారు. హాస్టళ్లు వంటి వాటిల్లో కూడా ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. ఇక ఎల్పీజీ వినియోగం తగ్గించుకునేలా హోటళ్ల అసోసియేషన్లతో ప్రభుత్వం సంప్రదింపులు జరపాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇప్పటికే హోటళ్ల అసోసియేషన్లకు చెందిన కొందరు ప్రతినిధులతో మాట్లాడుతున్నామని... వాళ్లు ప్రభుత్వానికి పూర్తిగా సహకరిస్తామన్నారని మంత్రి అచ్చెన్నాయుడు సీఎం చంద్రబాబుకు వివరించారు. ఇక చిన్న చిన్న వ్యాపారులకు రోజువారీ కార్యకలాపాలకు ఇబ్బందులు పడకుండా.. వారి జీవనోపాధికి ఆటంకం కలగకుండా ఉండేలా కిరోసిన్ సరఫరా చేసే అంశాన్ని పరిశీలించాలని మంత్రి నాదెండ్ల మనోహర్ సమావేశంలో ప్రస్తావించారు. ఇక ఎల్పీజీ గ్యాస్ సరఫరాకు ప్రత్యామ్నాయ విధానాలను పరిశీలించాలని సీఎం ఆదేశించారు. సంక్షోభ సమయంలోనే ప్రత్యామ్నాయాల గురించి ఆలోచన చేసి.. వ్యవస్థలను పటిష్టం చేసుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి వివరించారు. యుద్ధం జరుగుతున్న సందర్భంలోనే కాకుండా.. యుద్ధ విరమణ తర్వాత కూడా కొన్ని రోజులు పాటు ఇబ్బందులు తలెత్తే అవకాశాలు లేకపోలేదని.. వాటిని కూడా అంచనా వేసుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చెప్పారు. ఇక ఓఎన్జీసీ, గెయిల్, బీజీఎల్ వంటి సంస్థలతో ఇంటింటికి గ్యాస్ పైప్ లైన్ కనెక్షన్లు ఇచ్చే సంస్థలు సమన్వయం చేసుకుని పని చేయాలని సీఎం సూచించారు. ఈ క్రమంలో గ్యాస్ పైప్ లైన్ల విస్తరణకు అవసరమైన చర్యలపై దృష్టి పెట్టాలని సీఎం చెప్పారు. ఇండక్షన్ స్టవ్ లను కూడా అందుబాటులోకి తీసుకురావాలని సీఎం సూచించారు. ఏపీ, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలకు త్వరలోనే మరింత ఎల్పీజీ కేటాయింపులను కేంద్రం చేయనున్నట్టు అధికారులు వెల్లడించారు. వివిధ ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లకుండా తీసుకోవాల్సిన చర్యల పైనా అధికారులు దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సమీక్షలో వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




# గ్యాస్ సిలిండర్ దుర్వినియోగం కాకూడదు

- యుద్ధ ప్రభావంతో దేశవ్యాప్తంగా ఎల్పీజీ నిల్వలపై ప్రభావం
- రాష్ట్రంలో 17,209 మెట్రిక్ టన్నుల ఎల్పీజీ స్టాక్

**అందుబాటులో ఉంది : సీఎం చంద్రబాబు నాయుడు**



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : యుద్ధ ప్రభావం నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఎల్పీజీ సరఫరాలో అంతరాయాలు ఏర్పడే అవకాశం ఉన్నందున గ్యాస్ సిలిండర్లను దుర్వినియోగం చేయకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. బుకింగ్ చేసి అవసరానికి మించిన సిలిండర్లను నిల్వ చేయకుండా ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు.రాష్ట్రంలో ప్రస్తుతం పరిస్థితి నియంత్రణలోనే ఉందని సీఎం పేర్కొన్నారు. అధికారుల సమాచారం ప్రకారం రాష్ట్రంలో 17,209 మెట్రిక్ టన్నుల ఎల్పీజీ నిల్వలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సరఫరా వ్యవస్థను కొనసాగిస్తున్నట్లు వివరించారు.గ్యాస్ డెలివరీ ప్రక్రియను మరింత సమర్థంగా నిర్వహించాలని అధికారులకు సీఎం ఆదేశించారు. అవసరమైన చోట సరఫరా పెంచి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, అవసరానికి తగ్గట్టు మాత్రమే గ్యాస్ వినియోగించాలని సీఎం పిలుపునిచ్చారు.

## టీడీపీ కేంద్ర కార్యాలయంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

- ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడికి నివాళులు
- పార్టీ నేతలు, కార్యకర్తల ఘన నివాళి



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పొట్టి శ్రీరాములు విగ్రహానికి పార్టీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన నిరాహార దీక్ష దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని తెలిపారు. తెలుగు ప్రజల అభ్యున్నతి కోసం ఆయన చేసిన త్యాగం ఎప్పటికీ మరువలేనిదని పేర్కొన్నారు.పొట్టి శ్రీరాములు చూపిన మార్గంలో నడుస్తూ తెలుగు సమాజ అభివృద్ధి కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా నేతలు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో**

## శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



తిరుపతి : తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో మార్చి 19వ తేదీ ఉగాది ఆస్థానం పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా జరిగింది.ఇందులో భాగంగా తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, సహస్రనామార్చన నిర్వహించారు. తరువాత ఉదయం 7 నుండి 9 గంటల వరకు శ్రీ గోవిందరాజస్వామివారి సన్నిధి, శ్రీ పార్థసారథి స్వామివారి సన్నిధి, శ్రీ ఆండాల్ అమ్మవారు, శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి, శ్రీ పుండరికవల్లీ ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం ఉదయం 9.30 గంటల నుండి భక్తులను సర్వదర్శనానికి అనుమతించారు.ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి శాంతి, ఏఈవో శ్రీ నారాయణ చౌదరి, సూపరింటెండెంట్ శ్రీ చిరంజీవి, అర్చక బృందం పాల్గొన్నారు.

## ఏపీ ఆవిర్భావానికి పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేశారు

**డా. అరవింద్ కుమార్**




తిరుపతి : తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన మహనీయుడు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు అని ద్రావిడియన్ విశ్వవిద్యాలయం చరిత్ర విభాగం ఆచార్యులు డా. అరవింద్ కుమార్ కొనియాడారు.తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో సోమవారం శ్రీ పొట్టి శ్రీరాములు 125వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపన్యాసకులుగా విచ్చేసిన డా. అరవింద్ కుమార్ మాట్లాడుతూ, శ్రీ పొట్టి శ్రీరాములు మహాత్మా గాంధీ సిద్ధాంతాలకు ఆకర్షితుడై అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని తెలిపారు. ఇతరుల కోసం తమ జీవితాన్ని ఫణంగా పెట్టి పోరాడేవారే నిజమైన నాయకులుగా నిలుస్తారని, ఇందుకు శ్రీ పొట్టి శ్రీరాములు గొప్ప ఉదాహరణగా నిలిచారని చెప్పారు.ఆంధ్రుల ఆత్మగౌరవం కోసం ఎంతవరకైనా వెళ్లాలన్న ఆయన దృఢ సంకల్పం ఎంతో గొప్పదని పేర్కొన్నారు. తెలుగు భాష ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు అహింసా మార్గంలో ఆయన పోరాటాన్ని కొనసాగించారని వివరించారు. చెన్నైలోని రాయపేట రోడ్డులో గల శ్రీ బులుసు సాంబమూర్తి నివాసంలో నిరాహార దీక్ష ప్రారంభించి, పట్టుదలతో దీక్షను కొనసాగించి చివరకు ప్రాణత్యాగం చేశారని తెలిపారు.అనంతరం పలువురు టీటీడీ ఉద్యోగులు ప్రసంగించారు. కార్యక్రమానికి ముందు అతిథులు శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.సంక్షేమ విభాగం డెప్యూటీ ఈవో శ్రీ ఆనందరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టీటీడీ ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**వైసీపీకి షాక్..**

## పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి అరెస్ట్..

నెల్లూరు : నెల్లూరు జిల్లాలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి గట్టి షాక్ తగిలింది. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, చిల్లకూరుకు చెందిన కీలక నేత కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. సత్యనారాయణ రెడ్డి ప్రయాణ సమాచారం అందుకున్న పోలీసులు, ఆయనను రేణిగుంట విమానాశ్రయం వద్ద అదుపులోకి తీసుకున్నారు. కలవకూరు సమీపంలోని స్వర్ణముఖి నది వద్ద గతంలో జరిగిన ఒక దాడి ఘటనకు సంబంధించి నమోదైన కేసులో ఈ అరెస్ట్ జరిగినట్లు తెలుస్తోంది.కలవకూరు సమీపంలోని స్వర్ణముఖి నది వద్ద గతంలో జరిగిన ఒక దాడి ఘటన రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. నది పరివాహక ప్రాంతంలో జరిగిన ఘర్షణలు, భౌతిక దాడులకు సంబంధించి నమోదైన కేసులో సత్యనారాయణ రెడ్డి ప్రధాన నిందితుడిగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఇదే కేసులో పెళ్లకూరు మండల ఎంపీపీ శేఖర్ రెడ్డిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. నెల్లూరు జిల్లాలో బలమైన పట్టున్న కామిరెడ్డి అరెస్ట్ తో స్థానిక వైసీపీ శ్రేణుల్లో ఆందోళన మొదలైంది.

# ఏపీని లాజిస్టిక్స్ హబ్‌గా తీర్చిదిద్దాలి

- ఈస్ట్-వెస్ట్ కారిడార్ అభివృద్ధిపై సీఎం సమీక్ష
- పోర్టులు, విమానాశ్రయాలు, రహదారులు-రైల్వేలను సమగ్రంగా అనుసంధానం చేయాలని ఆదేశాలు
- రాష్ట్రంలో సరుకు రవాణా వేగవంతానికి మల్టీ మోడల్ కనెక్టివిటీపై దృష్టి
- లాజిస్టిక్స్ పార్కులు, గిడ్డంగులు, ట్రాన్స్‌పోర్ట్ సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం
- పెట్టుబడులను ఆకర్షించేలా మౌలిక వసతులను బలోపేతం చేయాలని సూచనలు
- సచివాలయంలో అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం

ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : ఆంధ్రప్రదేశ్‌ను దేశంలో ప్రముఖ లాజిస్టిక్స్ హబ్‌గా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలో సరుకు రవాణా వ్యవస్థను మరింత సమర్థవంతంగా మార్చేందుకు ఈస్ట్--వెస్ట్ కారిడార్ అభివృద్ధిపై దృష్టి సారించాలని అధికారులకు ఆదేశించారు. ఈ నేపథ్యంలో సచివాలయంలో సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి ప్రాజెక్టుల పురోగతిపై చర్చించారు.రాష్ట్రంలోని పోర్టులు, విమానాశ్రయాలు, జాతీయ రహదారులు, రైల్వే మార్గాలను సమగ్రంగా అనుసంధానం చేయడం ద్వారా సరుకు రవాణా వేగవంతం అవుతుందని సీఎం పేర్కొన్నారు. మల్టీ మోడల్ కనెక్టివిటీని బలోపేతం చేస్తే పరిశ్రమలకు అవసరమైన రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని చెప్పారు. దీంతో రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు ఆకర్షితమవుతాయని అభిప్రాయపడ్డారు.లాజిస్టిక్స్ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు రాష్ట్రంలో ఆధునిక లాజిస్టిక్స్ పార్కులు, గిడ్డంగులు, ట్రాన్స్‌పోర్ట్ టెర్మినల్స్ ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. ముఖ్యంగా పోర్టుల సమీపంలో ప్రత్యేక లాజిస్టిక్స్ సదుపాయాలను అభివృద్ధి చేస్తే ఎగుమతులు, దిగుమతులు మరింత వేగవంతం అవుతాయని అన్నారు.సచివాలయంలో జరిగిన ఈ



సమీక్ష సమావేశంలో అధికారులు ఈస్ట్--వెస్ట్ కారిడార్ ప్రణాళికలు, రహదారి నెట్‌వర్క్ విస్తరణ, లాజిస్టిక్స్ హబ్‌ల అభివృద్ధిపై వివరాలు ప్రజెంటేషన్ ద్వారా సీఎం దృష్టికి తీసుకువచ్చారు. ప్రాజెక్టులు నిర్దిష్ట గడువుల్లో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు.రాష్ట్ర అభివృద్ధిలో లాజిస్టిక్స్ రంగం కీలక పాత్ర పోషిస్తుందని, మౌలిక వసతులు బలోపేతం చేస్తే పరిశ్రమల అభివృద్ధికి కూడా దోహదపడుతుందని సీఎం పేర్కొన్నారు. ఈ దిశగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.



# శ్రీవారి దర్శన జూన్ స్లాట్స్ విడుదల

తిరుమల: 2026 జూన్ నెలకు సంబంధించి టీటీడీ విడుదల చేసే వివిధ దర్శనాల, గదుల కోటా వివరాలు ఈ విధంగా ఉన్నాయి. తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల( సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవ) కు సంబంధించిన మే నెల కోటాను మార్చి 18న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ సేవా టికెట్లు ఎలక్ట్రానిక్ డిప్ కోసం మార్చి 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఈ టికెట్లు పొందిన వారు మార్చి 20 నుండి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి టికెట్లు మంజూరవుతాయి.

**21న ఆర్జిత సేవా టికెట్ల విడుదల**

కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ, జ్యేష్ఠాభిషేకం టికెట్లను 21న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.

**వర్చువల్ సేవల కోటా విడుదల**

వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటాను 21న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.

**23న అంగ ప్రదక్షిణ టోకెన్లు విడుదల**

అంగ ప్రదక్షిణ టోకెన్ల కోటాను 23న ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు.

**శ్రీవాణి దర్శన కోటా విడుదల**

శ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్ల కోటాను 23న ఉదయం 11 గంటలకు విడుదల చేయనున్నారు.

**వృద్ధులు, దివ్యాంగుల దర్శన కోటా...**

వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలి వ్యాధులున్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను 23న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.

**24న ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటా విడుదల**

ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను 24న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.

**తిరుమల, తిరుపతిలలో గదుల కోటా విడుదల...**

తిరుమల, తిరుపతిలలో గదుల కోటాను 24న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు.

# వేసవిలో హాయిగొలిపే చిరు జల్లులు

**వచ్చే 3 రోజులు పలు ప్రాంతాల్లో...వానలు**



అమరావతిః ఆదివారం నాటి మరాఠ్వాడ నుంచి ఉత్తర అంతర తమిళనాడు వరకు ఉన్న ద్రోణి ఇప్పుడు ఉత్తర అంతర కర్ణాటక నుండి కొమోరిన్ ప్రాంతం వరకు అంతర్గత కర్ణాటక, తమిళనాడు మీదుగా సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో విస్తరించి ఉంది. మరోవైపు ఉత్తర తీరప్రాంత తమిళనాడుపై సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మీ ఎత్తులో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉంది. అంతేకాదు.. ఆంధ్రప్రదేశ్ ఽ యానాంలో దిగువ ట్రోపో ఆవరణములో దక్షిణ, నైరుతి దిశగా గాలులు వీస్తున్నాయి. వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు సూచనలు చేసింద.

**ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ యానాం**

సోమవారం, మంగళవారం :- తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. ఈదురు గాలులు గంటకు 30-40 కిలోమీటర్లు గరిష్టముగా 50 కిలోమీటర్లు వేగముతో వీస్తాయి.

బుధవారం :- తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. ఈదురు గాలులు గంటకు 40-50 కిలోమీటర్లు గరిష్టముగా 60 కిలోమీటర్లు వేగముతో వీస్తాయి.

**దక్షిణ కోస్తా ఆంధ్ర ప్రదేశ్**

సోమవారం :- పొడి వాతావరణం ఏర్పడే అవకాశముంది. బలమైన గాలులు గంటకు 30-40 కిలోమీటర్లు గరిష్టముగా 50 కిలోమీటర్లు వేగముతో వీస్తాయి.

మంగళవారం :- తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. ఈదురు గాలులు గంటకు 30-40 కిలోమీటర్లు గరిష్టముగా 50 కిలోమీటర్లు వేగముతో వీస్తాయి.

బుధవారం :- తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. ఈదురు గాలులు గంటకు 40-50 కిలోమీటర్లు గరిష్టముగా 60 కిలోమీటర్లు వేగముతో వీస్తాయి.

**రాయలసీమ**

సోమవారం :- పొడి వాతావరణం ఏర్పడే అవకాశముంది. బలమైన గాలులు గంటకు 30-40 కిలోమీటర్లు గరిష్టముగా 50 కిలోమీటర్లు వేగముతో వీస్తాయి.

మంగళవారం :- తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. ఈదురు గాలులు గంటకు 30-40 కిలోమీటర్లు గరిష్టముగా 50 కిలోమీటర్లు వేగముతో వీస్తాయి.

బుధవారం :- తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. ఈదురు గాలులు గంటకు 40-50 కిలోమీటర్లు గరిష్టముగా 60 కిలోమీటర్లు వేగముతో వీస్తాయి.

గమనిక :- కోస్తా ఆంధ్రప్రదేశ ఽ యానాంలో రాగల 2 రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదులో గణనీయమైన మార్పు లేదు. ఆ తదుపరి 3 రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు క్రమంగా 2-3 డిగ్రీల సెంటిగ్రేడ్ తగ్గే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది.



# తరతరాలకు స్ఫూర్తినిచ్చే అన్నమయ్య సంకీర్తనల సాహిత్య సంపద

**టీటీడీ పురాణ ఇతిహాస ప్రాజెక్టు ప్రత్యేకాధికారి కృష్ణమూర్తి**

తిరుపతి, 2026 మార్చి 16: శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల సంకీర్తనలు భక్తి, తాత్వికత, మానవీయ విలువల సమ్మేళనంగా తరతరాలకు స్ఫూర్తినిచ్చే అపూర్వమైన సాహిత్య సంపదగా నిలిచాయని టీటీడీ పురాణ ఇతిహాస ప్రాజెక్టు ప్రత్యేకాధికారి శ్రీ కృష్ణమూర్తి తెలిపారు. అన్నమయ్య 523వ వర్ధంతి ఉత్సవాల్లో భాగంగా తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో సోమవారం సాహితీ సదస్సులు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా శ్రీ కృష్ణమూర్తి "అన్నమయ్య కవితా రామణీయకం" అనే అంశంపై మాట్లాడుతూ, శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల కవిత్వం మాధుర్యం, సరళత, భావగాంభీర్యంతో తెలుగు సాహిత్యంలో విశిష్ట స్థానం సంపాదించిందన్నారు. ఆయన సంకీర్తనల్లో భక్తి భావంతో పాటు కవితా సౌందర్యం, సులభమైన పదజాలం, మధురమైన లయ, లోతైన ఆధ్యాత్మిక తాత్వికత సమన్వయంగా కనిపిస్తాయని చెప్పారు. భావపూర్ణమైన పదప్రయోగం, అలంకారాల వినియోగం, సంగీతానికి అనుకూలమైన కవితా నిర్మాణం అన్నమయ్య కవితా రామణీయకానికి ప్రధాన లక్షణాలని వివరించారు.అనంతరం విజయవాడకు చెందిన ఆచార్య నిర్మల "అన్నమయ్య రచనా వైభవం" అనే అంశంపై ప్రసంగిస్తూ, శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యులు తెలుగు భక్తి సాహిత్యంలో అజరామరమైన స్థానం సంపాదించిన మహాకవి అని పేర్కొన్నారు. శ్రీ వేంకటేశ్వర స్వామివారిపై రచించిన వేలాది సంకీర్తనల్లో భక్తి, తత్వం, మానవీయ విలువలు, సామాజిక స్పృహ సమన్వయంగా ప్రతిఫలిస్తాయని తెలిపారు. భక్తి భావంతో పాటు జీవిత సత్యాలు, నైతిక విలువలను ఆయన సంకీర్తనల్లో చక్కగా ప్రతిబింబించారని చెప్పారు.తదుపరి ఎస్వీ విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు ఆచార్య సర్వోత్తమరావు "అన్నమయ్య సంకీర్తనల్లో మానవీయ సంబంధాలు" అనే అంశంపై మాట్లాడుతూ, అన్నమయ్య కీర్తనల్లో తల్లి--బిడ్డల అనుబంధం, భర్త--భార్యల ప్రేమ, గురు--శిష్య సంబంధం, భక్తుడు--భగవంతుడి అనుబంధం వంటి అనేక మానవీయ సంబంధాలను ఎంతో హృద్యంగా చిత్రించారని చెప్పారు. సాధారణ జీవితంలో కనిపించే అనురాగం, కరుణ, దయ వంటి విలువలను ఆయన సంకీర్తనల ద్వారా తెలియజేశారని పేర్కొన్నారు. అందువల్ల అన్నమయ్య సంకీర్తనలు కేవలం భక్తి గీతాలు మాత్రమే కాకుండా మానవ సంబంధాల సౌందర్యాన్ని ప్రతిబింబించే సాహిత్య రత్నాలుగా నిలిచాయని తెలిపారు.తర్వాత తిరుపతికి చెందిన డాక్టర్ సుబ్రహ్మణ్యం "సామాజిక చైతన్య శీల అన్నమయ్య" అనే అంశంపై ప్రసంగించారు.సాయంత్రం 6 నుండి 7 గంటల వరకు తిరుపతికి చెందిన శ్రీ రంగనాథ్ బృందం సంగీత కార్యక్రమం, రాత్రి 7 నుండి 8.30 గంటల వరకు విశాఖపట్నానికి చెందిన శ్రీమతి ప్రశాంతి బృందం వీణా వాయిద్య కార్యక్రమం నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో అన్నమాచార్య ప్రాజెక్టు ప్రత్యేకాధికారి మేడసాని మోహన్, సంచాలకులు శ్రీమతి లత, ఇతర అధికారులు, పురప్రజలు పాల్గొన్నారు.

# ముస్లింల అభివృద్ధి, సంక్షేమమే మా లక్ష్యం

**ఇఫ్తార్ విందులో సీఎం చంద్రబాబు**



విజయవాడ : విజయవాడలో సోమవారం ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో కఠోర ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులందరికీ ఆయన రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లింలను ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి పథంలో నడిపించడమే తమ కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. పేదలకు సాయం చేయడమే ఖురాన్ ప్రవచించిన గొప్ప సూక్తి అని, మహ్మద్ ప్రవక్త బోధనలను స్ఫూర్తిగా తీసుకుని పనిచేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాల్లో ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన 21 నెలల కాలంలో మైనారిటీల సంక్షేమానికి అనేక పథకాలు అందించామని చంద్రబాబు వివరించారు. ఎన్టీఆర్ భరోసా కింద 4.38 లక్షల మంది ముస్లింలకు ఏటా రూ.3,511 కోట్లు అందిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా, 4.5 లక్షల మంది విద్యార్థులకు 'తల్లికి వందనం' అందిస్తున్నామని, 19,215 మందికి పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్పుల కింద రూ.240 కోట్లు, దీపం పథకం ద్వారా 6.20 లక్షల కుటుంబాలకు రూ.158 కోట్లు ఖర్చు చేస్తున్నామని పేర్కొన్నారు. 33,275 మందికి ఆర్థిక చేయూత కింద రూ.193 కోట్లు అందించామని చెప్పారు.ఇమామ్‌లు, మౌజన్‌లకు గౌరవ వేతనాన్ని రూ.5 వేలు, రూ.10 వేలకు పెంచి రూ.180 కోట్లు అందించామని, బకాయిలుగా ఉన్న రూ.45 కోట్లను కూడా విడుదల చేస్తున్నామని ముఖ్యమంత్రి ప్రకటించారు. అర్హులైన ఇమామ్‌లను ప్రభుత్వ ఖాజీలుగా నియమించనున్నామని, వివాహ లైసెన్స్ గడువును 3 ఏళ్ల నుంచి 10 ఏళ్లకు పెంచుతున్నామని హామీ ఇచ్చారు. ఈ ఏడాది విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ నుంచే 347 మంది హజ్ యాత్రకు వెళ్లేలా ఏర్పాట్లు పూర్తిచేశామని గుర్తుచేశారు.గత పాలకులు జీవో 47 ద్వారా వక్ఫ్ బోర్డును వివాదాల్లోకి నెట్టారని చంద్రబాబు విమర్శించారు. తమ ప్రభుత్వం ఆ జీవోను రద్దు చేసి, బోర్డుకు ఎన్నికలు నిర్వహించిందని, సుమారు 1500 వక్ఫ్ ఆస్తులపై సర్వే పూర్తి చేశామని తెలిపారు. వక్ఫ్ ఆస్తులను కాపాడి, వాటి ఫలాలను ముస్లింల సంక్షేమానికే వినియోగిస్తామని భరోసా ఇచ్చారు. నూర్ బాషా ఫెడరేషన్‌ను దూదేకుల ముస్లిం ఫైనాన్స్ కార్పొరేషన్‌గా మార్చి రూ.100 కోట్లు కేటాయించామన్నారు.మైనారిటీల సంక్షేమానికి తమ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను వివరిస్తూ, గత బడ్జెట్‌లో కేటాయించిన రూ.5,434 కోట్ల నుంచి ఈసారి రూ.6,090 కోట్లకు పెంచామని వెల్లడించారు. గత ప్రభుత్వం ఉర్దూ అకాడమీకి కేవలం రూ.1 లక్ష ఇస్తే, తాము రూ.7 కోట్లు మంజూరు చేశామన్నారు. ఉర్దూను రెండో అధికార భాషగా గుర్తించామని, కడప, విజయవాడ నగరాల్లో హజ్ హౌస్‌ల నిర్మాణం త్వరలో పూర్తిచేసి అందుబాటులోకి తీసుకొస్తామని ఆయన తన ప్రసంగాన్ని ముగించారు.

# శ్రీశైలంలో ఉగాది మహోత్సవాలు

**యాగశాల ప్రవేశంతో శ్రీకారం చుట్టిన పండితులు**



నంద్యాల, : ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో(రాతీఅయిఅశ్రీఖఎ ఎవఎజూశ్రీవ) ఉగాది మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈరోజు(సోమవారం) ఉదయం ఆలయ యాగశాలలో అర్చకులు, వేదపండితులు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాగశాల ప్రవేశంతో ఉగాది మహోత్సవాలకు ఆలయ ఈవో శ్రీనివాసరావు శ్రీకారం చుట్టారు. నేటి సాయంత్రం స్వామి, అమ్మవారికి భృంగి వాహన సేవ ఘనంగా నిర్వహించనున్నారు. తర్వాత పురవీధుల్లో శ్రీస్వామి అమ్మవార్లకు గ్రామోత్సవం నిర్వహిస్తారు. ఉగాది మహోత్సవాల సందర్భంగా ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారు.భక్తుల రద్దీ కారణంగా నేటి నుంచి ఈ నెల 20 వరకు భక్తులందరికీ శ్రీస్వామివారి అలంకార దర్శనానికి మాత్రమే అనుమతి ఇవ్వనున్నారు. స్పర్శ దర్శనం, సాధారణ దర్శనంపై పరిమితులు విధించారు. ఆలయ క్యూలైన్లు కన్నడ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. నల్లమల అడవి మార్గాల ద్వారా పాదయాత్రగా వచ్చిన లక్షలాది కన్నడ భక్తులతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. స్వామి అమ్మవార్ల దర్శనానికి సుమారు నాలుగు గంటల సమయం పడుతోంది. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీమల్లికార్జున స్వామి ఆలయంలో ఈరోజు నుంచి 20 వరకు ఐదు రోజుల పాటు ఈ ఉత్సవాలు జరగనున్నాయి. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

**6 గంటల పాటు సాగిన ఎమ్మెల్సీ అనంతబాబు భార్య లక్ష్మి దుర్గ విచారణ**

# నేడు మళ్లీ రావాలని ఆదేశాలు..



కాకినాడ: కాకినాడలో ఎమ్మెల్సీ అనంతబాబు భార్య అనంత లక్ష్మి దుర్గ పై సిట్ అధికారులు విస్తృతంగా విచారణ నిర్వహించారు. తొలి రోజు జరిగిన ఈ విచారణ దాదాపు ఆరు గంటల పాటు కొనసాగింది. సిట్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ మీఖఅఅంష్ట్ర ణవఝుతీఖయ రాఖఅశ్రీ ఆధ్వర్యంలో లక్ష్మి దుర్గను అధికారులు ప్రశ్నించారు. తమ దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన అంశాలపై ఆమెను వివరణ కోరారు.

**న్యాయవాది సమక్షంలో విచారణ**

లక్ష్మి దుర్గను ఆమె న్యాయవాది సమక్షంలోనే సిట్ అధికారులు విచారించారు. విచారణ సందర్భంగా ఆమె ఇచ్చిన సమాధానాలను పోలీసులు వీడియో రూపంలో రికార్డు చేశారు. ఈ సందర్భంగా ఇద్దరు మహిళా సబ్‌ఇన్‌స్పెక్టర్లు లక్ష్మి దుర్గ స్టేట్‌మెంట్‌ను నమోదు చేశారు. ఈ కేసులో విచారణను కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశించింది. కోర్టు ఆదేశాల మేరకు ఈ నెల 29వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విచారణకు హాజరుకావాలని సూచించింది. మరోవైపు.. ఈ రోజు విచారణ ముగిసిన తర్వాత రేపు ఉదయం 10 గంటలకు మళ్లీ విచారణకు రావాలని లక్ష్మి దుర్గకు ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ సూచించారు.

# సంపాదకీయం

suryaeditpage@gmail.com

## పంచ రాష్ట్రాల పోరు 'బీజేపి' కి కలిసొస్తుందా?

అస్సాం, పశ్చిమ బెంగాల్, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాలలో ఎన్నికల నగారా మోగడంతో దేశవ్యాప్తంగా రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు తమ వ్యూహాలకు పదును పెడుతున్నాయి. ముఖ్యంగా ఈ ఎన్నికలు భారతీయ జనతా పార్టీకి అత్యంత కీలకంగా మారాయి. అస్సాంలో తన అధికారాన్ని నిలబెట్టుకోవడంతో పాటు, పశ్చిమ బెంగాల్ లాంటి కీలక రాష్ట్రంలో పాగా వేయాలని కమల నాథులు పట్టుదలతో ఉన్నారు. అస్సాం రాజకీయ చిత్రాన్ని పరిశీలిస్తే అక్కడ అధికార బీజేపీ తన పట్టును నిరూపించుకోవాలని చూస్తోంది. గత ఐదేళ్లలో చేపట్టిన అభివృద్ధి పనులతో పాటు పౌరసత్వ సవరణ చట్టం లాంటి సున్నితమైన అంశాలను ప్రభుత్వం ప్రజల్లోకి తీసుకెళ్తోంది. స్థానిక పార్టీల పొత్తులు, మతపరమైన సమీకరణలు అక్కడ బీజేపీకి అనుకూలంగా మారతాయని ఆ పార్టీ నమ్ముతోంది. కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్ష కూటమి గట్టి పోటీ ఇస్తున్నప్పటికీ, సంస్థాగత బలం, ప్రధాని మోదీ ప్రజాకర్షణ అక్కడ బీజేపీకి గెలుపు అవకాశాలను మెరుగుపరుస్తున్నాయి. పశ్చిమ బెంగాల్ విషయానికి వస్తే ఇది దేశం మొత్తానికి ఆసక్తిని కలిగిస్తున్న సమరం. తృణమూల్ కాంగ్రెస్ పదేళ్ల పాలనపై వ్యతిరేకతను సొమ్ము చేసుకునేందుకు బీజేపీ సర్వశక్తులు ఒడ్డుతోంది. బెంగాల్‌లో గత లోక్‌సభ ఎన్నికల నుంచి బీజేపీ బలం పుంజుకోవడం, మమతా బెనర్జీ సన్నిహితులు వరుసగా కమలం గూటికి చేరడం అక్కడ ఆసక్తికర పరిణామాలకు దారితీసింది. హిందుత్వ నినాదంతో పాటు అభివృద్ధి మంత్రాన్ని జపిస్తున్న బీజేపీ, బెంగాల్ గడ్డపై మొదటిసారి అధికార పీఠాన్ని అధిరోహించాలని లక్ష్యంగా పెట్టుకుంది. మరోవైపు మమతా బెనర్జీ తనదైన శైలిలో పోరాడుతూ బెంగాల్ ఆడబిడ్డగా సెంటిమెంట్‌ను రగిలిస్తున్నారు. ఇక్కడ విజయం సాధిస్తే దేశ రాజకీయాల్లో బీజేపీ తిరుగులేని శక్తిగా మారుతుంది, అందుకే ఈ రాష్ట్రంపై కేంద్ర నాయకత్వం ప్రత్యేక దృష్టి సారించింది. దక్షిణాది రాష్ట్రాలైన తమిళనాడు, కేరళలో బీజేపీ పరిస్థితి కొంత భిన్నంగా ఉంది. తమిళనాడులో ఏఐఏడీఎంకేతో పొత్తు పెట్టుకుని బీజేపీ ఎన్నికల బరిలోకి దిగుతోంది. అక్కడ ద్రావిడ రాజకీయాల ప్రభావం ఎక్కువగా ఉన్నప్పటికీ, హిందూ ఓట్ల సమీకరణ ద్వారా తన ఉనికిని చాటుకోవాలని చూస్తోంది. కేరళలో ఎల్‌డిఎఫ్, యుడిఎఫ్ కూటములకు ప్రత్యామ్నాయంగా మెట్రో మ్యాన్ శ్రీధరన్ వంటి ప్రముఖులను చేర్చుకుని మూడో శక్తిగా ఎదిగేందుకు ప్రయత్నిస్తోంది. శబరిమల అంశం అక్కడ బీజేపీకి కొంత మేర లాభించే అవకాశం ఉంది. ఇక పుదుచ్చేరిలో ఇటీవలి ప్రభుత్వ పతనం తర్వాత నెలకొన్న పరిస్థితులు బీజేపీకి అనుకూలంగా మారుతున్నాయి. అక్కడ ఎన్ఆర్ కాంగ్రెస్‌తో కలిసి అధికారంలోకి వచ్చేందుకు బీజేపీకి స్పష్టమైన అవకాశాలు కనిపిస్తున్నాయి. మొత్తానికి ఈ ఐదు రాష్ట్రాల ఎన్నికలు బీజేపీ భవిష్యత్తును, జాతీయ రాజకీయాల్లో ఆ పార్టీ ఆధిపత్యాన్ని నిర్ణయించే విధంగా ఉన్నాయి. అస్సాం రాజకీయాలను పరిశీలిస్తే ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ నాయకత్వంలోని బీజేపీ కూటమి మరోసారి అధికారాన్ని చేజిక్కించుకోవాలని గట్టిగా ప్రయత్నిస్తోంది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు భుపేన్ బోరా ఇటీవల బీజేపీలో చేరడం ఆ పార్టీకి పెద్ద ఊరటనిచ్చింది, ఇది కాంగ్రెస్ బలమైన ఓటు బ్యాంకుగా ఉన్న ప్రాంతాల్లో బీజేపీకి అనుకూలంగా మారే అవకాశం ఉంది. గౌరవ్ గొగోయ్ నాయకత్వంలో కాంగ్రెస్ గట్టి పోటీ ఇస్తున్నప్పటికీ, సంస్థాగత బలం, అభివృద్ధి నినాదంతో బీజేపీ ముందంజలో ఉన్నట్లు కనిపిస్తోంది. హిమంత బిశ్వ శర్మ చేపట్టిన పలు సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాల కల్పన కమలదళం విజయానికి మార్గం సుగమం చేస్తాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

పశ్చిమ బెంగాల్‌లో ఈసారి పోరు అత్యంత ఉత్కంఠభరితంగా మారింది. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ వరుసగా నాలుగోసారి విజయం సాధించాలని లక్ష్యంగా పెట్టుకోగా, సువేందు అధికారి నేతృత్వంలోని బీజేపీ సవాలు విసురుతోంది. ఓటర్ల జాబితాలో అక్రమ ఓట్ల తొలగింపు వంటి అంశాలపై బీజేపీ చేస్తున్న పోరాటం, మమతా బెనర్జీ ప్రభుత్వంపై వస్తున్న అవినీతి ఆరోపణలు అక్కడ బీజేపీకి కలిసి వచ్చే అంశాలుగా ఉన్నాయి. ముఖ్యంగా ఉత్తర బెంగాల్, జంగల్ మహల్ ప్రాంతాల్లో బీజేపీ తన పట్టును మరింత పెంచుకుంది. మహిళా ఓటర్ల కోసం మమతా బెనర్జీ ప్రవేశపెట్టిన పథకాలను తట్టుకుని, రాష్ట్రంలో మార్పు తీసుకురావాలని బీజేపీ నేతలు క్షేత్రస్థాయిలో ప్రచారం చేస్తున్నారు. హిందూ ఓట్ల ఏకీకరణతో పాటు సామాన్య ప్రజల సమస్యలను ఎజెండాగా మార్చుకుని బెంగాల్ గడ్డపై మొదటిసారి కాషాయ జెండా ఎగురవేయాలని బీజేపీ పట్టుదలతో ఉంది.

తమిళనాడులో బీజేపీ ఎదుగుదలకు ఈ ఎన్నికలు అగ్నిపరీక్ష వంటివి. ద్రావిడ భావజాలం బలంగా ఉన్న ఈ రాష్ట్రంలో బీజేపీని కేవలం ఉత్తరాది పార్టీగా చిత్రీకరించే ప్రయత్నాలను తిప్పికొట్టేందుకు స్థానిక నాయకత్వం కృషి చేస్తోంది. ముఖ్యంగా యువత, మహిళా ఓటర్ల మధ్య ప్రధాని మోదీకి ఉన్న ఆదరణను ఓట్లుగా మలచుకోవడమే కాకుండా, పాత మిత్రపక్షమైన ఏఐఏడీఎంకేతో కలిసి డీఎంకే కోటపై దాడి చేయాలని చూస్తోంది. కేరళలో ఎల్‌డిఎఫ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా క్రైస్తవ, హిందూ ఓట్ల ఏకీకరణ జరగడం బీజేపీకి కలిసివచ్చే అంశం. గతంలో ఎన్నడూ లేని విధంగా మతపరమైన సమీకరణలు అక్కడ బీజేపీకి అనుకూలంగా మారుతుండటంతో కొన్ని కీలక స్థానాల్లో గెలుపుపై ఆ పార్టీ ధీమాగా ఉంది. పుదుచ్చేరిలో ఎన్.రంగస్వామి నాయకత్వంలోని కూటమిలో భాగంగా ఉన్న బీజేపీ, అక్కడ మరోసారి అధికార పీఠాన్ని దక్కించుకోవడం పెద్ద కష్టమేమీ కాదని భావిస్తోంది. తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో బీజేపీ తన ఉనికిని చాటుకునేందుకు ఈ ఎన్నికలను ఒక సువర్ణావకాశంగా భావిస్తోంది. తమిళనాడులో ఎడప్పాడి పళనిస్వామి నేతృత్వంలోని ఏఐఏడీఎంకేతో పొత్తును పునరుద్ధరించుకోవడం బీజేపీకి పెద్ద బలాన్నిచ్చింది. డీఎంకే ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను ఈ కూటమి తమకు అనుకూలంగా మలుచుకోవాలని చూస్తోంది. కేరళలో ఎల్‌డిఎఫ్, యుడిఎఫ్ ల మధ్య జరుగుతున్న సంప్రదాయ పోరులో మూడో శక్తిగా ఎదగడానికి బీజేపీ శ్రమిస్తోంది. త్రిస్సూర్, పాలక్కాడ్ వంటి స్థానాల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపుపై ఆ పార్టీ ధీమాగా ఉంది. పుదుచ్చేరిలో ఎన్.రంగస్వామి నేతృత్వంలోని ఎన్ఆర్ కాంగ్రెస్‌తో కలిసి అధికార పీఠాన్ని నిలబెట్టుకోవడం బీజేపీకి సులభతరమయ్యేలా కనిపిస్తోంది. మొత్తం మీద ఈ ఐదు రాష్ట్రాల ఎన్నికలు బీజేపీ దక్షిణాదిలో విస్తరించడానికి, తూర్పున తన ఆధిపత్యాన్ని చాటుకోవడానికి ఒక పెద్ద పరీక్షగా నిలవనున్నాయి.

2026 ఎన్నికల నేపథ్యంలో ఐదు రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ అవకాశాలను పరిశీలిస్తే మిశ్రమ ఫలితాలు కనిపిస్తున్నాయి. కేరళలో కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ కి అత్యధిక గెలుపు అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు, ఎందుకంటే ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో ఆ కూటమి సాధించిన ఘనవిజయం పార్టీలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. అస్సాంలో గౌరవ్ గొగోయ్ నాయకత్వంలో పార్టీ పుంజుకోవడానికి ప్రయత్నిస్తున్నప్పటికీ, గతంలో మిత్రపక్షంగా ఉన్న ఏఐయూడిఎఫ్ తో పొత్తు లేకపోవడం వల్ల ముస్లిం ఓట్ల చీలిక కాంగ్రెస్‌కు ప్రతిబంధకంగా మారే ప్రమాదం ఉంది. అయినప్పటికీ, నిరుద్యోగం, పెరుగుతున్న ధరలను ఎజెండాగా మార్చుకుని బీజేపీకి గట్టి పోటీ ఇవ్వాలని కాంగ్రెస్ పట్టుదలతో ఉంది. తమిళనాడులో డీఎంకేతో కుదిరిన సీట్ల సర్దుబాటు ఒప్పందం ప్రకారం కాంగ్రెస్ 28 స్థానాల్లో పోటీ చేస్తోంది, అక్కడ అధికార కూటమిలో భాగస్వామిగా ఉండటం వల్ల కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు అవకాశాలు మెరుగ్గా ఉన్నాయి. అయితే పశ్చిమ బెంగాల్‌లో కాంగ్రెస్ పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంది, అక్కడ తృణమూల్, బీజేపీల మధ్య జరుగుతున్న హోరాహోరీ పోరులో కాంగ్రెస్ దాదాపుగా తన ఉనికిని కోల్పోయింది. పుదుచ్చేరిలో గతంలో కోల్పోయిన అధికారాన్ని తిరిగి దక్కించుకోవడానికి డీఎంకేతో కలిసి పోరాడుతున్నప్పటికీ, అక్కడ బీజేపీ నేతృత్వంలోని కూటమి నుంచి ఎదురవుతున్న సవాలును తట్టుకోవడం కాంగ్రెస్‌కు అగ్నిపరీక్షగా మారింది. మొత్తానికి ఈ ఐదు రాష్ట్రాలలో కేరళపైనే కాంగ్రెస్ తన గంపెడు ఆశలు పెట్టుకుంది.

మొత్తంగా చూస్తే ఈ ఐదు రాష్ట్రాల ఎన్నికలు దేశ రాజకీయ దిశను మార్చబోతున్నాయి. అస్సాంలో అధికారాన్ని నిలబెట్టుకోవడంతో పాటు బెంగాల్‌లో పాగా వేస్తే బీజేపీకి తిరుగుండదు. దక్షిణాదిలో తన ప్రాబల్యాన్ని పెంచుకోవడం ద్వారా రాబోయే రోజుల్లో దేశం మొత్తం మీద కాషాయ జెండా ఎగురవేయాలన్న లక్ష్యానికి ఈ ఫలితాలు బలమైన పునాది వేయనున్నాయి. ఎన్నికల ఫలితాల తర్వాత వచ్చే సమీకరణలు ప్రాంతీయ పార్టీల భవిష్యత్తును, జాతీయ రాజకీయాల్లో బీజేపీ ఆధిపత్యాన్ని స్పష్టం చేస్తాయి.

# బీసీ రక్షణ చట్టం నవశకానికి నాంది పలుకుతుందా?




- ముసాయిదాను సిద్ధం చేసిన ఏపీ సర్కార్
- బీసీల కోసం ప్రత్యేక అట్రాసిటీ తరహా చట్టం
- సామాజిక బహిష్కరణలు, కులం పేరుతో చేసే దూషణలను అరికట్టేయత్నం
- కొత్త తరహా చట్టం తీసుకురాబోవడం చారిత్రాత్మక పరిణామం
- రక్షణ కవచమా? కక్ష సాధింపు ఆయుధమా? అని కొంత సంశయాలు

తేజస్విని
హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల జీవితాల్లో ఒక కీలక ఘట్టం ఆవిష్కృతం కాబోతోంది. బీసీల ఆత్మగౌరవం, ప్రాణాలు, ఆస్తులకు రక్షణ కల్పించే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం బీసీ రక్షణ చట్టం ముసాయిదాను సిద్ధం చేసింది. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఈ చట్టాన్ని త్వరలోనే అసెంబ్లీలో ప్రవేశపెట్టి అమలు చేయనున్నారు. దేశంలోనే తొలిసారిగా ఒక రాష్ట్రం బీసీల కోసం ప్రత్యేకంగా అట్రాసిటీ తరహా చట్టాన్ని తీసుకురాబోవడం ఒక చారిత్రాత్మక పరిణామం.

**బీసీ రక్షణ చట్టం – ముఖ్యాంశాలు**

ఈ చట్టం ప్రధానంగా బీసీ వర్గాలపై జరిగే దాడులు, సామాజిక బహిష్కరణలు, కులం పేరుతో చేసే దూషణలను అరికట్టేందుకు ఉద్దేశించినది. దీనిలోని కొన్ని

**ప్రధాన అంశాలు:**

ఎవరైనా బీసీలను కులం లేదా వృత్తి పేరుతో అవమానించినా, సామాజికంగా బహిష్కరించినా కఠిన శిక్షలు పడేలా ముసాయిదాను రూపొందించారు. నేరం రుజువైతే ఆరు నెలల నుంచి ఐదేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంది. మళ్లీ అదే తప్పు చేస్తే శిక్షా కాలం మరింత పెరుగుతుంది. ఈ చట్టం కింద నమోదైన కేసుల్లో ముందస్తు బెయిల్ పొందే అవకాశం ఉండదు. కేసుల సత్వర విచారణ, పరిష్కారం కోసం ప్రతి జిల్లాలో ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేయనున్నారు. బీసీల ఆకాంక్షలు,–చట్టసభల్లో రిజర్వేషన్ల డిమాండ్

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన నాటి నుంచి సామాజిక న్యాయం సాధనలో బీసీల పాత్ర, వారి డిమాండ్లు మరింత ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న వెనుకబడిన తరగతులు దశాబ్దాలుగా రాజకీయ అధికారానికి దూరంగానే ఉండిపోయారు. జనాభాకు తగినట్లుగా పరిపాలనలో తమకువాటా దక్కడం లేదనే అసంతృప్తి వారిలో తీవ్రంగా ఉంది. కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే తమను వాడుకుంటున్నారని, నిర్ణయాలు తీసుకునే అత్యున్నత స్థాయిల్లో తమ గొంతుక వినిపించే అవకాశం రావడం లేదని బీసీ మేధావులు, సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చట్టసభల్లో ప్రాతినిధ్యం అనేది ఈ డిమాండ్లలో అత్యంత ప్రధానమైనది. అసెంబ్లీ, పార్లమెంటు లాంటి చట్టాలు చేసే సభల్లో బీసీలకు తగిన రిజర్వేషన్లు లేకపోవడం వల్ల విధాన నిర్ణయాల్లో వారి సమస్యలు చర్చకు రావడం లేదు. చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చేయాలని వారు సుదీర్ఘకాలంగా పోరాడుతున్నారు. పాలకులు మారినా తమ తలరాతలు మారాలంటే, చట్టాలు చేసే కుర్చీల్లో తాము కూర్చోవాలనేది వారి బలమైన ఆకాంక్ష. అప్పుడే బీసీల సాధికారతకు అవసరమైన నిధులు, చట్టపరమైన రక్షణలు లభిస్తాయని వారు బలంగా వాదిస్తున్నారు. స్థానిక సంస్థల్లో వాటా విషయంలోనూ తెలంగాణ బీసీలు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు లాంటి స్థానిక సంస్థ ల్లో గతంలో ఉన్న రిజర్వేషన్ల శాతం కోర్టు తీర్పుల కారణంగా గణనీయంగా పడిపోయింది. దీంతో అట్టడుగు స్థాయిలో నాయకత్వ లక్షణాలు ఉన్న ఎంతో మంది యువతకు రాజకీయ ప్రవేశం గగనంగా మారింది. జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని, ఇందుకోసం అవసరమైతే చట్టపరమైన అడ్డంకులను తొలగించేలా ప్రభుత్వాలు చిత్తశుద్ధితో వ్యవహరించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

**కొనసాగుతున్న ఆర్థిక అసమానతలు:**

రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ బీసీల సామాజిక, ఆర్థిక స్థితిగతులను నిశితంగా పరిశీలిస్తే ఆందోళన కలిగించే వాస్తవాలు వెలుగుచూస్తాయి. గత కొన్ని దశాబ్దాలుగా కొంత మార్పు వచ్చినప్పటికీ, సమాజంలో ఆర్థిక అసమానతలు మాత్రం ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ప్రపంచీకరణ, పారిశ్రామికీకరణ దెబ్బకు కుల వృత్తులు దాదాపుగా అంతరించిపోయాయి. చేనేత, గీత, మత్స్యకార, వడ్రంగి లాంటి ఎన్నో సాంప్రదాయ వృత్తులపై ఆధారపడిన వారు ఆధునిక కాలంలో ఉపాధి కోల్పోయి తీవ్రమైన పేదరికంలోకి నెట్టివేయబడ్డారు. వీరికి ప్రత్యామ్నాయ ఆధునిక ఉపాధి అవకాశాలు తగినంతగా అందుబాటులో లేకపోవడంతో రోజువారీ జీవనం కూడా కష్టంగా మారుతోంది.

విద్యాపరంగా, ఉపాధి పరంగా ఉన్నత స్థాయికి చేరుకుని మెరుగైన జీవితం గడుపుతున్న బీసీల సంఖ్య ఇప్పటికీ చాలా తక్కువే. ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ల ద్వారా కొంతమందికి అవకాశాలు వస్తున్నప్పటికీ, ఉన్నత స్థాయి అధికారులైన గ్రూప్–1, ఐఏఎస్, ఐపీఎస్ లాంటి పోస్టుల్లోనూ, కార్పొరేట్ రంగంలోనూ బీసీల ప్రాతినిధ్యం నామమాత్రంగానే ఉంది. నాణ్యమైన ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు గ్రామీణ బీసీ విద్యార్థులకు అందకపోవడం వల్ల వారు పోటీ ప్రపంచంలో వెనుకబడిపోతున్నారు. ఉన్నత విద్యాసంస్థల్లో ప్రవేశాలు, విదేశీ విద్య లాంటి అంశాల్లో ఆర్థిక స్థోమత లేకపోవడం వారికి పెద్ద శాపంగా మారుతోంది. ప్రభుత్వాలు ఎన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నా, అవి కేవలం తాత్కాలిక ఉపశమనాన్ని మాత్రమే ఇస్తున్నాయి తప్ప శాశ్వత పరిష్కారాన్ని చూపడం లేదు. క్షేత్రస్థాయిలో సంపద పంపిణీలో అసమానతలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కొద్దిమంది చేతుల్లోనే వనరులు కేంద్రీకృతం కావడం వల్ల సామాన్య బీసీ కుటుంబాలు ఆర్థికంగా ఎదగలేకపోతున్నాయి. కేవలం సబ్సిడీలు, ఉచిత పథకాలకే పరిమితం కాకుండా బీసీలను పారిశ్రామికవేత్తలుగా, వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దే దీర్ఘకాలిక ప్రణాళికలు అవసరం. తక్కువ వడ్డీకే భారీ రుణాలు, మార్కెటింగ్ సదు–పాయాలు, సాంకేతిక శిక్షణ అందించి వారిలో శాశ్వత ఆర్థిక సాధికారత కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**రక్షణ కవచమా? కక్ష సాధింపు ఆయుధమా?**

ఆంధ్రప్రదేశ్‌లో రాబోతున్న బీసీ రక్షణ చట్టం భవిష్యత్తులో ఎలాంటి ఫలితాలను ఇస్తుందన్న దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ చట్టం తీసుకురావాలన్న ప్రభుత్వ నిర్ణయం వెనుక సానుకూల అంశాలతో పాటు కొన్ని ఆందోళనలు కూడా వ్యక్తమవుతున్నాయి. సానుకూల కోణంలో చూస్తే, ఈ చట్టం అట్టడుగు వర్గాలకు ఒక అద్భుతమైన రక్షణ కవచంగా నిలుస్తుంది. గ్రామాల్లో ఇప్పటికీ పెత్తందారీ వర్గాల నుంచి అనేక రకాల వివక్షను, సామాజిక బహిష్కరణలను బీసీలు ఎదుర్కొంటున్నారు. కులం పేరుతో దూషించడం, భౌతికంగా దాడులకు పాల్పడటం లాంటి సంఘటనలకు ఈ చట్టం గట్టి బ్రేక్ వేస్తుందని బీసీ సంఘాల నేతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కఠినమైన శిక్షలు ఉంటాయనే భయం దాడులను నివారిస్తుందని వారు భావిస్తున్నారు. అయితే అదే సమయంలో, ఈ చట్టం భవిష్యత్తులో రాజకీయ కక్ష సాధింపు చర్యలకు ఒక బలమైన ఆయుధంగా మారుతుందేమోనన్న ఆందోళనలు, భయాలు కూడా లేకపోలేదు. చట్టంలో ముందస్తు బెయిల్ రాని కఠిన నిబంధనలు ఉండటం వల్ల, దీనిని ఎవరైనా దుర్వినియోగం చేస్తే పరిస్థితి తీవ్రంగా ఉంటుంది. గ్రామాల్లో ఉండే చిన్నపాటి తగాదాలు, వ్యక్తిగత కక్షలు, రాజకీయ విభేదాలను ఆసరాగా చేసుకుని ప్రత్యర్థులపై తప్పుడు కేసులు బనాయించే ప్రమాదం ఉందని న్యాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు. గతంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలు విషయంలోనూ కొన్ని చోట్ల తప్పుడు కేసులు నమోదయ్యాయన్న ఆరోపణలు వచ్చిన నేపథ్యాన్ని వారు గుర్తు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో చట్టం అసలు ఉద్దేశం పక్కదారి పట్టకుండా ఉండాలంటే పటి ష్టమైన మార్గదర్శకాలు ఉండాలి. చట్టాన్ని తీసుకురావడంతో పాటు, ఆ చట్టం దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వం పైనే ఉంటుంది. ఏదైనా కేసు నమోదైన వెంటనే అరెస్టులు చేయకుండా, ఉన్నత స్థాయి పోలీసు అధికారులతో ప్రాథమిక విచారణ జరిపించిన తర్వాతే చర్యలు తీసుకునేలా నిబంధనలు రూపొందించాలి. ఎవరైనా ఉద్దేశపూర్వకంగా తప్పుడు కేసులు పెడితే వారిపైనా కఠిన చర్యలు తీసుకునే వెసులుబాటు చట్టంలో ఉంటే అటు రక్షణ, ఇటు భద్రత రెండు సమతుల్యంగా ఉంటాయి.

**బీసీ గణన – సామాజిక న్యాయానికి పునాది**

బీసీ రక్షణ చట్టం అమలులోకి రావడంతో పాటు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో బీసీ గణన (కుల గణన) జరగాలనే డిమాండ్ బలంగా వినిపిస్తోంది. సరైన గణాంకాలు లేకపోవడం వల్ల ప్రభుత్వాలు అమలు చేసే పథకాలు అర్హులైన అందరికీ చేరడం లేదనేది ప్రధాన విమర్శ. ఏ కులం వారు ఎంత సంఖ్యలో ఉన్నారు, వారి ఆర్థిక స్థితిగతులు ఎలా ఉన్నాయి, విద్యాపరంగా ఎంత వెనుకబడి ఉన్నారు అనే విషయాలు శాస్త్రీయంగా తెలిసినప్పుడే బడ్జెట్‌లో సరైన కేటాయింపులు చేయడం సాధ్యమవుతుంది. కేవలం అంచనాల మీద ఆధారపడి నిధులు కేటాయించడం వల్ల అభివృద్ధిలో అసమతుల్యత ఏర్పడుతోంది. కుల గణన జరిగితే చట్టసభల్లో రిజర్వేషన్ల డిమాండ్‌కు ఒక చట్టబద్ధమైన ఆధారం లభిస్తుంది. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన అనేక తీర్పుల్లో రిజర్వేషన్లు పెంచాలంటే సరైన గణాంకాలు ఉండాలని పేర్కొంది. ఈ నేపథ్యంలో బీసీ గణన అనేది కేవలం రాజకీయ అంశం మాత్రమే కాదు, అది ఒక సామాజిక అవసరం. బీసీల జనాభా ఎంతో స్పష్టంగా తెలిస్తే, వారి హక్కుల కోసం చేసే పోరాటానికి మరింత బలం చేకూరుతుంది. ప్రభుత్వాలు దీనిని ఒక ప్రాధాన్యత అంశంగా తీసుకుని ముందుకు సాగాలని బీసీ మేధావులు కోరుతున్నారు.

**చట్టం అమలులో ఎదురయ్యే సవాళ్లు :**

బీసీ రక్షణ చట్టం కాగితాల మీద ఎంత బలంగా ఉన్నా, క్షేత్రస్థాయిలో దాని అమలు తీరుపైనే దాని విజయం ఆధారపడి ఉంటుంది. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రాజకీయ ఒత్తిళ్లు, పోలీసు వ్యవస్థలోని లోపాలు ఈ చట్టం అమలుకు పెద్ద సవాలుగా మారే అవకాశం ఉంది. బాధితులకు సత్వర న్యాయం అందించడంలో జాప్యం జరిగితే, చట్టంపై ప్రజల్లో ఉన్న నమ్మకం సడలిపోతుంది. పోలీసు యంత్రాంగం పాత్ర: ఈ చట్టం కింద వచ్చే కేసులను విచారించడానికి ప్రత్యేక శిక్షణ పొందిన అధికారులను నియమించాలి. బాధితులు భయం లేకుండా ఫిర్యాదు చేసే వాతావరణం పోలీస్ స్టేషన్లలో ఉండాలి.

న్యాయ సహాయం: పేద బీసీ బాధితులకు ప్రభుత్వం తరపున ఉచిత న్యాయ సహాయం అందించాలి. కోర్టు ఖర్చులు భరించలేక చాలామంది మధ్యలోనే కేసులను వదిలేసే పరిస్థితి రాకూడదు. జాగృతి కార్యక్రమాలు: చట్టం గురించి కేవలం పట్టణాల్లోనే కాకుండా మారుమూల గ్రామాల్లో ఉన్న బీసీలకు కూడా అవగాహన కల్పించాలి. తమకు ఇలాంటి ఒక రక్షణ కవచం ఉందని వారికి తెలిసినప్పుడే వారు ధైర్యంగా ముందుకు రాగలరు.

ఏపీలో రాబోతున్న బీసీ రక్షణ చట్టం కేవలం శిక్షలు వేయడానికే పరిమితం కాకుండా, సమాజంలో ఒక లోతైన మార్పుకు నాంది పలకాలి. వెనుకబడిన తరగతులపై దాడులు జరిగినప్పుడు మాత్రమే స్పందించడం కాకుండా, అసలు అలాంటి దాడులు జరగకుండా నివారించే వాతావరణాన్ని కల్పించాలి. ఈ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత గ్రామ స్థాయిలో కుల వివక్ష తగ్గుముఖం పట్టేలా ప్రభుత్వం ప్రత్యేక పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేయాలి. కేవలం పోలీస్ స్టేషన్ల ద్వారానే కాకుండా, సామాజిక అవగాహన సదస్సుల ద్వారా ఇతర వర్గాల్లో కూడా మార్పు తీసుకురావాలి. తెలంగాణలో బీసీలు కోరుతున్న రాజకీయ ప్రాతినిధ్యం మరియు ఏపీలో అమలు కాబోతున్న ఈ రక్షణ చట్టం.. ఈ రెండూ కలిస్తేనే బీసీల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుంది. ఒక వర్గానికి రక్షణ ఎంత ముఖ్యమో, నిర్ణయాధి కారాల్లో భాగస్వామ్యం కూడా అంతే ముఖ్యం. చట్టసభల్లో బీసీలకు తగినన్ని సీట్లు కేటాయించినప్పుడే, వారి సమస్యల పరిష్కారానికి అవసరమైన బడ్జెట్ మరియు చట్టాలను వారు స్వయంగా రూపొందించుకోగలరు. అధికా రంలో భాగస్వామ్యం లేని రక్షణ చట్టాలు కొన్నిసార్లు కేవలం నామమా త్రంగా మిగిలిపోయే ప్రమాదం ఉంది. మొత్తం మీద చెప్పాలంటే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన బీసీ రక్షణ చట్టం వెనుకబడిన తరగతుల ఆత్మగౌరవ పోరాటంలో ఒక కీలక మైలురాయి. ఇది కేవలం ఒక చట్టం మాత్రమే కాదు, దశాబ్దాలుగా అణచివేతకు గురవుతున్న కోట్లాది మందికి లభించిన ఒక భరోసా. అయితే, చట్టాలు కేవలం శిక్షలకే పరిమితం కాకూడదు. ఆర్థికంగా బలహీనంగా ఉన్న బీసీ వర్గాలకు విద్య, వైద్యం మరియు ఉపాధి రంగాల్లో సమాన అవకాశాలు కల్పించినప్పుడే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుంది. తెలంగాణ బీసీలు కోరుతున్న చట్టసభల రిజర్వేషన్లు ,ఏపీలో అమలు కాబోతున్న రక్షణ చట్టం.. ఈ రెండూ తెలుగు రాష్ట్రాల్లోని బీసీల భవిష్యత్తును మార్చే శక్తివంతమైన సాధనాలు. రాజకీయ పార్టీలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం బీసీలను ఓటు బ్యాంకుగా కాకుండా, సమాజ నిర్మాణంలో కీలక భాగస్వాములుగా గుర్తించాలి. అప్పుడే కుల రహిత, సమానత్వంతో కూడిన సమాజం ఆవిర్భవిస్తుంది. బీసీల రక్షణ, వారి రాజకీయ సాధికారత అనేవి ఒకే నాణేనికి ఉన్న రెండు పార్శ్వాలని గుర్తించి ప్రభుత్వాలు ముందడుగు వేయాలి.

# కార్పొరేట్ ప్రపంచంలో మధ్యతరగతి ఆశల దోపిడీ

అశోక్ గుంటుక
9908144099

కార్పొరేట్ రంగం ఆర్థిక వ్యవస్థకు ఇంధనం అందించేలా పనిచేస్తుంది. అయి–తే, ఈ రంగంలోని కొన్ని విధానాలు మధ్యతరగతి ప్రజల ఆర్థిక ఆశలను క్రమపద్ధతిలో దోపిడీ చేసే విధంగా ఉన్నాయనే అభిప్రాయాలు మాత్రం వున్నా యి . అంతేకాకుండా, గణాంకాలు కూడా దీనిని ధృవీకరిస్తున్నాయి. మార్కెట్ లో కంపెనీలు స్థాపించి, షేర్ల ద్వారా పెట్టుబడులు సేకరించడం, తర్వాత ఆ సంస్థలు అనూహ్యంగా మూసివేయడం లేదా నష్టాల్లోకి జారిపోవ డం వంటి సంఘటనలు అనేకం. ఇలాంటి పరిస్థితులు చట్టబద్ధమైన ఫ్రేమ్‌వర్క్‌లోనే జరుగుతున్నప్పటికీ, మధ్యతరగతి ఇన్వెస్టర్లకు జరిగే నష్టాలు చాలా తీవ్రమైనవి. ఇది ఒక నైతిక ప్రశ్నగా మాత్రమే కాకుండా, సామాజిక న్యాయ సమస్యగా కూడా పరిగణించాల్సిన అవసరం ఉంది. అయితే కంపెనీల స్థాపనలో, ప్రమోటర్లు కీలక పాత్ర పోషిస్తారు. మధ్యతరగతి ప్రజలు తమ భవిష్యత్తు భద్రత కోసం సేవింగ్స్‌ను పెట్టుబడులుగా మార్చాలని ఆశిస్తారు. కానీ ఈ ప్రక్రియలో ఏర్పడే అసమతుల్యతలు వారి ఆశలను దోపిడీ చేస్తున్నాయి.

**మదుపరుల పెరుగుదల.:** భారతదేశంలో రిటైల్ పెట్టుబడిదారుల సంఖ్య గత ఐదేళ్ళలో అసాధారణంగా పెరిగింది. 2019లో కేవలం 3.93 కోట్లు మాత్రమే ఉన్న డీమాట్ ఖాతాలు 2024 నాటికి 18.53 కోట్లకు చేరాయి. అంటే ఐదేళ్ళలో నాలుగు రెట్లు పెరిగింది. 2025 నాటికి మొత్తం డీమాట్ ఖాతాల సంఖ్య 21 కోట్లకు పైగా చేరింది . ఇది కేవలం సంఖ్యాత్మక వృద్ధి కాదు, కోవిడ్ అనంతరం మధ్యతరగతి కుటుంబాలు,వేతనజీవులు, యువత, చిన్న వ్యాపారస్తులు అందరూ స్టాక్ మార్కెట్‌ను సంపద సృష్టికి ఒక మార్గంగా చూసిన ఒక సామా జిక మార్పు. డిజిటల్ యాప్‌లు, సులభమైన యాక్సెస్, మార్కెట్ బూమ్ ఇవన్నీ ఈ పెరుగుదలకు కారణాలు, అయితే దీని వెనుక దాగిన ప్రమాదాలు చాలా మందికి తెలియలేదు. రిటైల్ ఇన్వెస్టర్లు మార్కెట్‌లో చురుకుగా పాల్గొన్న తీరు లోనే, నష్టాలను మూటగట్టుకుంటున్నారు. ఇదంతా మధ్యతరగతి ఆశలను ఆకర్షించి, తర్వాత వారి ఆర్థిక ఆశలను దోపిడీ చేసే విధానంలా కనిపిస్తుంది.

**ప్రమోటర్లు, కంపెనీల స్థాపన, వాటాల సేకరణ ::** కార్పొరేట్ ప్రపంచంలో ప్రమోటర్లు కీలక పాత్ర పోషిస్తారు. ఒక ప్రమోటర్ కంపెనీ స్థాపించినప్పుడు, అది తరచూ మధ్యతరగతి ప్రజల ఆర్థిక ఆశలను ఆకర్షించే విధంగా రూపొందించబడుతుంది. షేర్ మార్కెట్ ద్వారా పబ్లిక్ ఇష్యూ లేదా ఐ పి ఓ ద్వారా పెట్టుబడులు సేకరించడం ఒక సాధారణ ప్రక్రియ. మధ్యతరగతి కుటుం బాలు తమ సేవింగ్స్‌ను ఇలాంటి షేర్లలో పెట్టుబడి పెట్టడం ద్వారా భవిష్యత్తు లాభాలు ఆశిస్తారు. ఇక్కడ మూల భావం ఏమిటంటే, ప్రమోటర్ తన వ్యక్తిగత దూరదృష్టి లేదా వ్యాపార ఆలోచనలతోనే కంపెనీని ప్రారంభిస్తాడు. కానీ ఆ సంస్థ యొక్క విజయం పూర్తిగా పబ్లిక్ పెట్టుబడులపై ఆధారపడుతుంది. విశ్లేషణాత్మకంగా చూస్తే, ఇది ఒక సానుకూల ప్రక్రియ కూడా కావచ్చు, ఎందుకంటే ఇది ఆర్థిక వృద్ధికి దారితీస్తుంది. అయితే, కొన్ని సందర్భాల్లో ఈ సేకరణ ప్రక్రియ అసమతుల్యతను సృష్టిస్తుంది. ప్రమోటర్లు మార్కెటింగ్ వ్యూహాల ద్వారా అతిశయోక్తి హామీలు ఇవ్వడం, లేదా భవిష్యత్తు లాభాలను అతిగా ప్రచారం చేయడం వల్ల మధ్యతరగతి ప్రజలను ఆకర్షణకు గురి చేస్తారు. ఫలితంగా, వారి ఆశలు వాటాలు (షేర్స్) రూపంలో మార్కెట్ లోకి ప్రవేశిస్తాయి. కానీ ఆ సంస్థ యొక్క నిర్వహణలో వీరికి పరిమిత పాత్రే ఉంటుంది. ఇది చట్టబద్ధమైనదే అయినప్పటికినీ ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ లోపం వల్ల నష్టాలు పెరుగుతాయి. తద్వారా మధ్యతరగతి ప్రజలు నష్టపోతుంటారు. ఈ ప్రమాదాన్ని గణాంకాలు స్పష్టంగా చూపిస్తున్నాయి. ఎస్ ఎం ఈ ఐ పి ఓ లలో 2024లో 65 శాతం లిస్టింగ్‌లు, 2025లో 57 శాతం ఇష్యూ ధర కంటే తక్కువకు పడిపోయాయి . ఇది చట్టబద్ధంగా జరిగిన ప్రక్రియలోని పెట్టుబడులే, కానీ నష్టం మధ్యతరగతి ఇన్వెస్టర్లకే మిగిలింది. ఈ డేటా మార్కెట్ రిస్క్‌లను అర్థం చేసుకోకపోవడం వల్ల వచ్చిన పరిణామాలను సూచిస్తుంది.

**గుడ్‌విల్ దుర్వినియోగం – కొత్త కంపెనీల సృష్టి :**

ఒక సంస్థ విజయవంతమైన తర్వాత, దాని ప్రమోటర్ యొక్క కుటుంబ సభ్యులు లేదా సంబంధితులు కొత్త కంపెనీలు స్థాపించడం సర్వసాధారణం. మొదటి సంస్థ యొక్క గుడ్‌విల్ అంటే మంచి పేరు మరియు విశ్వాసం, ఈ కొత్త సంస్థలకు ఆధారంగా మారుతుంది. ఉదాహరణకు, మొదటి సంస్థ బ్రాండ్ విలువను ఉపయోగించుకుని మరిన్ని పెట్టుబడులు సేకరించడం మధ్యతరగతి ప్రజల మరిన్ని ఆశలను ఆకర్షిస్తుంది.

విశ్లేషణ చేస్తే, ఇది ఒక వ్యాపార వ్యూహంగానే కనిపిస్తుంది. గ్రూప్ కంపెనీలు స్థాపించడం ద్వారా వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించడం పరిపాటి. అయితే, సమస్య ఏమిటంటే, మొదటి కంపెనీ యొక్క విజయం కొత్తవాటికి గ్యారంటీ కాదు. కొన్ని సందర్భాల్లో, ఈ గుడ్‌విల్ దుర్వినియోగం వల్ల ఇన్వెస్టర్లు అసలు రిస్క్‌లను అంచనా వేయకుండా పెట్టుబడి పెడతారు. రెగ్యులేటరీ బాడీలు ఇలాంటి ప్రక్రియలను పర్యవేక్షిస్తాయి. కానీ పూర్తి పారదర్శకత లోపించినప్పుడు సమస్యలు తలెత్తుతాయి. ఫలితంగా, మధ్యతరగతి ఆశలు మరిన్ని వాటాలుగా మారి, మార్కెట్ అస్థిరతలకు గురవుతాయి.

భారతీయ కంపెనీల్లో ప్రమోటర్ వాటా సగటున 5560 శాతం వరకు ఉంటుంది. ఇది నిర్ణయాలు తీసుకునే సమయంలో మైనారిటీ ఇన్వెస్టర్ల ప్రయోజనాలను పూర్తిగా ప్రభావితం చేసే అవకాశం కలిగిస్తుంది. ఈ అసమతుల్యత మధ్యతరగతి పెట్టుబడిదారులకు ఎప్పటికీ ప్రమాదకరమే.

**విలాస జీవనం, కంపెనీల వైఫల్యం, నష్టాలభారం :** కంపెనీలు స్థాపించిన తర్వాత, ప్రమోటర్లు తమ వ్యక్తిగత జీవనాన్ని మెరుగుపరచుకోవడానికి సంస్థ నిధులను ఉపయోగించడం చాలా సందర్భాల్లో కనిపిస్తుంది. కంపెనీ సొమ్ము తోనే ప్రమోటర్ల లగ్జరీ జీవనశైలి, ఖరీదైన ఆస్తులు, విదేశీ ప్రయాణాలు, వ్యక్తిగత ఖర్చులు సాధ్యమవుతాయి. తర్వాత, సంస్థలు నష్టాల్లోకి జారిపోయి లేదా మూసివేయబడినప్పుడు, మధ్యతరగతి ఇన్వెస్టర్ల వాటాలు శూన్యమవు తాయి. విశ్లేషణలో, ఇది కార్పొరేట్ గవర్నెన్స్ లోపాలకు సంబంధించినది. చట్టపరంగా, ప్రమోటర్లు కంపెనీ నిధులను వ్యక్తిగత ఉపయోగానికి మళ్లించకూడదు. కానీ రిలేటెడ్ పార్టీ ట్రాన్సాక్షన్స్ లాంటి పద్ధతుల ద్వారా ఇది సాధ్యమవుతుంది. సెబీ అధ్యయనం ప్రకారం, 233 లిస్టెడ్ కంపెనీల్లో 25 శాతం సందర్భాల్లో కంపెనీలు నెట్ ప్రాఫిట్‌లో 20 శాతం కి పైగా రాయల్టీని సంబంధిత పార్టీలకు చెల్లించాయి. నష్టాల్లో ఉన్న 63 కంపెనీలు కూడా రూ. 1,355 కోట్లు చెల్లించాయి. ఇన్వెస్టర్లు ఇలాంటి విషయాలపై ప్రశ్నలు సంధించలేకపోవడం, రెగ్యులేటరీ ఆడిట్‌లు ఆలస్యమవడం వల్ల నష్టాలు పెరుగుతాయి. మధ్యతరగతి ప్రజలు తమ పెట్టుబడులు కోల్పోయినప్పుడు ఎవరిని అడగాలో తెలియని పరిస్థితిలో ఆందోళన చెందుతారు. ఇది చట్టబద్ధమైన ప్రక్రియలోనే జరిగినప్ప టికీ, ఇన్వెస్టర్ రక్షణ విషయంలో బలహీనతలను ఎత్తిచూపుతుంది.

**చట్టబద్ధమైన మోసాల చక్రం :** ఒక సంస్థ విఫలమైన తర్వాత కూడా, ప్రమోటర్లు కొత్త కొత్త కంపెనీలు స్థాపించి మళ్లీ మళ్లీ పెట్టుబడులు సేకరిస్తారు. మధ్యతరగతి ఆశలు మళ్లీ మళ్లీ వాటాలుగా మారి, ఈ చక్రం నిరంతరం కొన సాగుతుంది. అంతా చట్టబద్ధంగా జరుగుతుంది, కానీ ఇది ఒక విధమైన సిస్టమాటిక్ రిస్క్‌ను సృష్టిస్తుంది. విశ్లేషణాత్మకంగా, ఇది మార్కెట్ డైనమిక్స్‌కు సంబంధించినది. రెగ్యులేషన్లు ఉన్నప్పటికీ, ప్రమోటర్లు కొత్త ఇన్‌కార్పొరేషన్ల ద్వారా మళ్లీ ప్రారంభించవచ్చు. మధ్యతరగతి ప్రజలు గత అనుభవాల నుంచి నేర్చుకోకపోవడం, ఆర్థిక సాక్షరత లోపం వల్ల ఈ చక్రం కొనసాగుతుంది. ఇది సమాజంలో ఆర్థిక అసమాన తలను పెంచుతుంది, ఎందుకంటే ప్రమోట ర్లు తరచూ లాభపడుతుండగా, ఇన్వెస్టర్లు మాత్రం నష్టపోతారు. గణాంకాలు కూడా ఈ సమస్యను రుజువు చేస్తున్నాయి. ఈక్విటీ ఎఫ్ అండ్ ఓ, ట్రేడింగ్‌లో 93 శాతం వ్యక్తిగత ట్రేడర్లు ఆర్థిక సంవత్సరం 202224 ల మధ్య నష్టపోయారు. ఈ మొత్తం సుమారు రూ. 1.8 లక్షల కోట్లు. ఆర్థిక సంవత్సరం 25లో నష్టాలు 41శాతం పెరిగి రూ. 1.061.1 లక్షల కోట్లకు చేరాయి . ఇది మధ్యతరగతి పెట్టుబడిదారుల చురుగ్గా పాల్గొన్నట్లు మాత్రమే కాక నష్టపోయినట్లు సూచిస్తోంది



**ఇన్వెస్టర్ రక్షణ, జాగ్రత్తలు మరియు సూచనలు :** ఈ సమస్యలను ఎదు–ర్కోవడానికి, మధ్యతరగతి పెట్టుబడిదారులు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ముందుగా, కంపెనీ ఫైనాన్షియల్ రిపోర్టులు, ప్రమో టర్ బ్యాక్‌గ్రౌండ్ పరిశీలించడం అవసరం. సెబీ వంటి రెగ్యులేటర్లు అందించే ఇన్ఫర్మేషన్‌ను ఉపయోగించు కోవాలి. డైవర్సిఫైడ్ ఇన్వెస్ట్‌మెంట్స్ అంటే ఒకే కంపెనీలో అన్ని సేవింగ్స్ పెట్టకుండా విభజించడం సురక్షితం. కంపెనీ ఆర్థిక నివేదికలు, ఆర్ పి టి వివరాలు తప్పనిసరిగా చదవాలి. అంతే కాదు సోషల్ మీడియా లేదా వాట్సాప్ సూచనలను నమ్మకూడదు. ఎస్ ఎం ఈ ఐ పి ఓ లలో పెట్టుబడి విషయంలో అత్యంత జాగ్రత్త తీసుకోవాలి, ఎందుకంటే చాలాసార్లు లిస్టింగ్‌లు తక్కువ ధరలకు పడతాయి. అయితే మ్యూచువల్ ఫండ్స్ లేదా సూచనా నిధుల ద్వారా పెట్టుబడి పెట్టడం కొంత వరకు మెరుగు అని చెప్పబడుతుంది. ఏదేమైనా ప్రభుత్వం, రెగ్యులేటర్లు మరిన్ని పారదర్శక చర్యలు, కఠిన ఆడిట్‌లు తప్పకుండా తీసుకోవాలి. ఆర్థిక సాక్షరత పెంచడంతో పాటు, ఈ సూచనలు అమలు చేస్తే, నష్టాలను తగ్గించవచ్చు.

**ముగింపు :** కార్పొరేట్ రంగం అవకాశాలతో నిండినది, కానీ అది మధ్యతరగతి ఆశలను రక్షించాలి. ఈ విషయంలో మనం అర్థం చేసుకోవాల్సింది ఏమిటంటే, చట్టబద్ధమైన ప్రక్రియల్లోనూ లోపాలు ఎక్కువే ఉండవచ్చు. మదుపరులలో ఆర్థిక సాక్షరత పెంచడం, రెగ్యులేటరీ మెరుగుదలలు ద్వారా మనం ఈ చక్రాన్ని ఛేదించవచ్చు. అంతిమంగా, మధ్యతరగతి ఆశలు వాటాలుగా మారి మళ్ళీ మళ్ళీ శూన్యమవకుండా ఉండాలంటే, జాగ్రత్త మరియు అవగాహనే ముఖ్యం. ఇది సమాజంలో ఆర్థిక న్యాయాన్ని నెలకొల్పడానికి సహాయపడుతుంది. అట్లే చట్టబద్ధ ఆర్థిక దోపిడీని కూడా అరికట్టుతుంది.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

## హైదరాబాద్‌లో ప్రత్యేక ఆభరణాల ప్రదర్శన ప్రారంభం




హైదరాబాద్‌లో మలబార్ గోల్డ్ & డైమండ్స్ ప్రత్యేక ఆభరణాల ప్రదర్శనను ప్రారంభించింది. సంప్రదాయ నైపుణ్యంతో పాటు ఆధునిక డిజైన్లతో రూపొందించిన బంగారం, వజ్రాలు మరియు రత్నాల ఆభరణాల విభిన్న కలెక్షన్‌ను ఈ ప్రదర్శనలో వినియోగదారులకు అందుబాటులో ఉంచారు. కస్టమర్లకు ఉత్తమ నాణ్యత, కొత్త డిజైన్లు మరియు మెరుగైన షాపింగ్ అనుభవాన్ని అందించడమే ఈ ప్రదర్శన లక్ష్యమని ఎం.డి.ఎం. పి. అహ్మద్ తెలిపారు. మార్చి 7 నుండి మార్చి 22, 2026 వరకు హైదరాబాద్‌లోని షోరూమ్‌లో జరుగుతున్న ఈ ప్రదర్శనలో బంగారం, డైమండ్ మరియు రత్నాల ఆభరణాల తయారీ ఛార్జీలపై 40% వరకు, వజ్రాల విలువపై 30% వరకు తగ్గింపులు అందిస్తున్నారు.

## హైదరాబాద్‌లో అత్యాధునిక 640-స్లైస్ ఏఐ సిటి స్కానర్ ప్రారంభం




హైదరాబాద్‌లోని విస్టా ఇమేజింగ్ మరియు వైద్య కేంద్రం లో దేశంలోనే తొలిసారిగా అత్యాధునిక యుసిటి 960+ ఏఐ ఆధారిత 640–స్లైస్ సిటి స్కానర్ ను తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రారంభించారు. మెడికాబజార్ మరియు యునైటెడ్ ఇమేజింగ్ హెల్త్‌కేర్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ స్కానర్ తక్కువ రేడియేషన్‌తో స్పష్టమైన చిత్రాలను అందించి గుండె, మెదడు, క్యాన్సర్, ట్రామా మరియు ముందస్తు ఆరోగ్య పరీక్షల్లో ఖచ్చితమైన నిర్ధారణకు సహాయపడుతుంది. ఒక్కసారి యంత్రం తిరిగినప్పుడు మొత్తం గుండెను స్కాన్ చేయగల 640–స్లైస్ సామర్థ్యంతో పాటు అత్యవసర పరిస్థితులు, స్ట్రోక్ నిర్ధారణ వంటి క్లిష్ట పరీక్షల్లో ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఈ కార్యక్రమం హైదరాబాద్‌లోని తాజ్ కృష్ణ లో జరిగి, ఉత్తమ్ కుమార్ రెడ్డి సహా పలువురు వైద్యులు, అధికారులు పాల్గొన్నారు.

## హెచ్‌సిఎల్‌టెక్, గూగుల్ క్లౌడ్ భాగస్వామ్యం విస్తరణ




ప్రపంచవ్యాప్తంగా సంస్థల్లో కృత్రిమ మేధ వినియోగాన్ని వేగవంతం చేయడానికి హెచ్‌సిఎల్‌టెక్ మరియు గూగుల్ క్లౌడ్ తమ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని విస్తరించాయి. ఈ భాగస్వామ్యంతో సంస్థలు తమ పనితీరు వ్యవస్థలు, పనివిధానాలు మరియు నిర్ణయ ప్రక్రియల్లో కృత్రిమ మేధను సమగ్రంగా ఉపయోగించుకునే విధంగా ప్రత్యేక మేధా సహాయకాలను రూపొందించనున్నారు. ఇప్పటికే అనేక పరిష్కారాలు సంస్థల వినియోగానికి అందుబాటులో ఉండగా, పరిశ్రమలకు అనుగుణంగా కొత్త పరిష్కారాలు అభివృద్ధి చేయడం, ప్రత్యేక నైపుణ్య కేంద్రాలను విస్తరించడం, ప్రపంచవ్యాప్తంగా నూతన ఆవిష్కరణ కేంద్రాలను ఏర్పాటు చేయడం మరియు మూడు సంవత్సరాల్లో నైపుణ్యంతో కూడిన నిపుణుల సంఖ్యను భారీగా పెంచడం ఈ భాగస్వామ్యంలోని ముఖ్య లక్ష్యాలుగా ఉన్నాయి. దీని ద్వారా సంస్థలు మరింత సామర్థ్యం, అవగాహన మరియు అభివృద్ధి అవకాశాలను పొందనున్నాయి.

## భారత్ తొలి గిఫ్ట్ సిటీ ఐపీఓ నేడు ప్రారంభం




ఎక్స్‌ఇడి ఎగ్జిక్యూటివ్ డెవలప్‌మెంట్ లిమిటెడ్ గుజరాత్‌లోని గిఫ్ట్ సిటీ అంతర్జాతీయ ఆర్థిక సేవల కేంద్రం నుంచి దేశంలోనే తొలి ఐపీఓను ప్రారంభించింది. ఈ ఐపీఓ మార్చి 16 నుంచి మార్చి 24, 2026 వరకు పెట్టుబడిదారులకు అందుబాటులో ఉండగా, ఒక్కో షేర్ ధర 10 నుంచి 10.5 అమెరికా డాలర్లుగా నిర్ణయించారు. విదేశీ పెట్టుబడిదారులు, ఎన్‌ఆర్‌ఐలు మరియు ఇతర అర్హత కలిగిన అంతర్జాతీయ భాగస్వాములు ఇందులో పెట్టుబడి పెట్టవచ్చు. ఈ షేర్లు ఎన్‌ఎస్‌ఇ అంతర్జాతీయ ఎక్స్ఛేంజ్ మరియు ఇండియా అంతర్జాతీయ ఎక్స్ఛేంజ్ లో లిస్టింగ్ కానున్నాయి. ఈ ఐపీఓతో గిఫ్ట్ సిటీ అంతర్జాతీయ స్థాయి పెట్టుబడుల కేంద్రంగా మరింత ప్రాధాన్యం పొందనుందని నిపుణులు పేర్కొన్నారు.

## లెవీస్ కొత్త ప్రచారంలో ప్రత్యేక ఆకర్షణగా ఆలియా భట్




లెవీస్ తన 2026 గ్లోబల్ ప్రచారం ప్రతి మౌలిక సృష్టి వెనుక ను భారత్‌లో ప్రారంభిస్తూ గ్లోబల్ బ్రాండ్ అంబాసడర్ ఆలియా భట్ ను ప్రధానంగా ప్రదర్శించింది. వ్యక్తిత్వం, ఆత్మవిశ్వాసం మరియు సృజనాత్మకతను ప్రతిబింబించే ఈ ప్రచారం యువతలో స్వతంత్ర ఆలోచనను ప్రోత్సహించడమే లక్ష్యంగా రూపొందింది. ఈ సందర్భంగా అలియా భట్ తన వ్యక్తిగత శైలి, స్వీయ విశ్వాసం మరియు ప్రత్యేకతను ప్రతిబింబించేలా రిలాక్స్‌డ్ డెనిమ్ దుస్తులతో కనిపించింది. మహిళల డెనిమ్ విభాగంపై మరింత దృష్టి సారిస్తూ కొత్త డిజైన్లు, ఆధునిక ఫ్యాషన్ శైలులను వినియోగదారులకు అందించనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. దేశవ్యాప్తంగా దుకాణాలు మరియు ఆన్‌లైన్ ద్వారా ఈ కొత్త మహిళల డెనిమ్ కలెక్షన్ అందుబాటులో ఉంటుంది.

## క్లూక్ నివేదిక: జపాన్, దక్షిణ కొరియా భారత పర్యాటకుల ఎంపిక




ప్రపంచ పర్యటన వేదిక క్లూక్ విడుదల చేసిన స్ప్రింగ్ ట్రావెల్ సిద్ధత సూచిక ప్రకారం భారతీయ పర్యాటకులు వసంత కాల పర్యటనలకు ప్రధానంగా జపాన్ మరియు దక్షిణ కొరియా దేశాలను ఎంచుకుంటున్నారు. సర్వేలో పాల్గొన్న వారిలో ఎక్కువ మంది చెర్రీ పువ్వుల కాలం వంటి సీజనల్ ఆకర్షణల కోసం ప్రయాణాలను ప్రణాళిక చేస్తున్నారు. వసంతకాలంలో ప్రకృతి సౌందర్యం, సాంస్కృతిక అనుభవాలు మరియు ప్రత్యేక సందర్భాలను అనుభవించేందుకు ఆసక్తి పెరుగుతోందని నివేదిక వెల్లడించింది. ముఖ్యంగా 25 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల యువతలో ఈ ట్రావెల్ ట్రెండ్ ఎక్కువగా కనిపిస్తుండగా, చాలామంది ప్రయాణానికి ఒకటి లేదా రెండు నెలల ముందే కార్యకలాపాలను బుక్ చేసుకోవాలని భావిస్తున్నట్లు అధ్యయనం పేర్కొంది.

## సెన్సెక్స్ భారీ లాభంతో 939 పాయింట్లకు పైకి



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుస నష్టాల తర్వాత కోలుకున్నాయి. ఉదయం సూచీలు నష్టాల్లో ప్రారంభమై, ఆరంభంలో లాభనష్టాల మధ్య కదలాడుతూ, చివర్లో మదుపర్ల కొనుగోళ్ల మద్దతుతో గరిష్ఠ లాభాలను నమోదు చేశాయి. భౌగోళిక ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పటికీ, బ్యాంకింగ్, ఫైనాన్షియల్, ఆటో, ఎఫ్‌ఎంసీజీ రంగంలోని ప్రధాన స్టాక్స్‌లో కొనుగోళ్ల ధోరణితో సూచీలు సుస్థిరంగా పెరిగాయి. వరుస నష్టాల సమయంలో సూచీలు కనిష్ఠ స్థాయిలను తాకడంతో, మదుపర్లలో ఆత్మవిశ్వాసం పెరిగి కొనుగోలు ఉత్సాహాన్ని ప్రేరేపించింది, ఇది సూచీలకు సానుకూల ప్రభావం చూపింది.

సెన్సెక్స్ ఉదయం 74,415.79 పాయింట్ల వద్ద ప్రారంభమై, ఇంట్రాడేలో 75,805.27 పాయింట్ల గరిష్ఠాన్ని తాకింది. చివరికి 75,502.85 వద్ద 938.93 పాయింట్ల లాభంతో ముగిసింది, ఇది సూచీలలో నెలకొన్న కోలికే స్వల్ప పరిణామం కాకుండా, మదుపర్ల సానుకూల మనోభావాన్ని ప్రతిబింబిస్తుంది. నిఫ్టీ కూడా ఇంట్రాడే కనిష్ఠ స్థాయిల నుంచి 2 శాతం పెరుగుతూ 23,408.80 వద్ద స్థిరపడింది. ఈ లాభాల నేపథ్యంలో, మార్కెట్‌లో మదుపర్ల ఆత్మవిశ్వాసం పునరుద్ధరించబడింది, తద్వారా మరిన్ని కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి.

సెన్సెక్స్ 30 సూచీలో అల్ట్రాటెక్ సిమెంట్, ట్రెంట్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎటర్నల్ వంటి అధిక వెయిటేజీ స్టాక్స్ ప్రధానంగా లాభపడ్డాయి. వీటి కొనుగోళ్లు సూచీల పెరుగుదలకు ప్రధాన కారకమయ్యాయి, మార్కెట్ స్థిరత్వానికి తోడ్పడాయి. ఈ వృద్ధి మదుపర్లలో వినియోగశక్తి పెరుగుదలకు, మదుపరుల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసేందుకు దోహదపడింది. స్టాక్ మార్కెట్‌లో రుణ, పెట్టుబడి మరియు వృద్ధి రంగాల్లో పాజిటివ్ సంకేతాలు సూచీలలో తక్షణంగా ప్రతిఫలించాయి.

మరోవైపు బీఈఎల్, సన్‌ఫార్మా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, భారతీ ఎయిర్‌టెల్, ఎన్టీపీసీ స్టాక్స్ నష్టాలను చవిచూశాయి, ఇవి సూచీలలో కొంతమేర తలనొప్పి కలిగించాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ 104 డాలర్లు, బంగారం 4980 డాలర్లు వద్ద ట్రేడవుతూ, డాలరుతో రూపాయి మారకం విలువ 92.42గా కొనసాగింది. ఈ అంతర్జాతీయ పరిస్థితులు దేశీయ మార్కెట్ ప్రభావాన్ని పాక్షికంగా ప్రభావితం చేశాయి, అయినప్పటికీ కొనుగోళ్ల మద్దతుతో సూచీలు నిలకడగా లాభంలో ముగిశాయి, ఇది ఆర్థిక వృద్ధి మరియు పెట్టుబడి దిశలో సానుకూల సంకేతం అని సూచిస్తుంది.

## ఆక్స్మిక్ మరియు ఏఎంఐ ల్యాబ్స్ కలసి గ్రీన్ స్టైక్ ప్లాట్‌ఫామ్

ఆక్స్మిక్ ల్యాబ్స్, జిపియు ఆర్కిటెక్చర్ మరియు ఏఐ సాంకేతికతలో నిపుణులు, ఏఎం ఇంటెలిజెన్స్ ల్యాబ్స్ (ఏఎంఐ ల్యాబ్స్) తో కాంప్యూట్ ప్లాట్‌ఫామ్ కోసం వ్యూహాత్మక భాగస్వామ్యం ప్రకటించింది. ఈ భాగస్వామ్యం ద్వారా 2030 నాటికి 2 గిగావాట్లు ఏఐ కంప్యూట్ సామర్థ్యాన్ని సాధించడం లక్ష్యంగా పెట్టబడింది, దానికి మొదటి దశలో ఉత్తరప్రదేశ్‌లో 1 గిగావాట్లు ఏఐ గణన కేంద్రం అభివృద్ధి చేయబడుతోంది. ఈ భాగస్వామ్యం ఆక్స్మిక్ యొక్క సాంకేతిక పరిజ్ఞానం, జిపియు ఆర్కిటెక్చర్, హార్డ్‌వేర్ రోడ్‌మ్యాప్, సప్లై చైన్ వ్యూహాలను ఉపయోగించి సిస్టమ్ ఆర్కిటెక్చర్‌ను గ్లోబల్ స్థాయిలో ప్రామాణికతతో రూపొందించడానికి సహాయపడుతుంది.




ఏఎంఐ ల్యాబ్స్, ఏఎం గ్రూప్ లో భాగంగా, గ్రీన్కో ద్వారా 50 గిగావాట్లు పునరుత్పాదక శక్తి సామర్థ్యం కలిగి ఉంది, ఇది సౌర, గాలి, హైడ్రో ద్వారా ఉత్పత్తి చేయబడుతుంది మరియు 100 గిగావాట్ గంట స్మార్ట్ ఎనర్జీ స్టోరేజ్‌తో భారతదేశ మొత్తం విద్యుత్ వినియోగం సుమారు 2 శాతానికి సరఫరా చేస్తుంది. ఈ ఏఐ కంప్యూట్ హబ్ పూర్తిగా కార్బన్-ఫ్రీ పవర్ ఆధారంగా పనిచేస్తుంది, ఇది సాధారణ డేటా సెంటర్ పవర్ ఖర్చుతో పోలిస్తే 50--70 శాతం తక్కువ. ఇది భారతదేశం ఏఐ వినియోగం మరియు టోకెన్ వినియోగంలో ప్రపంచంలో రెండవ స్థానం పొందడంలో కీలక కేంద్రంగా మారుతోంది.

ఏఎం గ్రూప్ ఫ్లాగ్‌షిప్ ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను అభివృద్ధి చేయడం ప్రారంభించింది. నోయిడా కంప్యూట్ హబ్ మొదటి దశ ప్రస్తుతం క్రియాశీలంగా ఉంది, 2027 చివరికి మొదటి ఏఐ కంప్యూట్ సామర్థ్యాన్ని ఆన్‌లైన్‌లోకి తీసుకురావడం ప్రధాన మైలురాయి. ఆక్స్మిక్ మరియు ఏఎంఐ ల్యాబ్స్ సౌలభ్యవంతమైన మాడ్యులర్ డెలివరీ, సిస్టమ్ ఆర్కిటెక్చర్, డేటా సెంటర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, హై–పర్ఫార్మెన్స్ యాక్సిలరేటర్స్, సాఫ్ట్‌వేర్ స్టాక్, మరియు అనువర్తనాలన్నీ సమగ్రంగా రూపకల్పన చేయబడ్డాయి. ఇది ఏఐ వర్క్‌లోడ్లను సమర్థవంతంగా మరియు తక్కువ ఖర్చుతో నిర్వహించడానికి కృషి చేస్తుంది.

ఈ భాగస్వామ్యం ద్వారా ఫోటాన్స్ నుండి టోకెన్స్ వరకు మొత్తం ప్లాట్‌ఫామ్ ఆప్టిమైజ్ చేయబడుతుంది. ప్రతి లేయర్, అంటే పునరుత్పాదక శక్తి ఉత్పత్తి, డేటా సెంటర్ ఆర్కిటెక్చర్, లిక్విడ్ కూలింగ్, ఇంటర్‌కనెక్ట్ టోపాలజీ, యాక్సిలరేటర్ ఎంపిక మరియు వర్క్‌లోడ్ ఆర్కెస్ట్రేషన్, సమగ్ర వ్యవస్థగా రూపొందించబడింది. దీని ద్వారా గిగావాట్ స్థాయిలో ఏఐ కంప్యూట్‌ను చాలా తక్కువ ఖర్చుతో అందించడం, అంతర్జాతీయ స్థాయిలో పోటీ సాధించడం, మరియు ఏఐ యుగానికి అనుగుణంగా ఫలితాలను అందించడం సులభం అవుతుంది. ఆక్స్మిక్ మరియు ఏఎంఐ ల్యాబ్స్ భాగస్వామ్యం ప్రపంచ స్థాయి ఏఐ కంప్యూట్ ప్లాట్‌ఫాం నిర్మాణానికి దారితీస్తుంది.

## కోర్టేవా మిరపలో నల్ల తామర పురుగు నియంత్రణ




మిరప రైతులు నల్ల తామర పురుగుతో తీవ్రంగా బాధపడుతున్నారు. ఈ పురుగు ముట్టడికి ఎదురుగా సరైన నియంత్రణ లేకపోవడం కారణంగా దిగుబడి తగ్గడం, ఉత్పత్తి నాణ్యతలో నష్టాలు రావడం సాధారణ సమస్యగా ఉంది. తరచుగా ఒకే రకాల పురుగుమందులను ఉపయోగించడం వల్ల పంటల్లో అవశేషాల స్థాయి పెరుగుతుంది, తద్వారా నియంత్రణ పరిమితం అవుతుంది. ఈ సవాళ్లను ఎదుర్కోవడానికి కోర్టేవా అగ్రిసైన్స్ఇంటిగ్రేటెడ్ తెగులు నిర్వహణ (ఐపీఎం) వ్యూహాలను రైతులకు అందిస్తూ, సైంటిఫిక్ ఆధారిత పరిష్కారాలతో స్థిరమైన పంట ఉత్పాదకతను, ఆర్థిక స్థిరత్వాన్ని పెంచుతోంది.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ ఈ సమస్యను అత్యంత గంభీరంగా తీసుకుని, మిరపలో నల్ల తామర పురుగు ముట్టడిపై తక్షణ నివేదికను ఇవ్వాలని అధికారులు ఆదేశించారు. కోర్టేవా ఐదు మోడల్ ప్లాంట్లను ఏర్పాటు చేసి, అత్యాధునిక ఐపీఎం ప్రోటోకాల్స్ ద్వారా వ్యవహరించడం ద్వారా మిళిత వ్యూహాలను అమలు చేసింది. దీని ద్వారా పంట ఆరోగ్యం, పర్యావరణ నిర్వహణ, పురుగుమందుల సురక్షిత వాడకం వంటి అంశాల్లో రైతులకు అవగాహన కల్పించబడింది.

క్షేత్ర శాస్త్రవేత్తలు మరియు రైతులను ఎదుర్కొనే బృందాలు ఐపీఎం ప్రోటోకాల్స్ అమలులో గణనీయమైన ప్రభావాన్ని చూపిస్తున్నాయి. బ్లాక్ థ్రిప్స్ నియంత్రణలో మెరుగుదల, పంట శక్తి పెరుగడం, పచ్చదనం, సమృద్ధిగా పుష్పించడం వంటి ఫలితాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. రైతుల విశ్వాసం బలోపేతం అవుతూ, పంటలకు నష్టాలు తగ్గాయి. ప్రముఖ వ్యవసాయ సంస్థలు మరియు లాం ఫారమ్ వంటి ఆర్గనైజేషన్స్ కూడా స్పినెటోరామ్ (కోర్టేవా పరిష్కారం)ను ఐపీఎం షెడ్యూల్‌లో చేర్చుతున్నాయి, ఇది మిరప సాగు చేసే ప్రాంతాల్లో మార్కెట్ లిక్విడిటీని పెంచుతోంది.

కోర్టేవా క్షేత్ర ప్రదర్శనలకు మించి పెట్టుబడిపై రాబడి, ఉత్పాదకత, గరిష్ఠ అవశేష పరిమితి (ఎంఆర్‌ఎల్) వంటి కీ పనితీరు సూచికలు సమలేఖనం చేస్తూ రాష్ట్ర వ్యవసాయ శాఖతో ముందస్తుగా పని చేస్తోంది. 50 గ్రామాలలో సుమారు 1,000 మంది రైతులను చేరుకునే క్షేత్ర దినోత్సవాలు, ఎంఆర్‌ఎల్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా, రైతులు నాణ్యమైన ఉత్పత్తుల కోసం ఎగుమతి మార్కెట్లను పొందగలుగుతున్నారు. ఈ ప్రయత్నాలు రైతుల ఆదాయాన్ని పెంచి, భారతీయ వ్యవసాయానికి స్థిరమైన భవిష్యత్తును అందిస్తున్నాయి.

## టాటా ప్లే బింజ్ యాప్ అన్ని విడా టీవీలలో

టాటా ప్లే బింజ్ యాప్ ఇప్పుడు భారతదేశంలోని అన్ని విడా–పవర్డ్ స్మార్ట్ టీవీలలో అందుబాటులో ఉంది. హైసెన్స్, టోషిబా మరియు ఇతర ప్రధాన బ్రాండ్ టీవీల వినియోగదారులు ఈ యాప్ ద్వారా 30కి పైగా ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌లు, 20,000కి పైగా సినిమాలు, 8,000 వెబ్ షోస్, లైవ్ క్రీడలు, టీవీ షోస్, డాక్యుమెంటరీలు మరియు మరిన్ని నేరుగా వీక్షించగలుగుతారు. ఈ ఇంటిగ్రేషన్ వలన సెట్–టాప్ బాక్స్ లేదా అదనపు హార్డ్‌వేర్ అవసరం లేకుండా వినోదాన్ని సులభంగా ఆస్వాదించవచ్చు. ఈ భాగస్వామ్యం వి యొక్క నిబద్ధత ను మరింత బలపరిచింది, కుటుంబాలు ఇప్పటికే సమయం గడుపుతున్న స్క్రీన్‌పై నేరుగా అత్యున్నతమైన, విభిన్న శైలుల కంటెంట్‌ను పొందగలగడం.

భారతదేశం ఒక విభిన్న మరియు కంటెంట్ సంపన్న టెలివిజన్ మార్కెట్‌గా నిలిచింది, భాషలు, శైలులు మరియు ఫార్మాట్లలో ప్రేక్షకులు వినోదాన్ని తీసుకుంటున్నారు. విడా ప్లాట్‌ఫారమ్‌లో టాటా ప్లే బింజ్ యాప్ చేరటం వలన, వినియోగదారులు ఓటీటీ కంటెంట్‌ను మరింత సహజమైన, సరళీకృత మరియు వినియోగదారులకు అనుకూలమైన గా పొందగలుగుతున్నారు. ప్రైమ్ వీడియో, జియో హాట్‌స్టార్, ఆపిల్ టీవీం, జీ5, లయన్స్‌గేట్ ప్లే, డిస్కవరీం, ఫ్యాన్‌కోడ్, బీబీసీ ఐప్లేయర్, టైమ్స్ ప్లే వంటి ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌ల కంటెంట్ ఒక్క లాగిన్ ద్వారా సార్వత్రిక శోధన మరియు వ్యక్తిగతీకరించిన సిఫార్సులు తో అందుబాటులో ఉంటుంది.

వీక్షకులు పెద్ద కంటెంట్ లైబ్రరీలను సులభంగా నావిగేట్ చేయగలుగుతారు, ప్రత్యక్ష టీవీ మరియు డిమాండ్‌పై అనుభవాల మధ్య అతుకులు లేని గా మార్పులు చేసుకోవచ్చు.

డెనిస్ ఓష్టిర్, వి ప్రధాన సంపాదకులు ప్రకారం, ఈ లాంచ్ టీవీ అనుభవంలో ఘర్షణ ను తొలగించడమే లక్ష్యం. టాటా ప్లే బింజ్‌ను విడా–పవర్డ్ టీవీలలో అందించడం వలన, వినియోగదారులు ఇప్పటికే ఇష్టపడిన కంటెంట్‌ను నేరుగా వీక్షించగలుగుతారు, అదనపు సెటప్ అవసరం లేకుండా. Pallavi Puri, టాటా ప్లే చీఫ్ కమర్షియల్ ఉ కంటెంట్ ఆఫీసర్, చెప్పారు, ఈ భాగస్వామ్యం ద్వారా వినియోగదారులు ఓటీటీ కంటెంట్, సినిమాలు, క్రీడలు, షోస్‌ను సులభంగా మరియు సమగ్రంగా అన్వేషించగలుగుతారు.

టాటా ప్లే బింజ్ యాప్ ఇప్పుడు అన్ని విడా–పవర్డ్ స్మార్ట్ టీవీలలో వెంటనే అందుబాటులో ఉంది. టీవీ యొక్క యాప్ స్టోర్ లేదా హోమ్ స్క్రీన్ ద్వారా యాప్‌ను సులభంగా యాక్సెస్ చేయవచ్చు. ఈ భాగస్వామ్యం ద్వారా వినియోగదారులకు బహుళ–శైలుల, అత్యున్నత నాణ్యత గల కంటెంట్ను ఒకే ప్లాట్‌ఫారమ్‌లో, సులభంగా, ఏవైనా అదనపు ఏర్పాటు లేకుండా అనుభవించడానికి అవకాశముంది.

విడా–పవర్డ్ టీవీలు ఇప్పుడు వినోదాన్ని మరింత సమగ్రంగా, సహజమైన మరియు వినియోగదారుకి అనుకూలంగా అందిస్తున్నాయి.

## ఇంటీరియో గోడ్రెజ్ విస్తరిస్తోంది ఇండియాలో మత్రెస్ విభాగం



ఇంటీరియో గోద్రెజ్, గోద్రెజ్ ఎంటర్‌ప్రైజెస్ గ్రూప్ ఫర్నిచర్ బ్రాండ్, భారతదేశంలో నిద్ర మరియు వెల్‌నెస్ ఉత్పత్తుల పెరుగుతున్న డిమాండ్‌ను ఎదుర్కోవడానికి మత్రెస్ విభాగాన్ని విస్తరించనుంది. ఈ వ్యూహంలో భాగంగా కంపెనీ 25 కొత్త మత్రెస్ డిస్ట్రిబ్యూటర్లను నియమించి, 300కి పైగా రిటైలర్‌లకు విస్తరించి, ప్రధాన మెట్రో నగరాలు మరియు అభివృద్ధి చెందుతున్న టియర్–2, టియర్–3 మార్కెట్లలో తమ చేరికను బలపరుస్తుంది.

దేవ్ సర్కార్, ఇంటీరియో బై గోద్రెజ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మరియు హెడ్స్ ఆఫ్ కన్స్యూమర్ బిజినెస్ ప్రకారం, భారతీయ వినియోగదారులు నిద్ర మరియు శరీర ఆరోగ్యం పై మరింత జాగ్రత్త వహిస్తున్నారని, అర్ధశహరాలలో పెరుగుతున్న ఆదాయాలు, శ్రేయస్సైన గృహ పరిస్థితులు మత్రెస్ ఎంపికలను ప్రభావితం చేస్తున్నాయని తెలిపారు. భారతదేశ మత్రెస్ మార్కెట్ ప్రస్తుతం యుఎస్డి 2.40 బిలియన్లుగా ఉంది, ఇది 2031 వరకు యుఎస్డి 3.89 బిలియన్లకు చేరతుందని అంచనా వేయబడుతోంది, 8.60% సీఏజీఆర్ పెరుగుదలతో.

ఫోమ్ మరియు మెమరీ ఫోమ్ మత్రెస్‌లు మార్కెట్‌లో 52% పైగా వాటాను కలిగి ఉన్నాయి, అలాగే హైబ్రిడ్ మత్రెస్‌లు వేగంగా అభివృద్ధి చెందుతున్న విభాగంగా నిలిచాయి. ఆర్థోపెడిక్ మత్రెస్‌ల డిమాండ్ కూడా పెరుగుతోంది, వినియోగదారులు సమయానుకూలమైన శరీర సరిపోలిక, పీడన తీరుపై ఎక్కువ శ్రద్ధ చూపుతున్నారు.

ఈ క్రమంలో 2024లో ఆర్థోపెడిక్ మత్రెస్ విభాగం యుఎస్డి 98.06 మిలియన్లకు చేరింది, 2025--2033 మధ్య సీఏజీఆర్ 25.80% పెరుగుదల అంచనాతో, ఇది వినియోగదారుల నిద్రా నాణ్యత మరియు మస్క్యులోస్కెలెటల్ ఆరోగ్యంపై పెరుగుతున్న అవగాహనను సూచిస్తుంది.

ఈ మారుతున్న అవసరాలను తీర్చడానికి, ఇంటీరియో ఆర్థోపెడిక్, ఫోమ్ మరియు స్ప్రింగ్ విభాగాల్లో కొత్త ఉత్పత్తులను ప్రవేశపెడుతోంది. విస్తరించిన శ్రేణిలో దృఢమైన వెన్ను ఆధారం కోసం డిజైన్ చేసిన ఆర్థోమాటిక్ సిరీస్, బాండ్ చేసిన ఫోమ్ మరియు సపోర్ట్ ఫోమ్ లేయర్లతో నిర్మించిన ఆర్థోమాటిక్ ప్రీమియం, సూపర్ మరియు మ్యాక్స్ వేరియంట్లను కలిగి ఉంది. నిద్రమత్తు మత్రెస్ బాండ్ ఫోమ్ ఆప్షన్ ద్వారా వినియోగదారులకు అర్ధశహరాల్లో ఆర్థోపెడిక్ కంఫర్ట్ అందిస్తుంది.

ప్రీమియం విభాగంలో గాఢ నిద్ర మత్రెస్, సపోర్ట్ చేయడానికి సెవెన్–జోన్ పాకెట్ స్ప్రింగ్ సిస్టమ్‌తో రూపొందించబడింది, ఇది నిద్ర సమయంలో సహజ శిరస్సు సరిపోలికను మరియు శరీర భాగాల ప్రత్యేక మద్దతును ఇస్తుంది.

ఆర్థిక సంవత్సరం27లో ఇంటీరియో ప్రీమియం మత్రెస్ శ్రేణిపై ఎక్కువగా దృష్టి సారించనుంది, ఫోమ్, స్ప్రింగ్ మరియు ఆర్థో మత్రెస్ కలెక్షన్లతో, టియర్–1 మరియు టియర్–2 నగరాల్లో ఒమ్నీచానల్ ప్రవర్తనను విస్తరించి, భారతదేశంలోని అభివృద్ధి చెందుతున్న వినియోగదారుల వర్గాన్ని ఆకర్షించనుంది.

## పొగ తాగడం కంటే వేపింగ్ తక్కువ ప్రమాదం



ఫ్రాన్స్ ఆహార పర్యావరణ మరియు వృత్తి ఆరోగ్య భద్రత సంస్థ చేసిన పరిశోధన ప్రకారం వేపింగ్ పూర్తిగా ప్రమాదరహితం కాకపోయినా సాధారణ పొగ తాగడం కంటే తక్కువ ఆరోగ్య ప్రమాదాలు కలిగిస్తుంది. పొగ తాగడంలో పొగాకు కాలడం వల్ల ఎక్కువ విషపూరిత మరియు కేన్సర్ కారక పదార్థాలు ఉత్పత్తి అవుతాయి, కానీ వేపింగ్‌లో ద్రవాన్ని వేడి చేసి ఆవిరి తయారు చేయడం వల్ల హానికర పదార్థాలు చాలా తక్కువగా ఉంటాయి. ఫ్రాన్స్‌లో వేపింగ్ ఉపయోగించే పెద్దలలో ఎక్కువ మంది ప్రస్తుతం లేదా గతంలో పొగ తాగినవారే కావడం ఇది ప్రధానంగా హానిని తగ్గించే సాధనంగా ఉపయోగపడుతున్నదని సూచిస్తుంది. అయితే దీర్ఘకాలిక ప్రభావాలపై పూర్తి ఆధారాలు ఇంకా లేవని సంస్థ తెలిపింది. పొగ తాగని వారు వేపింగ్ ప్రారంభించకూడదని హెచ్చరిస్తూ, ఇతర మార్గాలతో మానలేని వారికి నియంత్రిత పద్ధతిలో తాత్కాలికంగా హానిని తగ్గించే మార్గంగా ఉపయోగపడవచ్చని సూచించింది.

## సూపర్ సమర్థ ఎయిర్ కండిషనర్లు విద్యుత్ వినియోగం తగ్గింపు



భారతదేశంలో పెరుగుతున్న తీవ్రమైన వేడి మరియు చల్లదనం అవసరం మధ్య, నిపుణులు సూపర్ సమర్థతతో తేమ నియంత్రణ కలిగిన ఎయిర్ కండిషనర్ల వినియోగాన్ని విస్తరించడం ద్వారా విద్యుత్ వినియోగాన్ని సుమారు 60 శాతం వరకు తగ్గించవచ్చని సూచించారు. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న చాలా ఎయిర్ కండిషనర్లు ప్రధానంగా ఉష్ణోగ్రతను మాత్రమే తగ్గించే విధంగా రూపొందించబడి ఉండటంతో అధిక తేమ ఉన్నప్పుడు ప్రజలు మరింత చల్లదనానికి యంత్రాన్ని ఎక్కువగా నడపాల్సి వస్తోంది, దీనివల్ల అధిక విద్యుత్ వినియోగం జరుగుతోంది. దేశంలో 76 శాతం ప్రజలు తీవ్రమైన వేడి ప్రమాదాన్ని ఎదుర్కొంటున్న పరిస్థితిలో భవిష్యత్తులో కోట్ల సంఖ్యలో ఎయిర్ కండిషనర్లు వినియోగంలోకి వచ్చే అవకాశముందని నిపుణులు హెచ్చరించారు. కాబట్టి తేమను సమర్థంగా నియంత్రించే అధిక సామర్థ్యం కలిగిన కొత్త తరహా ఎయిర్ కండిషనర్లను ప్రోత్సహించడం ద్వారా ప్రజలకు సౌకర్యం కలిగించడమే కాకుండా దేశ విద్యుత్ భవిష్యత్తును కూడా రక్షించవచ్చని పరిశ్రమ నాయకులు పేర్కొన్నారు.

## విజయ్ సేల్స్ ఉగాది ఆఫర్లు ప్రారంభం




ఉగాది ఉత్సవం సందర్భంగా విజయ్ సేల్స్ వినియోగదారులకు ఎలక్ట్రానిక్స్, గృహోపకరణాలపై 60 శాతం వరకు తగ్గింపుతో ప్రత్యేక ఆఫర్లను అందిస్తోంది. ఎయిర్ కండీషనర్లు, ఫ్రిజ్‌లు, టెలివిజన్లు, ఆడియో పరికరాలు, స్మార్ట్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, కిచెన్ పరికరాలు, గేమింగ్, వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులపై అన్ని ధర శ్రేణులలో ఆఫర్లు ఉన్నాయి. ఆన్‌లైన్ మరియు స్టోర్‌లోని కొనుగోలుపై మైవిఎస్ లాయల్టీ పాయింట్లు కూడా పొందవచ్చు. వివిధ బ్యాంకుల క్రెడిట్ కార్డ్‌ల ద్వారా అదనపు తక్షణ తగ్గింపులు లభించడం, వినియోగదారులకు బడ్జెట్‌కి అనుగుణంగా ఫెస్టివ్ షాపింగ్ అవకాశాన్ని సులభతరం చేస్తోంది.

## బజాజ్ జనరల్ 'ఎకో అష్యూర్' ప్రారంభం



భారతదేశంలో వాణిజ్య వాహనాల కోసం బజాజ్ జనరల్ ఇన్సూరెన్స్ 'ఎకో అష్యూర్' అనే కొత్త అదనపు కవర్‌ను ప్రారంభించింది, ఇది వాహన యజమానులకు మరమ్మత్తుల ఖర్చులను తగ్గిస్తూ వాహనాలను సజీవంగా ఉంచడానికి సహాయపడుతుంది. ఈ ప్లాన్‌లో రీకండిషన్ చేసిన భాగాల వినియోగంపై 100% డిప్రెషియేషన్ మాఫీ, కొత్త భాగాల కోసం 25% వరకు మాఫీ, పెయింట్ వర్క్, బంపర్లు, ల్యాంపులు, బోనెట్ తదితర భాగాల కవర్, టోవింగ్ మరియు ఒవర్‌టర్న్ రక్షణ లభిస్తుంది. ఎకో అష్యూర్ ఎసెన్షియల్ మరియు ప్రయోజనం అనే రెండు ఎంపికలతో, వినియోగదారులు తాము కావలసిన కవర్ ఎంపిక చేసుకోవచ్చు. ప్లాన్‌లో ఈలక్ట్రిక్/హైబ్రిడ్ వాహనాల కోసం ప్రత్యేక కవర్, రిట్రీవల్ సపోర్ట్, రోడెంట్ నష్టం రక్షణ మరియు న్యాయ ఖర్చుల రక్షణ వంటి అదనపు ప్రయోజనాలు కూడా ఉన్నాయి. ఇది అన్ని వర్క్‌షాప్‌లలో చెల్లుబాటు అవుతూ వాహనాలను త్వరగా రీపేర్ చేసి రోడ్డు మీద తిరిగి లాగించడానికి సహాయపడుతుంది.

## హోండా సైకిల్ రోడ్డు భద్రత ప్రాచుర్యం




హోండా మోటార్‌సైకిల్ ఉ స్కూటర్ ఇండియా నిజామాబాద్, తెలంగాణలో 2400కి పైగా విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని రోడ్డు భద్రత అవగాహనా శిబిరం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఆటలు, క్విజ్‌లు, పరిస్థితి–ఆధారిత చర్చల ద్వారా విద్యార్థులు రియల్–లైఫ్ ట్రాఫిక్ పరిస్థితులకు అనుగుణంగా సురక్షిత ప్రవర్తనను నేర్చుకున్నారు. 2023లో తెలంగాణలో 22,903 రోడ్డు ప్రమాదాలు నమోదైనందున, విద్యార్థులకు జాగ్రత్త, క్రమశిక్ష, బాధ్యతాయుత రోడ్డు వినియోగం ముఖ్యమని అవగాహన కల్పించడం అత్యంత అవసరం అని హోండా సూచించింది. ఈ శిక్షణ కార్యకలాపాలు, టెఫిక్ ట్రైనింగ్ పార్క్‌లు మరియు సేఫ్టీ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ సెంటర్ల ద్వారా హోండా దేశవ్యాప్తంగా రోడ్డు భద్రతా సాంస్కృతికాన్ని ప్రోత్సహిస్తోంది.

## యజ్డీ రోడ్స్టర్ 'వర్షన్ ఆఫ్ ద ఇయర్'




జవా యజ్డీ మోటార్సైకిల్స్ యొక్క యజ్డీ రోడ్స్టర్, "కార్‌డబైక్ బైక్ డిజైన్ ఆఫ్ ద ఇయర్" అవార్డును గెలుచుకొని భారతీయ క్లాసిక్ మోటార్సైకిల్ డిజైన్‌లో మరో ఘన గుర్తింపును సాధించింది. దీని ప్రత్యేకత ఫ్లాంటెడ్ సిల్హౌట్, క్రూజర్–ప్రేరిత స్టాన్స్, మాడ్యులర్ సీటింగ్ (సోలో బాబర్ నుండి డ్యూయల్ సీటుకి తక్షణ మార్పు), మరియు స్కల్ప్టెడ్ ఫ్యూయల్ ట్యాంక్‌లో ఉంది. షాడో బ్లాక్ ఎడిషన్‌లో క్రోమ్ లేకుండా మోడరన్ స్టెల్త్ లుక్ ఇవ్వడం, పెద్ద వెనుక టైర్, తక్కువ ప్రొఫైల్ మరియు రోడర్ ఎర్గోనమిక్స్‌తో సమన్వయం, రోడ్స్టర్‌కు వినూత్నమైన సౌందర్యాన్ని, మస్క్యులర్ రోడు ప్రెజెన్స్‌ని కల్పిస్తుంది. 196,000 రూపాయల నుండి ప్రారంభమయ్యే ధరతో, 4–6 సంవత్సరాల వారంటీ, రోడ్‌సైడ్ అసిస్టెన్స్, ఎఎంసి వంటి దేశవ్యాప్తంగా సమగ్ర యాజమాన్య ప్రయోజనాలు లభిస్తాయి.

## కాకినాడ ప్లాంట్ బ్రిటీష్ సేఫ్టీ అవార్డు




కోరోమాండెల్ ఇంటర్నేషనల్ యొక్క కాకినాడ ప్లాంట్ 2025 బ్రిటీష్ సేఫ్టీ కౌన్సిల్ "స్వోర్డ్ ఆఫ్ ఆనర్" అవార్డును గెలుచుకుంది, ఇది ఆరోగ్యం, భద్రత మరియు శ్రామిక సంక్షేమంలో అత్యున్నత ప్రమాణాలను గుర్తించే ప్రపంచ స్థాయి గుర్తింపు. ప్లాంట్ 2023 నుంచి ఫైవ్–స్టార్ ఆడిట్ ప్రోగ్రామ్‌లో పాల్గొని, సుస్థిర శిక్షణ, సక్రియ సిబ్బంది భాగస్వామ్యం మరియు గ్లోబల్ బెస్ట్ ప్రాక్టీసెస్ అవలంబన ద్వారా నిరంతర మానదండా సాధించి, 2024 మరియు 2025లో ఫైవ్–స్టార్ సర్టిఫికేషన్ పొందింది. ఫాస్ఫేట్ సంబంధిత ఎరువుల ప్రాసెసింగ్ కేంద్రంగా, 100కి పైగా వలస పక్షుల రకాలను ఆశ్రయించే బర్డ్ సాంక్చ్యువరీతో కూడిన ప్లాంట్, భద్రతా ప్రమాణాలను ప్రపంచ స్థాయిలో నిలబెట్టడంలో మోడల్‌గా నిలుస్తోంది.




# ఫాస్టాగ్ ఏడాది పాస్ ధర పెంపు

### కొత్త ధరలు ఏప్రియల్ 1 నుంచి అమలు - వినియోగదారుల జేబుకు చిల్లు




న్యూఢిల్లీ భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ- కీలక నిర్ణయం తీసుకుంది. ఫాస్టాగ్ యాన్యువల్ పాస్ ధర ఛార్జీలు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఏడాదికి మూడు వేలుగా ఉన్న ఈ పాస్ ధరకు మరో రూ.75 పెంచింది. దీంతో రూ. 3075గా నిర్ణయించింది ఆ సంస్థ. పెంచి ఛార్జీలు ఏప్రిల్ ఒకటి నుంచి 1 నుంచి అమల్లోకి రానున్నాయి.నేషనల్ హైవే అథారిటీ సంస్థ 2008 ప్రకారం ప్రతీ ఏటా టోల్ చార్జీలను సవరిస్తూ ఉంటుంది. ఈసారి హోల్‌సేల్ ధరల సూచీ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంది. ఈ నేపథ్యంలో పెంపును అమలు చేస్తున్నట్లు ఎన్‌హెచ్‌ఏఐ తెలియజేసింది. ఇప్పుడు దేశవ్యాప్తంగా 56 లక్షల మందికి పైగా యాన్యువల్ పాస్ సదుపాయాన్ని ఉపయోగించుకుంటున్నారు.అధిక టోల్ ఛార్జీల నుండి ప్రజలకు ఉపశమనం కలిగించడానికి, ప్రయాణ సౌలభ్యాన్ని పెంచడానికి గతేడాది ఆగస్టు 15న వార్షిక పాస్‌ను ప్రవేశపెట్టింది. సొంత వినియోగానికి ఉపయోగించే కార్లు, జీపులు, వ్యాన్‌ల వంటి నాన్-కమర్షియల్ వాహనాలకు ఈ పాస్ వర్తిస్తుంది. పాస్ తీసుకున్న డేట్ నుంచి ఏడాది పాటు లేకుంటే 200 టోల్ ప్లాజాల వద్ద ప్రయాణం చేసే వరకు చెల్లుబాటు అవుతుంది.గడువు తీరిన తర్వాత మళ్లీ రెన్యువల్ చేసుకోవచ్చు. కస్టమర్లు రాజ్‌మార్గ్ యాత్ర యాప్ లేదా ఎన్‌హెచ్‌ఏఐ అధికారిక వెబ్‌సైట్ నుంచి ఈ తరహా పాస్‌ను కొనుగోలు చేయవచ్చు. డబ్బులు చెల్లించిన రెండు గంటల్లో వాహనాలపై ఫాస్టాగ్ పాస్ యాక్టివేట్ అవుతుంది. ఈ పాస్ కేవలం జాతీయ రహదారులపై దాదాపు 1,150 టోల్ ప్లాజాల వద్ద పని చేయనుంది. అయితే రాష్ట్రాల పరిధిలోని టోల్ గేట్ల వద్ద మాత్రం వర్తించదు. రోడ్డు రవాణా-రహదారుల మంత్రిత్వ శాఖ వద్ద డేటా ప్రకారం, ప్రస్తుతం 56 లక్షలకు పైగా జాతీయ రహదారి వినియోగదారులు వార్షిక పాస్‌ను ఉపయోగిస్తున్నారు. ఈ సంఖ్యను పరిగణనలోకి తీసుకుంటే జాతీయ రహదారి నెట్‌వర్క్‌లో నమోదు చేయబడిన మొత్తం లావాదేవీల్లో నాలుగో వంతు కంటే ఎక్కువ. దాదాపు 28 శాతం అన్నమాట. 2016లో ప్రారంభించినప్పటి నుండి 11.86 కోట్ల ఫాస్ట్‌ట్యాగ్‌లు జారీ చేయబడ్డాయి. దాదాపు 5.9 కోట్ల ఫాస్ట్‌ట్యాగ్‌లు దేశవ్యాప్తంగా యాక్టివ్‌గా ఉన్నాయి. నేషనల్ హైవేపై వసూలు చేసే ప్లాజాలో ఎలక్ట్రానిక్ టోల్ లావాదేవీల కోసం ఉపయోగించబడుతున్నాయి.

## దుబాయ్ ఎయిర్‌పోర్టు మూసివేత




న్యూఢిల్లీ : పశ్చిమాసియాలోని పలు దేశాలపై ఇరాన్ దాడులు పెంచుతోంది. సోమవారం తెల్లవారుజామున దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో డ్రోన్ల దాడులు జరిగినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. ఈ ఘటనలో ఓ డ్రోన్ ఇంధన ట్యాంక్‌ను ఢీకొట్టడం తో భారీగా మంటలు చెలరేగాయి. దీంతో విమానాశ్రయంలోని అన్ని విమానాలను తాత్కాలికంగా నిలిపివేసి , విమానాశ్రయాన్ని మూసివేసినట్లు దుబాయ్ సివిల్ ఏవియేషన్ అథారిటీ అధికారులు వెల్లడించారు. ప్రయాణికులు, ఎయిర్‌పోర్టు సిబ్బందికి సేఫ్టీ నోటీసు జారీ చేశారు. విమానాల స్టేటస్ తెలుసుకునేందుకు విమానయాన సంస్థలను సంప్రదించాలని ప్రయాణికులకు సూచించారు. పలు విమానాలను దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి అల్ మక్తూమ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి మళ్లించినట్లు ఎయిర్‌పోర్ట్ అధికారులు వెల్లడించారు. ఇంధన ట్యాంక్‌కు అంటుకున్న మంటలను ఆర్పేందుకు దుబాయ్ సివిల్ డిఫెన్స్ సిబ్బంది తీవ్రంగా శ్రమిస్తున్నారు. సమీపంలోని ప్రజలు ఇళ్లల్లోనే ఉండాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఇంధన ట్యాంక్‌పై దాడి నేపథ్యంలో ఈ ప్రాంతంలోని కీలకమైన ఇతర మౌలిక సదుపాయాల వద్ద భద్రత పెంచినట్లు అధికారులు వెల్లడించారు. ఇరాన్‌పై నిప్పుల వానవెనక్కివచ్చిన ఎమిరేట్స్ విమానం..సోమవారం తెల్లవారుజామున కొచ్చి నుంచి దుబాయ్ వెళ్లిన ఎమిరేట్స్ విమానం సోమవారం తిరిగి కొచ్చికి చేరుకున్నట్లు అధికారులు వెల్లడించారు. అది బయల్దేరిన కొద్దిసేపటి తర్వాత దుబాయ్ విమానాశ్రయం మూసివేసినట్లు సమాచారం అందడంతో విమానాన్ని వెనక్కి మళ్లించినట్లు తెలిపారు.

## తీరనున్న గ్యాస్ కష్టాలు

### భారత్‌కు చేరుకున్న ఎల్ పిజి నౌకలు! !




న్యూఢిల్లీ : దేశంలోని గ్యాస్ వినియోగదారులకు ఇదొ గుడ్ న్యూస్ చెప్పాలి. ఇరాన్- ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో భారత్‌లో నెలకొన్న గ్యాస్ కష్టాలు ఇక తీరనున్నాయి. అవును భారతదేశంలో నెలకొన్న ఎల్ పిజి కొరతను అధిగమించేందుకు ప్రభుత్వం చేపట్టిన ప్రయత్నాలు ఫలించాయి. యుద్ధం కారణంగా హోర్ముజ్ జలసంధిలోలో చిక్కుకుపోయిన శివాలిక్ అనే చమురు నౌక సురక్షితంగా భారతదేశానికి చేరుకుంది. ఈ నౌక ప్రస్తుతం గుజరాత్ రాష్ట్రంలోని ముంద్రా పోర్టుకు చేరుకున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. రేపు అనగా బుధవారం మరో నౌక కూడా ఈ పోర్టుకు చేరుకోనున్నట్లు తెలుసుస్తోంది.

### పశ్చిమాసియా గగనతలంలో

## ప్రళయకాల విమానం



న్యూఢిల్లీ : అమెరికా అమ్ముల పొదిలోని ఆ విమానం గాల్లోకి లేస్తే.. శత్రువుకు కంటిమీద కునుకు ఉండదు. అమెరికా ఎంత దెబ్బతిన్నా.. శత్రువుపై ప్రతిదాడి చేసేందుకు అవసరమైన న్యూక్లియర్ కోడ్స్‌ను జాగ్రత్తగా సముద్రగర్భంలోని అణు జలాంతర్గాములు.. ఖం డాంతర క్షిపణులు.. బాంబర్ విమానాలకు ఇది చేరుస్తుం ది. గాల్లో ఓ న్యూక్లియర్ కమాండ్ పోస్టులా పనిచేస్తుంది. సాధారణంగా ఈ విమానాలు అమెరికా దాటి బయటకు వెళ్లిన సందర్భాలు అరుదు. కానీ.. ఈసారి ఇరాన్ యుద్ధం వేళ పశ్చిమాసియా గగనతలంలో దీని కదలికలు కనిపిస్తున్నా యి.ఈవిమానమే నేవీ బోయింగ్ 'ఇ-6బి మెర్క్యూరి'..!

**గాల్లో అణు కమాండ్ సెంటర్..!** తీవ్ర సంక్షోభ సమయంలో దళాలకు అత్యవసర సమాచారం పంపించడానికి ఈ విమానాలు స్ట్రాటజిక్ కమాండ్ పోస్టుల పాత్రను పోషిస్తాయి. ఇవి నేషనల్ కమాండ్ అథారిటీ (అమెరికా అధ్యక్షుడు, రక్షణ మంత్రి దీనిలో సభ్యులు)కి అమెరికా స్ట్రాటజిక్ (అణ్వాయుధ), నాన్ స్ట్రాటజిక్ దళాలకు మధ్య అనుసంధానంగా వ్యవహరిస్తాయి. అమెరికా నౌకాదళానికి సంక్షోభ సమయంలో టేక్ ఛార్జ్ అండ్ మూవ్ ఔట్ (టాకామో) విధులను ఇవే నిర్వహిస్తాయి. ఇలాంటి విమానాలు అమెరికా వద్ద 16 ఉన్నాయి. ప్రస్తుతం అమెరికాలోని ఓక్లహోమాలోని టింకర్ ఎయిర్‌ఫోర్స్ బేస్‌లో ఐరన్‌మెన్, షాడోస్ స్క్వాడ్రన్లు వీటిని నిర్వహి స్తున్నాయి. సాధారణ బోయింగ్ 707 మోడల్ విమానాల్లో మార్పులు చేసి వీటిని సిద్ధం చేశారు. సాధారణంగా అత్యంత కీలకమైన వీఎల్‌ఎఫ్ సందేశాలను ప్రసారం చేసే గ్రౌండ్ స్టేషన్లు కూడా ఇందులో ఉన్నాయి. సాధారణంగా యుద్ధాలు మొదలైతే శత్రువుల తొలి లక్ష్యాల్లో గ్రౌండ్ స్టేషన్లు ఉంటాయి. ఈ నేపథ్యంలో ఇ-6బి మెర్క్యూరి విమానాలను వీఎల్‌ఎఫ్ సందేశాలు పంపే సేవల కోసం అమెరికా ఉపయోగించనుంది.

**అణు జలాంతర్గాములకు ఆదేశాలు.. :** టేక్ ఛార్జ్ అండ్ మూవ్ ఔట్ ఆపరేషన్ల వేళ ఇవి నేవల్ బాలిస్టిక్ మిస్సైల్ ఫోర్స్‌కు నేషనల్ కమాండ్ సెంటర్ ఆదేశాలను చేరవేయగలవు. సాధారణంగా న్యూక్లియర్ సబ్‌మెరైన్లు సముద్ర జలాల్లో అత్యంత రహస్యంగా సంచరిస్తాయి. వీటికి సందేశాల ను పంపేందుకు ఈ డూమ్స్‌డే విమానానికి ప్రత్యేకంగా 'వెరీ లో ఫ్రీక్వెన్సీ' (వీఎల్ఎఫ్) కమ్యూనికేషన్ యాంటెనా ఉంటుంది. దీని పొడవు సుమారు 5 మైళ్లు ఉండటం విశేషం. దీని ట్రాప్‌డోర్‌లో మరో చిన్న యాంటెనా కూడా ఉంటుంది. వీటినుంచి వెలువడే వీఎల్‌ఎఫ్ సంకేతాలు చాలా శక్తిమంతమైనవి. ఇవి సముద్రజలాల్లో 60 అడుగుల కింద వరకు చొచ్చుకెళ్లి జలాంతర్గాములతో సంభాషిస్తాయి.

**పొడవైన తోకతో.. ప్రత్యేక పద్ధతిలో..** ఇ-6బి మెర్క్యూరికి ఉన్న 5 మైళ్ల పొడవైన యాంటెనా గాల్లో ఉన్న సమయంలో విమానానికి సమాంతరంగా వస్తుంది. దీనిని సముద్రం వైపు నిలువుగా తీసుకురావడానికి ఈ విమానం 20,000 అడుగుల ఎత్తుకు చేరుకొని చాలా నెమ్మదిగా ఒక వైపు నకు ఒరిగి ప్రత్యేక విధానంలో ప్రయాణిస్తుంది. ఆ సమయంలో దాని 5 మైళ్ల యాంటెనా నిలువు గా సముద్రం పైకి వస్తుంది. అలా నీటి అడుగులో ఉన్న అణు జలాంతర్గాములకు సందే శాలను పంపిస్తుంది. ఈ ప్రక్రియ చాలా నిదానంగా జరుగుతుంది. ఒక్కోసారి దీనికి కొన్ని గం టల సమయం పట్టొచ్చు. ఇక అమెరికాలోని వివిధ ప్రదేశాల్లో మోహరించిన ఖండాంతర క్షిపణులను ఈ విమానాలు గాల్లో నుంచే రిమోట్ విధానంలో ప్రయోగించగలవు. దీంతోపాటు అణ్వస్త్రాలను మోసుకెళ్లే బాంబర్లతో సమన్వయం చేసుకొంటూ దాడులు చేయించగలవు. ఇరాన్ అణు కార్యక్రమమే లక్ష్యంగా చేపట్టిన ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ వేళ ఈ ఎగిరే అణు కమాండ్ సెంటర్ పశ్చిమాసియాలో కనిపించడం ఆందోళనకరంగా మారింది. అమెరికా నౌకాదళంలో అత్యంత శక్తిమంతమైన ఆయుధాలు మొత్తం ఇప్పుడు పశ్చిమాసియా పైనే గురిపెట్టి ఉన్నాయి. ఇరాన్ తన వద్దనున్న యురేనియంతో డర్టీబాంబ్ ప్రయోగం వంటి చర్యలకు పాల్పడితే యుద్ధం మరింత ముదరనుంది.

## ఒడిషాలోని ఓ ఆసుపత్రిలో భారీ అగ్నిప్రమాదం




ఒడిశాలోని కటక్ రాజదీ మెడికల్ కాలేజీ-హాస్పిటల్ లోని ట్రామా కేర్ ఐసీయూలో సోమవారం భారీ అగ్నిప్రమా దం చోటు చేసుకుంది. తెల్ల వారు జామున 2.30 గంటల సమయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. తొలుత చిన్నగా రేగిన మంటలు ఆ తర్వాత ఐసీయూని చుట్టుము ట్టాయి. ఈ ఘటనలో కనీసం 10 మంది రోగులు మరణించారు.మరో 11 మంది ఆసుపత్రి సిబ్బందికి కాలిన గాయాలు అయ్యాయి. వారిలో ఐదుగురు పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఘటనలో ఐసీయూలో తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న రోగులు ఉన్నారు. మంటలు రావడం అలర్టయిన ఆసుపత్రి సిబ్బంది వెంటనే అగ్నిమాపక సంబంధించి సమాచారం ఇచ్చారు. వెంటనే రంగంలోకి దిగిన సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. అప్పటికే 10 మంది ఈ లోకాన్ని విడిచిపెట్టేశారు. ఆసుపత్రి ఒడిశాలో ప్రభుత్వ నిర్వహణలో ఉంది. ఈ సంఘటన జరిగిన కొద్దిసేపటికి ఒడిశా ముఖ్య మంత్రి, ఆరోగ్య మంత్రి ముఖేష్ మహాలింగ్‌తో కలిసి ఆసు పత్రిని సందర్శించారు. అక్కడి పరిస్థితి అడిగి తెలుసు కున్నారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఇతర రోగులను సీఎంతో పాటు మంత్రులు పరామర్శించారు.ఘటనలో వార్డులో దాదాపు 30 మందికి పైగానే పేషెంట్లు ఉన్నట్లు తెలుస్తోంది. వారిలో 23 మంది రోగులను ఇత ర విభాగాలకు తరలించారు. గాయపడిన రోగులకు సరైన చికిత్స అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ. మరణించిన వారి కుటుం బాలకు రూ.25 లక్షల పరిహారం ప్రకటించారు. ఈ సంఘటనపై న్యాయ విచారణ ఆయన ఆదేశించారు. ఈ ఘటనకు బాధ్యులైనవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## 'కేంద్రం వైఫల్యం వల్లే గ్యాస్ కొరత'




న్యూఢిల్లీ : ఇరాన్ - ఇజ్రాయెల్, అమెరికా దేశాల మధ్య యుద్ధం కారణంగా పశ్చిమాసియా దేశాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇరాన్‌పై ఇజ్రా యెల్, అమెరికా చేస్తున్న యుద్ధం తాలూకూ తీవ్ర ప్రభావం ప్రపంచ దేశాలపై పడింది. చమురు, గ్యాస్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సామాన్యు లు సైతం గ్యాస్ కొరత కారణంగా తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి సమయంలో.. యుద్ధ పర్యవసానాల ముప్పును ఎదుర్కోవడానికి భారత్ ఎలా స్పం దించాలి?ఏయే చర్యలు తీసుకోవాలి? మన నాయకత్వం ఎలా వ్యవహరించాలి? అనే అంశాలపై పలువురు నిపుణులు పలు సూచనలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే.. ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు యోగేంద్ర యాదవ్.. 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' డైరెక్టర్ కోగంటి భానుప్రకాశ్‌కు ఇచ్చిన ముఖాముఖిలో పలు అంశాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు.

**విధ్వంసం తప్ప మరొకటి కాదు..** ప్రజల పేరు చెప్పి అమెరికా ఒక దేశం తర్వాత మరో దేశంపై దాడి చేస్తూ వస్తోందని, ప్రజల కోసమంటూ విధ్వంసం సృష్టిస్తోందని యోగేంద్ర యాదవ్ మండిపడ్డారు. ప్రపంచంలోని శక్తిమంతమైన వ్యక్తులను తమవైపు తిప్పుకుని, తాను చేసేది సరైనదేనని నమ్మించే ప్రయత్నం చేస్తోందని అన్నారు. అమెరికాది తప్పుడు అంచనా అయినా, సరైన అంచనా అయినా ఇది విధ్వంసం తప్ప మరొకటి కాదని స్పష్టం చేశారు. అమెరికా దాడితో ఇరాన్‌లో ముస్లింలు కష్టాలు పడుతున్నారని, ఇరాన్ ఎదురు దాడితో పశ్చిమాసియాలోని దేశాల్లో ముస్లింలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. దీనంతటికీ అమెరికానే బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. యుద్ధం కారణంగా మనదేశం ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర ప్రభుత్వం దాచేందుకు ప్రయత్నిస్తోందని యోగేంద్ర యాదవ్ విమర్శించారు. అంతా బాగానే ఉన్నట్టుగా ప్రజలను నమ్మించేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యం, ప్రధాని మోదీ బలహీనత వల్లే దేశంలో వంటగ్యాస్, ఎరువుల కొరత ఏర్పడిందని మండిపడ్డారు. క సార్వభౌమ దేశాధినేతను యుద్ధం పేరుతో అమెరికా హత్యచేసినా కనీసం ఖండించలేని స్థితిలో ప్రధాని మోదీ ఉన్నారని విమర్శించారు.

# ఎప్‌స్టీన్ వివాదంలో నా పేరు వాడుతారా?

### తప్పుడు సమాచారంతో నా వ్యక్తిగత జీవితానికి విఘాతం - కోర్టుకెక్కిన కేంద్రమంత్రి కుమార్తె!



న్యూఢిల్లీ తీ: జెఫ్రీ ఎప్‌స్టీన్ కేసులో గతంలో వెల్లడైన కోర్టు పత్రాల్లో ప్రపంచవ్యాప్తంగా ఉన్న పలువురు రాజకీయ ప్రముఖులు.. పారిశ్రామికవేత్తల పేర్లు బయటకు వచ్చాయి. దీనిని ఆసరాగా చేసుకుని కొందరు దుండగులు ఫోటోలను మార్ఫింగ్ చేయడం లేదా తప్పుడు పేర్లతో కూడిన జాబితాలను సృష్టించి సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. ఈ తప్పుడు సమాచారం వల్ల తన వ్యక్తిగత జీవితం, వృత్తిపరమైన గౌరవానికి విఘాతం కలుగుతోందని కేంద్ర మంత్రి కుమార్తె ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీ కుమార్తె తనపై ఆన్‌లైన్ వేదికల్లో జరుగుతున్న తప్పుడు ప్రచారానికి వ్యతిరేకంగా న్యాయపోరాటానికి దిగారు. తన పేరును ఈ వివాదంతో ముడిపెడుతూ కొందరు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారని ఆమె ఆరోపించారు.తన ప్రతిష్ఠకు భంగం కలిగించేలా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆమె ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఎప్‌స్టీన్ జాబితాలో తన పేరు ఉందంటూ జరుగుతున్న ప్రచారం పచ్చి అబద్ధమని.. దీని వెనుక తన తండ్రి రాజకీయ ప్రతిష్ఠను దెబ్బతీసే కుట్ర ఉండవచ్చని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలుస్తోంది.తన తండ్రి కేంద్ర మంత్రిగా ఉన్నందున కావాలనే తనను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులకు పాల్పడుతున్నారని ఆమె కోర్టుకు విన్నవించారు. గతంలో తన తండ్రి ఇండియన్ ఫారిన్ సర్వీస్ (×ఫ్‌ఎస్) అధికారిగా పనిచేసిన విషయాన్ని కూడా ఆమె ప్రస్తావించారు. తన పేరును ఈ వివాదంతో ముడిపెడుతూ వస్తున్న పోస్టులను తక్షణమే తొలగించాలని ఆమె కోరారు.ఈ అంశంపై బాధ్యులైన వ్యక్తులు, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. భవిష్యత్తులో ఇటువంటి తప్పుడు సమాచారాన్ని ప్రచురించకుండా లేదా షేర్ చేయకుండా వారిని నియంత్రించాలని అలాగే జరిగిన నష్టానికి పరిహారం చెల్లించేలా ఆదేశాలు ఇవ్వాలని ఆమె కోర్టును కోరారు.

# పశ్చిమాసియా ఉద్రిక్తతలు

### . 5,500కు పైగా విమానాలు రద్దు- రాజ్యసభలో వెల్లడించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు




న్యూఢిల్లీ : ఇజ్రాయెల్-అమెరికా, ఇరాన్‌ల మధ్య దాడులు, ప్రతిదాడులతో పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అగ్రరాజ్య స్థావరాలపై దాడుల పేరిట ఈ ప్రాంతంలోని దేశాలపై ఇరాన్ డ్రోన్లు, క్షిపణులను ప్రయోగి స్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో భారత్ నుంచి ఇప్పటవరకు 5,500కు పైగా విమానాలు రద్దయినట్లు పౌర విమానయానశాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు రాజ్యసభలో వెల్లడించారు. ఇందులో భారత విమానయాన సంస్థలకు చెందిన 4,335, విదేశీ సంస్థలకు చెందిన1,187 విమానాలు ఉన్నాయని తెలిపారు.

"పశ్చిమాసియాలో గగనతలం మూసివేతల కారణంగా ఈమేరకు విమాన సర్వీసులు రద్దయ్యాయి. ప్రస్తుత సంక్షోభ సమయంలో విమానయాన కార్యకలాపాల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం. పౌర విమానయానశాఖ, డీజీసీఏలు పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాయి. అవకాశం లభించినప్పుడల్లా విమానాలు నడుపుతున్నాం. ఇలా ఇప్పటివరకు దాదాపు 2.19 లక్షల మందిని చేరవేశాం. ఇప్పటికీ కొన్ని గగనతలాలు మూసిఉన్నాయి. అవి అందుబాటులోకి వచ్చి, సురక్షిత పరిస్థితులు ఏర్పడినప్పుడే విమానాల రాకపోకలు సాధారణ స్థితికి చేరుకోగలవు" అని ప్రశ్నోత్తరాల సమయంలో ఓ ప్రశ్నకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సమాధానం ఇచ్చారు.

గతేడాది డిసెంబరులో ఇండిగో విమానాలు పెద్దసంఖ్యలో రద్దయిన వ్యవహారంలో.. ప్రయాణికులకు ట్రావెల్ కూపన్ల రూపంలో రూ.163.92 కోట్ల మేర పరిహారం ఇప్పటికే అందినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా, ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ప్రయాణికులకు మరింత పరిహారం చెల్లించేలా విమానయాన సంస్థతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు వెల్లడించారు.

## హర్మ్యూజ్ రక్షణకు ట్రంప్ పిలుపు

### వస్తామంటూ చైనా షరతులు



వాషింగ్టన్ : ఇరాన్ యుద్ధం కారణంగా దెబ్బ తిన్న హర్మ్యూజ్‌ను సురక్షితంగా ఉంచేందుకు, ఇంధన రవాణాను క్రమబద్ధీకరించేందుకు ముందు కురావాలని ట్రంప్ పలు దేశాలను కోరారు. ఈ విషయంపై చైనా స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేసింది. హర్మ్యూజ్ రక్షణకు తాము ముందుకు రావాలంటే.. పశ్చిమాసియాలో సైనిక కార్యకలాపాలను వెంటనే నిలిపివేయాలని చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి లిన్ జియాన్ ఇరు వర్గాలకు సూచించారు. ఈ ఘర్షణల వల్ల అంతర్జాతీయ ఇంధన ప్రవాహం, ప్రాంతీయ శాంతి, ప్రపంచ స్థిరత్వం దెబ్బతిన్నాయన్నారు.

ఉద్రిక్తతలు మరింత పెరగకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని లిన్ జియాన్ అమెరికాకు సూచించారు. ప్రస్తుత ఘర్షణలు ఆగితేనే ప్రాంతీయ స్థిరత్వం సాధించగలమని పేర్కొన్నారు. ఈనెల చివర్లో ట్రంప్ బీజింగ్ పర్యటన గురించి అమెరికాతో చర్చలుజరుగుతున్నాయన్నారు. ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు మెరుగు పరుచుకోవడంలో ఈ పర్యటన కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఆదివారం ఎయిర్‌ఫోర్స్ వన్ విమానంలో మీడియాతో ట్రంప్ మాట్లాడుతూ.. హర్మ్యూజ్ ప్రాంతంలో చైనా ప్రయోజనాలే ఎక్కువని వ్యాఖ్యానించారు. ఆ జలసంధిని రక్షించేందుకు ముందుకురావాలని బీజింగ్‌కు పిలుపునిచ్చారు. ఆ దేశం ఇచ్చే సమాధానాన్ని బట్టి బీజింగ్ పర్యటనకు వెళ్లాలా, వాయిదా వేయాలా అనే విషయంపై నిర్ణయం తీసుకుంటానన్నారు.

## సమాచారం ఇవ్వకుండానే సరిహద్దు దాటొద్దు

### భారతీయులకు రాయబార కార్యాలయం కీలక సూచన



న్యూఢిల్లీః ఎంబసీకి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, ఇరాన్ సరిహద్దును దాటి వేరే దేశాల మీదుగా స్వదేశానికి చేరుకోవాలనుకునే భారతీయులకు టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయం కీలక సూచన చేసింది. తమకు ముందస్తుగా సమాచారం ఇవ్వకుండా లేదా తమతో సమన్వయం చేసుకోకుండా ఎట్టి పరిస్థితుల్లో సరిహద్దు దాటే ప్రయత్నం చేయవద్దని విజ్ఞప్తి చేసింది.

ఇరాన్‌లోని భారతీయులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని, అవసరమైన చోట సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపింది. ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సరిహద్దు దాటడం సరికాదని సూచించింది. రాయబార కార్యాలయం సహకారం లేకుండా సరిహద్దుల ద్వారా ఇరాన్‌ను దాటి వెళ్లేందుకు ప్రయత్నిస్తే రవాణా, ఇమ్మిగ్రేషన్ విషయంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని హితవు పలికింది.

ఒక్కసారి ఇరాన్‌ను దాటి మరో దేశం ద్వారా భారత్ చేరుకోవాలని ప్రయత్నించి, ఇతర దేశాల్లో చిక్కుకుపోతే సాయం చేయలేని పరిస్థితి ఏర్పడుతుందని తెలిపింది. ఇరాన్‌లోని భారతీయులంతా తమ సూచనలు తప్పనిసరిగా పాటించాలని కోరింది.

# చమురుపై ట్రంప్ కన్ను..

### ఖర్గ్ స్వాధీనానికి సన్నాహాలు



న్యూఢిల్లీ : యుద్ధం ప్రారంభమై, సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీని అంతమొందించి రెండు వారాలు దాటినా.. ఇరాన్‌లో పాలనాయంత్రాంగం మాత్రం కొనసాగుతోంది. దీంతో వెనెజువెలా మాదిరిగానే ఇక్కడి వనరులపై పెత్తనం చేయాలన్న ట్రంప్ ఆశ తీరలేదు. అందుకే.. ఇరాన్ ఆర్థిక వ్యవస్థకు ఆయువుపట్టు అయిన ఖర్గ్ ఐలాండ్ పై కన్నేసిన అమె రికా అధ్యక్షుడు.. ఇప్పుడు ఏకంగా దాన్ని ఆక్రమించాలని ప్రణాళికలు చేస్తున్నారు. ఇప్పటికే తమ దళాలు జరిపిన దాడుల్లో అక్కడ చాలా భాగం ధ్వంసమైందని, మరిన్ని దాడులు జరగొచ్చని ట్రంప్ వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు స్వాధీనం అవకాశాలను పరిశీలిస్తున్నారని అమెరికా అధికారులను ఉటంకిస్తూ యాక్సియోస్ కథనం పేర్కొంది. హర్మ్యూజ్‌లో అంతరాయాలు కొనసాగితే.. ఈ దిశగా ట్రంప్ సేనలు ముందుకువెళ్లనున్నాయని తెలుస్తోంది. అందుకోసం బలగాలు గ్రౌండ్ ఆపరేషన్‌కు దిగాల్సిఉంటుంది.

"ఖర్గ్ ద్వీపంలో గ్రౌండ్ ఆపరేషన్‌కు సంబంధించి అధ్యక్షుడు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. హర్మ్యూజ్‌ను తెరిచే ప్రయత్నాలు నిలిచిపోతే మాత్రం.. ఆ ఆలోచన మారొచ్చు" అని వైట్‌హౌస్ సీనియర్ అధికారి ఒకరు పేర్కొన్నారు. ఇరాన్ ఆర్థిక వ్యవస్థకు ఈ ద్వీపం కీలకం కావడంతో దాని స్వాధీనం గురించి ఆలోచిస్తున్నారని మరో అధికారి వెల్లడించారు. ఇరాన్‌లో అమెరికా భూతల దాడులకు సిద్ధమైతే.. ఇరాన్ ప్రతీకార దాడులకు దిగే అవకాశం ఉంది. గల్ఫ్ దేశాల్లోని చమురు పైప్‌లైన్లు ముఖ్యంగా సౌదీ అరేబియాలోని చమురు క్షేత్రాలను టార్గెట్ చేయొచ్చనే ఆందోళన వ్యక్తమవుతోంది.

**నాలుగు దశల్లో గ్రౌండ్ ఆపరేషన్..**

ఖర్గ్‌పై దాడుల్ని ట్రంప్ మద్దతుదారులు ప్రశంసిస్తున్నారు. తన చమురు హబ్‌పై నియంత్రణ కోల్పోతే.. ఇరాన్ నాశనం అవుతుందని యూఎస్ సెనేటర్ లిండ్సే గ్రాహమ్ వ్యాఖ్యలు చేశారు. ఖర్గ్‌ను నియంత్రించేవారు.. యుద్ధం స్వరూపాన్ని నియంత్రించగలరన్నారు. ఈ ఆపరేషన్ నాలుగు దశల్లో జరగొచ్చని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. తొలుత ద్వీపంలోని ఇరాన్ రాడార్లు, గగనతల రక్షణ వ్యవస్థలు, యాంటీ షిప్ క్షిపణుల బ్యాటరీలపై భారీగా దాడులు జరగొచ్చు. దానిద్వారా గ్రౌండ్ ఆపరేషన్ చేసే దళాలకు ప్రమాదం తగ్గుతుంది.

తర్వాత ఐలాండ్‌లో ఉత్తరభాగంలో ఉండే ఎయిర్‌స్ట్రిప్‌ను స్వాధీనం చేసుకోవడంపై దృష్టిపెడతాయి. ఆ ఎయిర్‌స్ట్రిప్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ నియంత్రణలో ఉంది. ఒకసారి దానిని స్వాధీనం చేసుకున్న తర్వాత యూఎస్ దళాలను సి-130 సూపర్ హెర్క్యులెస్, చినూక్ హెలికాప్టర్లతో తరలించే అవకాశం ఉంటుంది. ఆ తర్వాత చమురు నిల్వ క్షేత్రాల వంటి కీలకమైన మౌలిక సదుపాయాలను స్వాధీనం చేసుకునే దిశగా అవి కదులుతాయి.

తుది దశలో లాండింగ్ ప్లాట్‌ఫామ్ డాక్స్ (యాంఫీబియస్ ట్రాన్స్‌పోర్ట్ డాక్) (ఎల్‌పీడీ) నుంచి మరిన్ని దళాలను తరలిస్తారు. ఈ నౌకలతో సముద్రమార్గం ద్వారా బలగాలను యుద్ధ క్షేత్రానికి తీసుకువస్తుంటారు. అలాగే ఫాస్ట్ అటాక్ క్రాఫ్టులు ఇరాన్ దళాల నుంచి వచ్చే ముప్పును పసిగట్టి దాడి చేసేందుకు సమీప జలాల్లో గస్తీ తిరుగుతుంటాయి.

ఇరాన్ ఇంధన రంగానికి ఈ ఖర్గ్ ఐలాండ్ అత్యంత కీలకం. పర్షియన్ గల్ఫ్‌లో ఉన్న ఈ ద్వీపం నుంచే ప్రధానంగా ఆ దేశ చమురు ఎగుమతులు జరుగుతుంటాయి. అందుకే దీనిని ఇరాన్ ఆర్థిక కిరీటంగా అభివర్ణిస్తుంటారు. ఈ టర్మినల్‌లో ఒకేసారి 10 సూపర్ ట్యాంకర్లు లోడ్ చేసే అవకాశం ఉంటుంది. రోజుకు ఏడు మిలియన్ బ్యారెళ్ల మేర లోడింగ్ సామర్థ్యం కలిగిఉంది. ప్రస్తుతం ఇరాన్‌పై బాంబుల వర్షం కురుస్తున్నప్పటికీ.. ఈ ద్వీపంలో కార్యకలాపాలు సాధారణంగానే ఉన్నాయి. ఇరాన్ తీరానికి 25-30 కి.మీ దూరంలో ఉండే ఈ ఐలాండ్.. తన చమురు ఎగుమతుల్లో 90 శాతం ఇక్కడి నుంచే నిర్వహిస్తోంది. సహజ మంచినీరు కలిగిన అతి కొద్ది గల్ఫ్ ద్వీపాల్లో ఇది ఒకటి కావడం గమ నార్హం. దీంతో ఇక్కడ శతాబ్దాలుగా వాణిజ్య కార్యకలాపాలు జోరందుకున్నాయి. దేశ చమురు క్షేత్రాలకు, అంతర్జాతీయ మార్కెట్లకు మధ్య ప్రధానమైన లింక్‌గా మారిపోయింది. ఇప్పుడు అమెరికా దీనిని స్వాధీనం చేసుకుంటే.. అంతర్జాతీయ మార్కెట్లపై ప్రభావం ఎలా ఉంటుందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

## దీదీపై సువేందు పోటీ

### భాజపా అభ్యర్థుల తొలి జాబితా విడుదల



న్యూఢిల్లీ : పశ్చిమ బెంగాల్, కేరళ అసెంబ్లీ ఎన్నికల నగారా మోగిన మరుసటి రోజే భాజపా(దీజీపీ) తన అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేసింది. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్థానమైన భవానీపూర్ నుంచి రాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్ష నేత సువేందు అధికారిని బరిలోకి దింపింది. నందిగ్రామ్ నుంచి కూడా ఆయనే పోటీ చేయను న్నారు. కోల్‌కతా నడిబొడ్డున ఉన్న భవానీపూర్ నియోజకవర్గం 2011 నుంచి తృణమూల్ కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉంది.మరోవైపు, కేరళ అసెంబ్లీ ఎన్నికల కు కూడా భాజపా 47మంది అభ్యర్థు లతో తొలి జాబితా విడుదల చేసింది. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ నేమమ్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నారు. మరో కేంద్ర మాజీ మంత్రి వి.మురళీధరన్‌కు కూడా తొలి జాబితాలో చోటు దక్కింది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీపై పోటీ చేసి ఓడిపోయిన నవ్య హరిదాస్‌ను భాజపా అసెంబ్లీ ఎన్నికల బరిలో దింపింది. కేరళలో మొత్తం 140 అసెంబ్లీ సీట్లకు ఏప్రిల్ 9న ఎన్నికలు జరగనుండగా.. పశ్చిమ బెంగాల్‌లో రెండు విడతల్లో (ఏప్రిల్ 23న 152 స్థానాలకు, 29న 142 సీట్లకు) పోలింగ్ నిర్వహించనున్నారు.




## రైతుల త్యాగాల విలువ తెలియని జగన్

● అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహంపై వైఎస్సార్ కాంగ్రెస్ హేయ వ్యాఖ్యలు : మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజం



అమరావతి : అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు చేస్తున్న విమర్శలు అత్యంత దుర్మార్గమని రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు మండిపడ్డారు. కేవలం దోపిడీలు, లూటీలకు అలవాటుపడిన వైసీపీ నేతలకు దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాల విలువ ఎలా తెలుస్తుందని ప్రశ్నించారు. సోమవారం అమరావతిలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనపై, ఆయన వ్యక్తిత్వంపై నిమ్మల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ.. 'ద్రోహం, ఎవరికీ సాయం చేయకూడదనే బుద్ధి జగన్ డీఎన్ఏలోనే ఉంది. సొంత తల్లి, చెల్లిని కూడా మోసం చేసిన చరిత్ర ఆయనది. గత ఐదేళ్ల పాలనలో జగన్ ప్రభుత్వం సుమారు రూ.14 లక్షల కోట్ల అప్పులుచేసి, ఏపీ ఆర్థిక వ్యవస్థను కుప్ప కూల్చింది. రాష్ట్ర భవిష్యత్తును తాకట్టు పెట్టి అడ్డగోలుగా అప్పులు చేసింది. ఆ నిధులు ఎక్కడికి వెళ్లాయో జగన్ సమాధానం చెప్పాలి. పొట్టి శ్రీరాములు ఆంధ్రరాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేస్తే.. జగన్ అధికారం కోసం ఆస్తులను, వ్యవస్థను దోచుకున్నారు. త్యాగధనుల విగ్రహాలపై విమర్శలు చేయడం వారి దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ట. వైసీపీ హయాంలో జరిగిన ఆర్థిక అవకతవకలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, ప్రజల సొమ్మును రక్షిస్తాం' అని అన్నారు.

## 19వ తేదీలోపు అఫిడవిట్‌ను సమర్పించండి

మాజీ మంత్రి వివేకా హత్య కేసులో సీబీఐ కోర్టు కీలక ఆదేశం



హైదరాబాద్ : సోమవారం సీబీఐ ప్రత్యేక కోర్టులో మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసుపై విచారణ జరిగింది. ఈ సందర్భంగా కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను నిందితులకు అందజేశామని సీబీఐ అధికారులు కోర్టుకు తెలిపారు. ఇదే సమయంలో నిందితుల తరఫు లాయర్లకు కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. సీబీఐ నుంచి కేసు వివరాలు అందినట్లు అఫిడవిట్ ఫైల్ చేయాలని కోర్టు ఆదేశించింది.ఈ నెల 19వ తేదీ లోపు అఫిడవిట్‌ను సమర్పించాలని స్పష్టం చేసింది. కేసులో తదుపరి న్యాయ ప్రక్రియలు కొనసాగేందుకు అవసరమైన పత్రాలను సమయానికి దాఖలు చేయాలని కూడా కోర్టు సూచించింది. నిందితుల నుంచి అఫిడవిట్లు వచ్చిన అనంతరం తదుపరి దశలో విచారణ కొనసాగిస్తామని పేర్కొంది. తదుపరి విచారణను బుధవారానికి సీబీఐ కోర్టు వాయిదా వేసింది. దీంతో వివేకా హత్య కేసు విచారణలో మరిన్ని పరిణామాలు చోటుచేసుకునే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.మరోవైపు వివేక హత్య కేసుపై కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పలు వ్యాఖ్యలు చేశారు. 'వివేకా కేసులో సునీత పోరాటం న్యాయం కోసమేనా?. ఆమె ప్రతిసారి కోర్టుకు వెళ్తూ దర్యాప్తును అడ్డుకుంటున్నారు. మేము నిర్దోషులం అని నిరూపించుకుంటాం. సీబీఐ, కోర్టును విమర్శించేలా సునీత మాట్లాడారు. గుండెపోటు స్టోరీ పుట్టించిందే సునీతా రెడ్డి. వివేకా వేరే సంబంధాల గురించి దస్తగిరి చెప్పినా... ఆ కోణంలో దర్యాప్తు చేయడం లేదు' అని ఎంపీ అవినాష్ రెడ్డి అన్నాడు.

## లిక్కర్ కేసు విచారణ వేగవంతం

సిట్ కస్టడీలోకి ముప్పిడి అవినాష్ రెడ్డి



ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన మద్యం కుంభకోణం కేసులో విచారణ ప్రక్రియ కీలక దశకు చేరుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ముప్పిడి అవినాష్ రెడ్డిని లోతైన విచారణ నిమిత్తం ప్రత్యేక విచారణ బృందం తమ కస్టడీలోకి తీసుకుంది. ప్రస్తుతం గుంటూరు జిల్లా జైలులో రిమాండ్‌లో ఉన్న అవినాష్ రెడ్డిని, కోర్టు అనుమతితో అధికారులు విజయవాడలోని సిట్ కార్యాలయానికి తరలించారు. ఈ తరలింపు ప్రక్రియ భారీ భద్రత నడుమ జరిగింది.విజయవాడ చేరుకున్న వెంటనే, సిట్ అధికారులు అవినాష్ రెడ్డిపై ప్రశ్నల వర్షం కురిపించారు. మద్యం వ్యాపారంలో జరిగిన అక్రమాలు, నిధుల మళ్లింపు, ఈ వ్యవహారంలో తెర వెనుక ఉన్న ఇతర వ్యక్తుల పాత్రపై అధికారులు ఆరా తీస్తున్నట్లు సమాచారం. నిందితుడు ఇచ్చిన ప్రాథమిక వాంగ్మూలం ఆధారంగా కీలక ఆధారాలను సేకరించే పనిలో విచారణ బృందం నిమగ్నమైంది. అవినీతి మూలాలను వెలికితీసేందుకు ఈ విచారణ అత్యంత కీలకం కానుంది.కేసు తీవ్రతను దృష్ట్యా, కేవలం ఈ రోజుతోనే విచారణ ముగిసేలా కనిపించడం లేదు. రేపు, ఎల్లుండి (మరో రెండు రోజుల పాటు) కూడా అవినాష్ రెడ్డిని అధికారులు ప్రశ్నించే అవకాశం ఉంది. కస్టడీ గడువు ముగిసేలోపు వీలైనంత ఎక్కువ సమాచారాన్ని సేకరించి, కేసులో ఉన్న చిక్కుముడులను విప్పాలని సిట్ భావిస్తోంది. ముఖ్యంగా ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన పత్రాలను నిందితుడి ముందు ఉంచి విచారించనున్నట్లు తెలుస్తోంది.ఈ పరిణామాలతో మద్యం కేసు దర్యాప్తు ఒక్కసారిగా వేడెక్కింది. అవినాష్ రెడ్డి విచారణలో వెల్లడించే అంశాలు రాజకీయంగా, పరిపాలనాపరంగా ఎలాంటి సంచలనాలకు దారితీస్తాయోనన్న ఉత్కంఠ సర్వత్రా నెలకొంది. సిట్ సమర్పించే నివేదిక ఆధారంగా ఈ కేసులో మరికొంత మంది అరెస్టులు జరిగే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## హైకోర్టు ఉత్తర్వులను స్ఫూర్తితో అమలు చేశారా

ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ధర్మాసనం




అమరావతిః గ్రూప్ -1 ప్రధాన పరీక్షల్లో ఉద్యోగాలకు ఎంపికైన వారిని ఫోకల్ నుంచి నాన్ ఫోకల్ పోస్ట్‌లకు మార్చాలని తాము ఇచ్చిన ఉత్తర్వులపై హైకోర్టు ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. హైకోర్టు ఉత్తర్వులు సరైన స్ఫూర్తితో అమలు చేశారా లేదా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఆర్డీఓలు, డీఎస్పీలుగా పనిచేస్తున్న వారిని బదిలీ చేయాలని ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ, డీజీపీ మౌఖిక ఆదేశాలకు అనుగుణంగా డీఎస్పీలు పాత స్థానాల్లోనే కొనసాగుతున్నారని వచ్చిన కథనాల గురించి ప్రశ్నించింది (High Court orders implementation).పత్రికా కథనంలో ఉన్న వివరాలు నిజమేనా అని అడ్వకేట్ జనరల్‌ను హైకోర్టు ప్రశ్నించింది. ఉద్యోగులను నాన్ ఫోకల్ పోస్ట్‌లకు మార్చాలని హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సుప్రీంకోర్టు కూడా సమర్థించిందని ధర్మాసనం గుర్తు చేసింది. పత్రికా కథనం నిజమే అయితే హైకోర్టు, సుప్రీంకోర్టు ఉత్తర్వులను అగౌరవ పరిచేనట్లేనని వ్యాఖ్యానించింది. నివేదిక దాఖలు చేసేందుకు మరింత సమయం కోరుతూ సిట్ వేసిన పిటిషన్‌పై హైకోర్టు మండిపడింది. ఏ కారణాలతో సమయం కోరుతున్నారో చెప్పకుండా పొడిగింపు ఉత్తర్వులు ఎలా జారీ చేస్తామని ప్రశ్నించింది దర్యాప్తులో సిట్ పూర్తి బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని, ఇది చాలా దురదృష్టకరమని హైకోర్టు వ్యాఖ్యానించింది . హైకోర్టు ఆదేశాల మేరకు సీఎస్, సిట్ నడుచుకోవడం లేదని, ఈ నేపథ్యంలో సిట్ దర్యాప్తు సక్రమంగా సాగుతుందని ఎలా విశ్వసించగలమని హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు చేసింది. తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది.

# జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామాలకు తాగునీరు

● రూ. 8.69 కోట్ల కేటాయింపు ● 32.50 శాతం గ్రామస్థులకు కుళాయిలు ● ఇరవై సూత్రాల పథకం అమలు చైర్మన్ లంక దినకర్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జల్ జీవన్ మిషన్ 2.0 ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత త్రాగునీరు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం భారీ స్థాయిలో చర్యలు తీసుకుంటోందని ఇరవై సూత్రాల కార్యక్రమాల (వికసిత్ భారత్ -- స్వర్ణ ఆంధ్రప్రదేశ్) చైర్మన్ లంకా దినకర్ తెలిపారు. దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రజలకు దీర్ఘకాలిక త్రాగునీటి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు మొత్తం రూ.8.69 లక్షల కోట్ల వ్యయంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రతి కుటుంబానికి సురక్షిత త్రాగునీరు అందించి ఆరోగ్యవంతమైన వికసిత్ భారత్ నిర్మాణమే ఈ పథకం లక్ష్యమని పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసి రాష్ట్రాన్ని ఆరోగ్యవంతమైన స్వర్ణాంధ్రగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యంగా పెట్టుకున్నారని ఆయన తెలిపారు. గతంలో జరిగిన లోపాలను సరిదిద్దుతూ జల్ జీవన్ మిషన్ 2.0 ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో దీర్ఘకాలిక నీటి వనరులు, నిల్వలు, శుద్ధి వ్యవస్థలు మరియు పైప్‌లైన్ మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి 2028 డిసెంబర్ నాటికి ప్రతి గ్రామీణ కుటుంబానికి సురక్షిత త్రాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని చెప్పారు.రాష్ట్రంలో సుమారు 96 లక్షల గ్రామీణ కుటుంబాలకు 100 శాతం సురక్షిత త్రాగునీరు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. ఇప్పటికే పశ్చిమ ప్రకాశం -- మార్కాపురం ప్రాంతం మరియు తూర్పు గోదావరి జిల్లాల్లో దీర్ఘకాలిక నీటి వనరులను ఆధారంగా చేసుకుని పనులు ప్రారంభించబడినట్లు చెప్పారు.2019లో జల్ జీవన్ మిషన్ ప్రారంభమైనప్పుడు దేశవ్యాప్తంగా సుమారు 19.44 కోట్ల గ్రామీణ గృహాల్లో కేవలం 16.75% గృహాలకు మాత్రమే కుళాయి ద్వారా త్రాగునీరు అందుబాటులో ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం సుమారు 32.5% గృహాలకు కనెక్షన్లు ఉండటం దేశ సగటుతో పోలిస్తే దాదాపు రెండింతలు ఎక్కువగా ఉందని వివరించారు.అయితే 2019--2024 మధ్య గత ప్రభుత్వ పాలనలో ఈ పథకం అమలులో తీవ్ర నిర్లక్ష్యం చోటుచేసుకుందని ఆయన విమర్శించారు. దేశవ్యాప్తంగా జల్ జీవన్ మిషన్ వేగంగా పురోగతి సాధించినప్పటికీ ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ప్రగతి చాలా మందగించిందన్నారు. 2022 డిసెంబర్ నాటికి దేశవ్యాప్తంగా 61.15% గ్రామీణ గృహాలకు కుళాయి కనెక్షన్లు అందగా, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం అది కేవలం 34.66% వరకు మాత్రమే చేరిందని పేర్కొన్నారు.కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ డాష్‌బోర్డు ప్రకారం రాష్ట్రంలో పూర్తి కావాల్సిన 18,578 గ్రామాల్లో కేవలం 3,544 గ్రామాల్లో మాత్రమే పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఇంకా 9,357 గ్రామాల్లో పనులు కొనసాగుతుండగా, 5,677 గ్రామాల్లో పనులు అసలు ప్రారంభం కాలేదని వివరించారు. ఈ పరిస్థితుల్లోనూ 26 వేల కోట్ల అంచనా వ్యయంలో కేవలం రెండు వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసి 70% పనులు పూర్తయ్యాయని గత ప్రభుత్వం చూపిన లెక్కలు వాస్తవాలకు విరుద్ధమని అన్నారు.2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జల్ జీవన్ మిషన్ అమలులో జరిగిన లోపాలను గుర్తించి సవరించే చర్యలు ప్రారంభించిందని చెప్పారు. ప్రాజెక్టు కాలవ్యవధిని 2028 డిసెంబర్ వరకు పొడిగించి అవసరమైన నిధుల కోసం కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపినట్లు తెలిపారు. ఇటీవల కేంద్ర కేబినెట్ కూడా జల్ జీవన్ మిషన్ 2.0కి ఆమోదం తెలిపి మొత్తం వ్యయాన్ని రూ.8.69 లక్షల కోట్లకు పెంచిందని, ఇందులో కేంద్ర ప్రభుత్వం రూ.3.59 లక్షల కోట్ల సహాయం అందించనుందని చెప్పారు.ఈ నిర్ణయం వల్ల ఆంధ్రప్రదేశ్‌లో దీర్ఘకాలిక నీటి వనరులను గుర్తించి వాటి ఆధారంగా గ్రామాలకు నీటి సరఫరా వ్యవస్థలు, నిల్వ కేంద్రాలు, శుద్ధి కేంద్రాలు, నాణ్యమైన పైప్‌లైన్ మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసేందుకు అవకాశం లభిస్తుందని అన్నారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వ సమన్వయంతో రాష్ట్రంలో జల్ జీవన్ మిషన్ 2.0 సమర్థవంతంగా అమలు అవుతుందని తెలిపారు.జల్ జీవన్ మిషన్ అమలుతో దేశవ్యాప్తంగా మహిళల జీవితాల్లో పెద్ద మార్పు వచ్చిందని ఆయన చెప్పారు. ఎస్‌బీఐ పరిశోధన ప్రకారం సుమారు 9 కోట్ల మహిళలు దూర ప్రాంతాల నుంచి నీరు తెచ్చే శ్రమ నుంచి విముక్తి పొందారని తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం రోజుకు సుమారు 5.5 కోట్ల గంటల సమయం ఆదా అవుతుండటంతో పాటు డయేరియా కారణంగా జరిగే లక్షలాది మరణాలను నివారించగలిగామని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి మౌలిక సదుపాయాలు మెరుగుపడటం వల్ల ఆరోగ్యం, పరిశుభ్రత, మహిళల గౌరవం, పిల్లల విద్య మరియు గ్రామీణ జీవనోపాధి అవకాశాలు కూడా గణనీయంగా మెరుగుపడతాయని ఆయన తెలిపారు. జల్ జీవన్ మిషన్ 2.0 ద్వారా సమగ్ర ప్రభుత్వ విధానంతో గ్రామీణ నీటి సరఫరా వ్యవస్థను స్థిరంగా మరియు దీర్ఘకాలికంగా నిర్వహించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.



# గుండెపోటు కథ సునీత సృష్టే..

వివేకా కేసులో అవినాశ్ రెడ్డి సంచలన ఆరోపణలు

అమరావతిః మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి, వివేకా కుమార్తె డాక్టర్ సునీతా రెడ్డిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. చంద్రబాబుపై వస్తున్న వ్యతిరేకత నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే సునీత ప్రెస్ మీట్లు పెడుతున్నారని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. ఈ కేసులో అసలు విచారించాల్సిన కీలక అంశాలను పక్కనపెట్టి, కేవలం రాజకీయ లబ్ధి కోసమే విచారణను తప్పుదోవ పట్టిస్తున్నారని దుయ్యబట్టారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఈ కేసుకు సంబంధించి అనేక కీలక విషయాలను, తన వాదనలను ప్రజల ముందుంచారు.వివేకా హత్య జరిగిన తర్వాత 'గుండెపోటు' అనే కథనాన్ని తెరపైకి తెచ్చిందే సునీత, ఆమె భర్త నర్రెడ్డి రాజశేఖర్ రెడ్డి, బాబాయ్ నర్రెడ్డి శివప్రకాశ్ రెడ్డి అని అవినాశ్ రెడ్డి ఆరోపించారు. 2019 మార్చి 16న సిట్ అధికారులకు ఇచ్చిన వాంగ్మూలంలో సునీత స్వయంగా గుండెపోటు అనే అనుమానాన్ని వ్యక్తం చేశారని గుర్తుచేశారు. తన తండ్రికి గతంలో స్టెంట్ వేశారని, ఆ కారణంగానే గుండెపోటుతో బాత్రూంలో పడి మరణించి ఉండొచ్చని ఆమె చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు. దీనికి బలం చేకూరుస్తూ, బీజేపీ నేత ఆదినారాయణ రెడ్డికి కూడా శివప్రకాశ్ రెడ్డి ఫోన్ చేసి వివేకా గుండెపోటుతో చనిపోయారని చెప్పిన వీడియోను అవినాశ్ ప్రదర్శించారు. తానే గుండెపోటు కథ అల్లి, ఇప్పుడు ఆ నెపాన్ని తమపైకి నెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.హత్య జరిగిన ప్రదేశంలో దొరికిన లేఖ అత్యంత కీలకమైన సాక్ష్యమని, ఆ విషయం తెలిసినా సునీత, ఆమె భర్త పోలీసులకు సమాచారం ఇవ్వలేదని అవినాశ్ ఆరోపించారు. పీఏ కృష్ణారెడ్డి ద్వారా లేఖ ఫొటోలు, డెడ్ బాడీ ఫొటోలు చూసినా, అది హత్య అని స్పష్టంగా తెలుస్తున్నా విషయాన్ని దాచిపెట్టడం సాక్ష్యాలను తారుమారు చేయడమేనని అన్నారు. 2020 జులై 28న సీబీఐకి ఇచ్చిన వాంగ్మూలంలో లేఖ గురించి తనకు తెలుసని అంగీకరించిన సునీత, సరిగ్గా నెల రోజుల తర్వాత ఆగస్టు 27న ఇచ్చిన మరో స్టేట్‌మెంట్‌లో తనకు ఏమీ గుర్తులేదని చెప్పడం విచారణను పక్కదారి పట్టించడమేనని విమర్శించారు. ఒకసారి ఇచ్చిన వాంగ్మూలాన్ని కప్పిపుచ్చుకోవడానికి సీబీఐ మరో వాంగ్మూలం తీసుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.ఈ కేసులో ఎన్నో కీలకమైన అంశాలు ఉన్నప్పటికీ, వాటిపై సునీత ఎందుకు తదుపరి విచారణ కోరడం లేదని అవినాశ్ నిలదీశారు."నిందితుడు దస్తగిరి తన వాంగ్మూలంలో, హత్యకు ముందు వివేకాను డాక్యుమెంట్ల కోసం తీవ్రంగా కొట్టామని, వాటిని తీసుకున్నాకే చంపామని చెప్పాడు. ఆ కీలకమైన డాక్యుమెంట్లు ఏవి? వాటిని రికవరీ చేయాలని సునీత ఎందుకు అడగడం లేదు?వివేకా రెండో భార్య షమీం, ఆమె కుమారుడు షహన్‌షాకు ఆస్తులు చెందకుండా ఉండేందుకు ఈ హత్య జరిగి ఉండవచ్చన్న కోణంలో ఎందుకు విచారణ జరపడం లేదు? వివేకా తన ఆస్తులను వారికి ఇవ్వాలనుకున్న విషయం విచారణలో స్పష్టమైంది. దీనివల్ల నష్టపోయేది ఎవరు? ఆ దిశగా దర్యాప్తు జరపాలని ఎందుకు కోరడం లేదు?దస్తగిరి తన స్టేట్‌మెంట్‌లో వివేకాకు ఉన్న అక్రమ సంబంధాల గురించి ప్రస్తావించాడు. ఆ నేపథ్యంలో కూడా హత్య జరిగి ఉండొచ్చు కదా? ఆ కోణంలో విచారణ జరపాలని ఎందుకు అడగడం లేదు?హత్య జరిగిన రోజు రాత్రి వివేకా ఇంటి వద్ద ఉండే అటెండర్ పండింటి రాజశేఖర్‌ను, సునీత తల్లి సౌభాగ్యమ్మ, భర్త రాజశేఖర్ రెడ్డి బలవంతంగా కానిపాకం పంపించారు. ప్రతిరోజూ ఉండే అటెండర్‌ను ఆ ఒక్కరోజే ఎందుకు పంపించాల్సి వచ్చింది? ఇది అనుమానాస్పదం కాదా?" అని అవినాశ్ ప్రశ్నించారు.హత్యలో తానే ఉన్నానని అంగీకరించిన అప్రూవర్ దస్తగిరి బెయిల్‌ను రద్దు చేయాలని తాము కోర్టుకు వెళితే, సునీత వెంటనే ఇంప్లీడ్ పిటిషన్ వేసి, లూథ్రా వంటి సీనియర్ న్యాయవాదిని పెట్టి మరీ దస్తగిరి బెయిల్‌ను ఎందుకు కాపాడుతున్నారని అవినాశ్ ప్రశ్నించారు. ఇది వారి మధ్య ఉన్న కుమ్మక్కును బయటపెడుతోందన్నారు.

ఢిల్లీలోని ఓ తెలుగు పెద్దమనిషి అండతో సీబీఐ డైరెక్టర్‌ను నియమించుకుని, చంద్రబాబుతో కలిసి సునీత ఈ కేసు విచారణను పూర్తిగా తమకు అనుకూలంగా మార్చుకున్నారని అవినాశ్ ఆరోపించారు. తాము చెప్పినట్టు వాంగ్మూలం ఇవ్వని సాక్షులను సీబీఐ విచారించలేదని, కేవలం ట్యూటర్ చేసిన సాక్షులతోనే స్టేట్‌మెంట్లు రికార్డు చేయించిందన్నారు. హిమకుంట్ల గ్రామానికి చెందిన ఒక వ్యక్తిని, "అవినాశ్ రెడ్డి గుండెపోటు అని చెప్పాడని నువ్వు చెప్పాలి" అని సునీత, ఆమె భర్త ఒత్తిడి చేశారని, కానీ ఆ వ్యక్తి అబద్ధం చెప్పడానికి నిరాకరించారని వివరించారు.రాబోయే ఎన్నికల వరకు ఈ కేసును రాజకీయంగా వాడుకోవాలనేది చంద్రబాబు, సునీతల ఉమ్మడి లక్ష్యమని అవినాశ్ రెడ్డి ఆరోపించారు. కేసు విచారణలో అనవసర పిటిషన్లు వేస్తూ ట్రయల్‌ను ఆలస్యం చేస్తున్నారని మండిపడ్డారు. దేవుడి దయ, చట్టం ముందు తాను నిర్దోషిగా నిరూపించుకుంటానని, నిజం ఏదో ఒక రోజు తప్పకుండా బయటకు వస్తుందని పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు.

విజయసాయిరెడ్డి 2.0 యాక్టివేట్..

# ఫ్యాన్ పార్టీకి స్ప్రే ఎప్పుడు?



విజయవాడ: మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ప్రస్తుతం చేస్తున్నారు? వ్యవసాయంలో బిగా అయ్యారా? మిరపచెట్లకు పట్టిన చెదలను తొలగించేందుకు ఆయన స్ప్రే చేసే పనిలో నిమగ్నమయ్యారా? మరి ఆయన ఏ పార్టీలో చేరుతున్నారు? లేకుంటే పాత పార్టీలో చెదలు తొలగించిన తర్వాత రంగంలోకి దిగాలని భావిస్తున్నారా? ఇవే ప్రశ్నలు రైజ్ అవుతున్నాయి.

**విజయసాయిరెడ్డి 2.0 యాక్టివేట్**

రాజకీయాలకు గుడ్ బై చెప్పేసిన మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి వ్యవసాయంలో బిజీ అయ్యారు. ఒకప్పుడు విమానాల్లో తిరిగే ఆయన, ప్రస్తుతం వ్యవ'సాయం'లో బిజీగా అయ్యారు. నెల్లూరు జిల్లా శంకరాపురంలో తన సొంత వ్యవసాయ క్షేత్రంలో సామాన్య రైతులా మారిపోయారు. సేంద్రియ వ్యవసాయం చేస్తూ రైతుగా మారిపోయి అందరినీ ఆశ్చర్య పరిచారు.సేంద్రియ వ్యవసాయంలో భాగంగా అగ్నాస్త్రం మిరపచెట్లకు స్ప్రే చేస్తున్న దృశ్యాలను ఆయన ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. అగ్నాస్త్రం తయారీకి గోవు మూత్రం, నూరిన వేపాకులు, వెల్లుల్లి, మిరపకాయలు, పొగాకు ప్లాస్టిక్ డ్రమ్ములో వేసి బాగా కలియబెట్టారు. వాటిని మరగపెట్టి 24 గంటలపాటు నిల్వవుంచి వడపోసి ఆ తర్వాత చెదలు పట్టకుండా చెట్లకు స్ప్రే చేస్తున్నట్లు రాసుకొచ్చారు.

**వ్యవసాయ క్షేత్రంలో మిరప చెట్లకు చెదలు తొలగింపు**

ట్రెండ్‌కు తగ్గట్టుగా మారిపోయిన విజయసాయిరెడ్డి, పార్టీలోకి ఎప్పుడు రీఎంట్రీ అన్నది ప్రత్యర్థులు, సహచరుల నుంచి ప్రశ్నలు రైజ్ అవుతున్నాయి. పాత పార్టీలోకి మళ్లీ వెళ్తారా? లేకుంటే కషాయం వైపు చూస్తున్నారా? ఈ తరహా ప్రశ్నలు రైజ్ చేస్తున్నారు. వ్యవహారం మాదిరిగా పార్టీకి పట్టిన చెదలను ఎప్పుడు తొలగిస్తారంటూ ఎక్స్ వేదికగా ఆయన మద్దతుదారులు అడుగుతున్నారు.కొద్దిరోజుల కిందట మీడియా ముందుకొచ్చిన విజయసాయిరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఓవైపు అధికార పార్టీపై విమర్శలు గుప్పిస్తూనే.. మరోవైపు ఫ్యాన్‌కి పట్టిన చెదలు తొలగించాలన్నారు. లేకుంటే ఆ పార్టీ కష్టమని తేల్చేశారు. ఆ విధంగా చేయకుంటే ఆ పార్టీ అధికారంలోకి రావడం కష్టమని చెప్పకనే చెప్పేశారు.అదే సమయంలో వైసీపీ అధినేతను ఏ మాత్రం విమర్శలు చేయలేదు. కానీ పార్టీ మార్పుకు, అధికారంలోకి రావడానికి మాత్రం తన వంతు సలహాలు ఇచ్చారు. మిరప చెట్లకు చెదలు తొలగించిన మాదిరిగా ఫ్యాన్స్‌కు ఎప్పుడు చేస్తారంటూ ప్రశ్నలు రైజ్ అవుతున్నాయి. మరి సాయిరెడ్డి మనసులో ఏముందో ఎవరికి ఎరుక.



# ఎల్పీజీ వాడకానికి ప్రత్యామ్నాయంగా పీఎన్జీ..

● కనెక్షన్ తీసుకునే వారికి ఆఫర్లు ● ఎల్పీజీ వినియోగం తగ్గించాలన్న ఏపీ సీఎం చంద్రబాబు
● గ్యాస్ వినియోగదారులకు డిస్కౌంట్లు.. మార్చి 31 వరకే అవకాశం..

అమరావతిః ప్రస్తుతం వంటగ్యాస్ ధరలు పెరగడం.. సరఫరాలో ఒత్తిడి నెలకొన్న నేపథ్యంలో.. ప్రజలను పైపుల ద్వారా అందే గ్యాస్ (పిఎన్ జి) వైపు ఆకర్షించేందుకు గ్యాస్ కంపెనీలు భారీ ఆఫర్లను ప్రకటిస్తున్నాయి. సిలిండర్ల కోసం నిరీక్షించే అవసరం లేని, సురక్షితమైన.. నిరంతరాయంగా అందే పిఎన్ జి సేవలను ప్రోత్సహించేందుకు ఈ సంస్థలు పలు రాయితీలను అందిస్తున్నాయి.

**గ్యాస్ సంస్థల ప్రత్యేక ఆఫర్లు ఇవే..**

మార్చి 31వ తేదీలోపు కొత్తగా పిఎన్ జి కనెక్షన్ కోసం రిజిస్ట్రేషన్ చేసుకునే గృహ వినియోగదారులకు గెయిల్ (ఈూఖూ), ఇంద్రప్రస్థ గ్యాస్ సంస్థలు దాదాపు రూ.500 విలువైన ఉచిత గ్యాస్‌ను బహుమతిగా అందించనున్నాయి.మహానగర్ గ్యాస్ సంస్థ గృహ వినియోగదారులకు శుభవార్త చెప్పింది. ప్రస్తుతం వసూలు చేస్తున్న రూ500 రిజిస్ట్రేషన్ ఫీజును ఈ ఆఫర్ కాలంలో పూర్తిగా తొలగిస్తున్నట్లు ప్రకటించింది. రెస్టారెంట్లు, హోటళ్లు వంటి వాణిజ్య అవసరాల కోసం కమర్షియల్ కనెక్షన్లు తీసుకునే వారికి భారీ ఊరట లభించనుంది. మహానగర్ గ్యాస్ సంస్థ రూ.1 లక్ష నుంచి రూ.5 లక్షల వరకు ఉండే సెక్యూరిటీ డిపాజిట్‌ను పూర్తిగా రద్దు చేసింది. దీనికి తోడు, బిపిసిఎల్ కూడా కమర్షియల్ కనెక్షన్లపై 'జీరో డిపాజిట్' పథకాన్ని అమలు చేస్తోంది.ఈ కనెక్షన్ల ద్వారా సిలిండర్ అయిపోతుందని భయపడాల్సిన అవసరం లేదు. పైపులైన్ ద్వారా 24/7 గ్యాస్ అందుబాటులో ఉంటుంది. సిలిండర్ల నిల్వతో ఉండే ప్రమాదాలు (లీకేజీలు)పిఎన్ జిలో చాలా తక్కువ. ఆధునిక స్మార్ట్ మీటర్ల ద్వారా గ్యాస్ వినియోగాన్ని ఎప్పటికప్పుడు మనం ట్రాక్ చేయవచ్చు. క్రమపద్ధతిలో గ్యాస్ వాడకం జరగడం వల్ల అనవసర వృధా తగ్గుతుంది. అంతే కాకుండా.. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ ప్రయోజనాలు కూడా పిఎన్ జి వినియోగదారులకు వర్తిస్తాయి. ఈ ఆఫర్లు అన్నీ మార్చి 31వ తేదీ వరకు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. మీరు నివసిస్తున్న ప్రాంతంలో పిఎన్ జి పైపులైన్ సౌకర్యం ఉందో లేదో సంబంధిత గ్యాస్ సంస్థ వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవచ్చు. ఆసక్తి గలవారు వెంటనే దగ్గరలోని గ్యాస్ డీలర్ కార్యాలయాన్ని లేదా సంబంధిత కంపెనీ వెబ్‌సైట్‌ను సంప్రదించి.. మార్చి 31లోపు మీ అప్లికేషన్‌ను సమర్పించడం మంచిది. ఈ ఆఫర్లు సంస్థల నిబంధనలకు లోబడి ఉంటాయి కాబట్టి.. దరఖాస్తు చేసేటప్పుడు పూర్తి వివరాలను అడిగి తెలుసుకోండి.ఇదిలా ఉండగా.. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు గ్యాస్ సిలిండర్లు బ్లాక్ మార్కెట్‌కు పోకుండా చూడాలని కంపెనీల అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి, స్కూల్స్, ఆలయాలకు గ్యాస్ సరఫరా ఆగకుండా చూడాలన్నారు. ముఖ్యంగా ఎల్పీజీకి బదులుగా ఇండక్షన్ స్టవ్, పైప్డ్ గ్యాస్ వినియోగించేలా చేయాలన్నారు. ఎల్పీజీ వాడకాన్ని తగ్గించేలా హోటల్స్ యజమానులతో చర్చించాలని అధికారులను సూచించారు.

# కోర్టులో లొంగిపోయిన సిద్ధార్థరెడ్డి

సినీనటి ప్రత్యూష మృతి కేసులో కోర్టు ఆదేశాలు

హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన సినీనటి ప్రత్యూష మృతి కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో దోషిగా తేలిన సిద్ధార్థరెడ్డి సుప్రీం కోర్టు తీర్పు మేరకు అమెరికా నుంచి వచ్చి నాంపల్లి కోర్టులో లొంగిపోయాడు. 2002 ఫిబ్రవరి 24న సినీనటి ప్రత్యూష మృతి చెందింది. కూల్‌డ్రింక్‌లో పురుగుల మందు కలుపుకొని సిద్ధార్థరెడ్డి, ప్రత్యూష తాగారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రత్యూష మృతి చెందగా.. అతడు కోలుకున్నాడు. ప్రత్యూషది ఆత్మహత్య కాదు.. హత్య అంటూ ఆమె తల్లి న్యాయపోరాటం చేశారు. ఆమె ఆత్మహత్య చేసుకునేలా సిద్ధార్థరెడ్డి ప్రేరేపించారని ట్రయల్ కోర్టు గతంలో తీర్పునిచ్చింది. ఐదేళ్ల జైలు శిక్ష విధించింది. ఈ శిక్షను హైకోర్టు రెండేళ్లకు తగ్గించింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ.. సిద్ధార్థరెడ్డి సుప్రీం కోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు తీర్పును సమర్థిస్తూ.. ఇటీవల పిటిషన్‌ను కొట్టేసింది. నాలుగు వారాల్లోగా సిద్ధార్థరెడ్డి లొంగిపోవాలని ఆదేశించింది. ఈ మేరకు అమెరికాలో ఉన్న అతడు తిరిగి వచ్చి.. నాంపల్లి కోర్టులో లొంగిపోయాడు.



ఇదీ నేపథ్యం ప్రత్యూష, సిద్ధార్థరెడ్డి హైదరాబాద్ ఎస్ఆర్‌నగర్‌లోని ఓ కాలేజీలో ఇంటర్ చదువుతున్నప్పుడు ప్రేమలో పడ్డారు. ఇంటర్ పూర్తయిన తర్వాత సిద్ధార్థరెడ్డి ఇంజినీరింగ్‌కు వెళ్లగా, ప్రత్యూష సినిమాల్లోకి వెళ్లారు. ఇద్దరి వివాహానికి ప్రత్యూష తల్లి మొదట వ్యతిరేకించినా తర్వాత అంగీకరించారు. సిద్ధార్థరెడ్డి తల్లి మాత్రం ఆ అమ్మాయిని పెళ్లిచేసుకుంటే ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరించడం వారి వివాహానికి అడ్డంకిగా మారింది. ఆ విషయాన్ని సిద్ధార్థరెడ్డి 2002 ఫిబ్రవరి 23న ఫోన్‌ద్వారా ప్రత్యూషకు చెప్పాడు. సాయంత్రం 5 గంటల సమయంలో పంజాగుట్టలో బ్యూటీపార్లర్‌లో ఉన్న ప్రత్యూషను వెంటబెట్టుకొని కారులో బయటికి వెళ్లాడు. రాత్రి 7.30-8 గంటల మధ్యలో ఇద్దరూ ప్రాణాపాయస్థితిలో బంజారాహిల్స్‌లోని కేర్ ఆసుపత్రికి వచ్చి చేరారు. ప్రత్యూష 24వ తేదీన కన్నుమూశారు. సిద్ధార్థరెడ్డి మార్చి 9న డిశ్చార్జి అయ్యాడు.

# జగన్‌రెడ్డిని సీమ నుంచి వెలివేయాలి

ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు

అనంతపురం: మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డిని రాయలసీమ నుంచి వెలివేయాలని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం నియోజకవర్గానికి జల్ జీవన్ మిషన్ కింద తాగునీటి పథకాన్ని అమలు చేయాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకున్నందుకు కృతజ్ఞతగా.. ఆదివారం డి. హీరేహాళ్ మండల కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కాలవ మాట్లాడుతూ.. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించాలన్న లక్ష్యంతో జల్‌జీవన్ మిషన్ పథకాన్ని రాయదుర్గం నియోజకవర్గానికి వర్తింపజేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వెనకబడిన రాయలసీమ(ఋఖుశ్రీఖంవవఋఖు) ప్రాంతానికి ఈ పథకానికి 2019లోనే అప్పటి టీడీపీ ప్రభుత్వం అనుమతులు ఇచ్చి శంకుస్థాపన చేసిందన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని కొనసాగించకుండా సీమ ప్రజలకు ద్రోహం చేసిందని విమర్శించారు.



ఇంతటి ద్రోహానికి పాల్పడ్డ నయవంచకుడు జగన్‌రెడ్డిని భవిష్యత్తులో అధికారం దరిదాపుల్లోకి రాకుండా చూడాల్సిన బాధ్యత సీమ ప్రజలపై ఉందని అన్నారు. గ్రామీణుల జీవితాలతో చెలగాటమాడిన జగన్‌ను రాయలసీమ నుంచి వెలివేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ హనుమంతరెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరక్టర్ నాగల్లీ రాజు, ఎంపీడీఓ దాసనాయక్, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ ధనంజయ, నాయకులు మోహన్‌రెడ్డి, మల్లికార్జున, గంగాధర్, శ్రీరాములు, రామకృష్ణ పాల్గొన్నారు.

17 మార్చి 2026 మంగళవారం
సూర్య
8
suryaeditpage@gmail.com

# కలర్స్

LIFE IS A RAINBOW



# అంగరంగ వైభవంగా ఆస్కార్

**హాలీవుడ్ సినిమా రంగంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవం అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లో మార్చి 16న ఉదయం ఘనంగా జరిగింది. ప్రతిసారి 23 విభాగాల్లో అవార్డులను ప్రకటించారు. ఈసారి కొత్తగా బెస్ట్ కాస్టింగ్ అనే విభాగాన్ని ప్రవేశపెట్టారు. అలా ఈసారి 24 విభాగాల్లో అవార్డులను ప్రదానం చేశారు. వన్ బ్యాటిల్ ఆఫ్టర్ అనదర్ మూవీకి అత్యధికంగా 6 పురస్కారాలు వరించాయి. 2025 జనవరి 1 నుంచి డిసెంబర్ 30 వరకు విడుదలైన సినిమాలను ఈ అవార్డుల కోసం పరిగణించారు. ఉత్తమ లైవ్ యాక్షన్ షార్ట్ ఫిలిం కేటగిరీలో రెండు చిత్రాలకు పురస్కారాలు వరించడం విశేషం! మరిన్ని వివరాలలోకి వెళితే....**

98వ ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవం హాలీవుడ్‌లోని ప్రసిద్ధ డాల్బీ థియేటర్‌లో జరిగింది. ఈ వేడుకకు ప్రముఖ హాస్యనటుడు కోనన్ ఓ'బ్రెయిన్ వరుసగా రెండో సంవత్సరం ఆతిథ్యం ఇచ్చింది. ఈ. కార్యక్రమంలో పలువురు అంతర్జాతీయ సినీ తారలు పాల్గొన్నారు.

**కమెడియన్ కోనన్ ఓబ్రియన్ హోస్ట్**

ప్రపంచ సినీ పరిశ్రమ దృష్టి మొత్తం ఈ వేడుకపై నిలిచింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ అమెరికన్ కమేడియన్, రచయిత మరియు టెలివిజన్ హోస్ట్ కానన్ ఓబ్రియాన్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. తన ప్రత్యేకమైన హాస్యశైలితో ప్రేక్షకులను అలరించారు. ఆస్కార్ వేడుకకు వ్యాఖ్యాతగా కానన్ ఓబ్రియాన్ వ్యవహరించడం వరుసగా రెండోసారి కావడం విశేషం. ఈ ఈవెంట్‌కు హీరోయిన్ ప్రియాంకా చోప్రా ప్రెజెంటర్‌లలో ఒకరిగా హాజరయ్యారు. 2016 తర్వాత ప్రియాంక ఆస్కార్ వేదికపై అవార్డులు ప్రదానం చేయడం ఇది రెండోసారి. 2023లో భారతీయ నటి దీపికా పదుకొనే కూడా ఈ ఘనతను సాధించారు. 24 విభాగాల్లో విజేతలకు పురస్కారాలు అందజేసారు. ఈసారి కొత్తగా క్యాస్టింగ్ డైరెక్టర్ కేటగిరీని చేర్చడం విశేషం.

**ఉత్తమ సినిమాటోగ్రఫీ ఆస్కార్ గెలిచిన తొలి మహిళగా ఆటం డ్యూరాల్డ్ అర్కాపావ్**

98వ ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవంలో చారిత్రాత్మక ఘట్టం చోటుచేసుకుంది. సినిమాటోగ్రఫీ విభాగంలో ఆటం డ్యూరాల్డ్ అర్కాపావ్ ఆస్కార్ అవార్డు గెలుచుకున్న తొలి మహిళగా నిలిచారు. 46 ఏళ్ల అర్కాపావ్, దర్శకుడు ర్యాన్ కూగ్లర్ రూపొందించిన సిన్నర్స్ చిత్రానికి చేసిన అద్భుతమైన సినిమాటోగ్రఫీకి ఈ ప్రతిష్టాత్మక పురస్కారం అందుకున్నారు. హాలీవుడ్ చరిత్రలో ఇప్పటివరకు సినిమాటోగ్రఫీ విభాగంలో మహిళలు ఆస్కార్ గెలుచుకోలేదు. ఈ నేపథ్యంలో అర్కాపావ్ విజయం ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుంది. ఆమె విజయం సినిమాటోగ్రఫీ రంగంలో మహిళలకు కొత్తదారులు తెరిచిందని సినీ వర్గాలు పేర్కొంటున్నాయి.

**భారతీయ పినిమాకు నో ఛాన్స్**

భారతదేశం అధికారిక ఎంట్రీగా పంపిన 'హోమ్‌బౌండ్' ముందుగానే విడుదల కావడంతో ఈసారి ఆస్కార్ గెలిచే అవకాశాలు భారతీయ చిత్రాలకు లేకుండా పోయిందని

**ఉత్తమ నటుడిగా మైఖేల్ బి. జోర్డాన్,**

ఉత్తమ నటుడి కేటగిరీలో స్టార్ హీరో మైఖేల్ బీ జోర్డాన్ విజయం సాధించారు. "సిన్నర్స్" చిత్రంలో ఆయన చేసిన అద్భుత నటనకు ఈ ప్రతిష్టాత్మక అవార్డు దక్కింది. మిస్సిసిప్పి నేపథ్యంగా తెరకెక్కిన ఈ సూపర్ నేచురల్ చిత్రంలో జోర్డాన్ స్మోక్, స్టాక్ అనే రెండు విభిన్న పాత్రల్లో కనిపించి



ప్రేక్షకులను మెప్పించారు. ఈ అవార్డుతో ఉత్తమ నటుడిగా ఆస్కార్ గెలుచుకున్న ఆరో నల్లజాతి నటుడిగా మైఖేల్ బీ జోర్డాన్ నిలిచారు. గతంలో సిడ్నీ పోయిటియర్, డెంజెల్ వాషింగ్టన్, జామీ ఫాక్స్, ఫారెస్ట్ విటేకర్, విల్ స్మిత్ వంటి ప్రముఖ నటులు ఈ గౌరవాన్ని అందుకున్నారు.

**ఇక ఉత్తమ నటిగా జెస్సీ బుక్లే కి హమ్నెట్ చిత్రానికి గాను అవార్డ్ దక్కింది.**

ఇక వన్ బ్యాటిల్ ఆఫ్టర్ అనదర్ మూవీకిగానూ పాల్ థామస్ ఉత్తమ దర్శకుడిగా ఆస్కార్‌ని సొంతం చేస్తున్నారు.

**ఉత్తమ ఒరిజినల్ సాంగ్ గా "గోల్డెన్"**

ఈజెఏఈ, మార్క్ సోన్నెన్‌బ్లిక్, జూంగ్ గ్యు క్వాక్, యు హాన్ లీ, హీ డాంగ్ నామ్, జియోంగ్ హూన్ సియోన్ మరియు టెడ్డీ పార్క్ 'కెపాప్ డెమన్ హంటర్స్' లోని "గోల్డెన్" పై చేసిన కృషికి ఉత్తమ ఒరిజినల్ సాంగ్ గా ఆస్కార్ అవార్డును గెలుచుకున్నారు. ఈ పాట ఈ విభాగంలో గెలిచిన మొదటి కెపాప్ పాటగా అకాడమీ అవార్డు చరిత్రను సృష్టించింది.

**ఉత్తమ అంతర్జాతీయ ఫీచర్ ఫిల్మ్ గా 'సెంటిమెంటల్ వాల్యూ'**

'ది సీక్రెట్ ఏజెంట్', 'ఇట్ వాస్ జస్ట్ అండ్ యాక్సిడెంట్', 'సిరాట్' మరియు 'ది వాయిస్ ఆఫ్ హింద్ రాజాబ్' వంటి వాటిని అధిగమించి జోచిమ్ ట్రైయర్ తన నార్వేజియన్ డ్రామా 'సెంటిమెంటల్ వాల్యూ' కోసం ఉత్తమ అంతర్జాతీయ ఫీచర్ ఫిల్మ్ గా ఆస్కార్ అవార్డును గెలుచుకున్నాడు.

**ఉత్తమ చిత్రం నామినీ:**

పాల్ థామస్ ఆండర్సన్ యొక్క 'వన్ బాటిల్ ఆఫ్టర్ అనదర్'పాల్ థామస్ ఆండర్సన్ యొక్క తాజా అమెరికన్ ఇతిహాసం అరాచక హాస్యాన్ని ఒక జ్వరసంబంధమైన రాజకీయ భ్రాంతితో వివాహం చేసుకుంటుంది, విప్లవం మరియు వారసత్వం యొక్క అసంబద్ధమైన కానీ అత్యవసర చిత్రణను చిత్రీకరిస్తుంది.



**ఉత్తమ సినిమాటోగ్రఫీగా 'సిన్నర్స్'**

ర్యాన్ కూగ్లర్ 'సిన్నర్స్' చిత్రానికి ఆమె చేసిన కృషికి ఆటం డ్యూరాల్డ్ అర్కాపావ్ ఉత్తమ సినిమాటోగ్రఫీకి ఆస్కార్ అవార్డును గెలుచుకుంది. ఈ విభాగంలో ఆస్కార్ అవార్డును గెలుచుకున్న మొదటి మహిళ ఆమె.

**ఉత్తమ ఫిల్మ్ ఎడిటింగ్ కు 'వన్ బాటిల్ ఆఫ్టర్ అనదర్'**

పాల్ థామస్ ఆండర్సన్ 'వన్ బాటిల్ ఆఫ్టర్ అనదర్' చిత్రానికి చేసిన కృషికి ఆండీ జుర్గెన్సెన్ ఉత్తమ ఫిల్మ్ ఎడిటింగ్‌కు ఆస్కార్ అవార్డును గెలుచుకున్నారు.

**ఉత్తమ సౌండ్ 'ఎఫ్1'**

జోసెఫ్ కోసింక్సీ 'ఎఫ్1' చిత్రానికి చేసిన కృషికి గారెత్ జాన్, అల్ నెల్సన్, గ్వెండోలిన్ యేట్స్ విటిల్, గ్యారీ ఎ. రిజ్జో మరియు జువాన్ పెరాల్టా ఉత్తమ సౌండ్‌కు ఆస్కార్ అవార్డును గెలుచుకున్నారు. **ఉత్తమ ఒరిజినల్ స్కోర్‌కు 'సిన్నర్స్'**

**ర్యాన్ కూగ్లర్ 'సిన్నర్స్'** చిత్రానికి చేసిన కృషికి లుడ్విగ్ గోరాన్సన్ ఉత్తమ ఒరిజినల్ స్కోర్‌కు ఆస్కార్ అవార్డును గెలుచుకున్నారు. ర్యాన్ కూగ్లర్ 'బ్లాక్ పాంథర్' మరియు క్రిస్టోఫర్ నోలన్ 'ఒపెన్‌హైమర్' చిత్రాల తర్వాత గోరాన్సన్‌కు ఇది మూడవ ఆస్కార్ అవార్డు.

**ఉత్తమ చిత్రం నామినీ: క్లైబర్ మెండోన్సా ఫిల్హో 'ది సీక్రెట్ ఏజెంట్'**

భయాన్ని కల్పనగా చిత్రీకరించడం అంటే మనం నివసించే ప్రదేశాలలో దాని నిజమైన యాంత్రిక విధానాలను గుర్తించడం, మరియు ఆ అసౌకర్య సత్యమే 'ది సీక్రెట్ ఏజెంట్'ను ఈ సంవత్సరం స్వీయ-సంతృప్తికరమైన తీవ్రత కంటే ఎక్కువగా పెంచుతుంది.

**ఉత్తమ డాక్యుమెంటరీ ఫీచర్‌గా మిస్టర్ నోబడీ ఎగైనెస్ట్ పుతిన్'**

డేవిడ్ బోరెన్‌స్టెయిన్, పావెల్ తలాంకిన్, హెల్లె ఫాబెర్ మరియు అల్జ్బెటా కరాస్కోవా



'మిస్టర్ నోబడీ ఎగైనెస్ట్ పుతిన్' చిత్రానికి ఉత్తమ డాక్యుమెంటరీ ఫీచర్‌గా ఆస్కార్ అవార్డును గెలుచుకున్నారు.

**ఉత్తమ డాక్యుమెంటరీ షార్ట్ ఫిల్మ్‌గా 'ఆల్ ది ఎంప్టీ రూమ్స్'**

జాషువా సెప్టెల్ మరియు కోనాల్ జోన్స్ 'ఆల్ ది ఎంప్టీ రూమ్స్' చిత్రానికి ఉత్తమ డాక్యుమెంటరీ షార్ట్ ఫిల్మ్‌గా ఆస్కార్ అవార్డును గెలుచుకున్నారు.

**ఉత్తమ చిత్రం నామినీ: ర్యాన్ కూగ్లర్ 'సిన్నర్స్'**

ర్యాన్ కూగ్లర్ ఒక దశాబ్ద కాలం నాటి ఫ్రాంచైజ్ స్కిన్‌ను వదులుకుని అమెరికన్ సౌత్ యొక్క ఉప్పొంగే కలని అందించాడు.

**ఉత్తమ విజువల్ ఎఫెక్ట్స్ విభాగంలో 'అవతార్: ఫైర్ & యాష్'**

జేమ్స్ కామెరూన్ 'అవతార్: ఫైర్ & యాష్' పై చేసిన కృషికి జో లెటెరి, రిచర్డ్ బనేహామ్, ఎరిక్ సైన్డాన్ మరియు డేనియల్ బారెట్ ఉత్తమ విజువల్ ఎఫెక్ట్స్ విభాగంలో ఆస్కార్‌ను గెలుచుకున్నారు.

**ఉత్తమ ప్రొడక్షన్ డిజైన్ విభాగంలో 'ఫ్రాంకెన్‌స్టైయిన్'**

గిల్లెర్మో డెల్ టోరో 'ఫ్రాంకెన్‌స్టైయిన్' పై చేసిన కృషికి తమరా డెవెరెల్ మరియు షేన్ వియు ఉత్తమ ప్రొడక్షన్ డిజైన్ విభాగంలో ఆస్కార్‌ను గెలుచుకున్నారు.

**ఉత్తమ యానిమేటెడ్ షార్ట్ ఫిల్మ్ విభాగంలో 'ది గర్ల్ హూ క్రైడ్ పెర్ల్స్'**

క్రిస్ లావిస్ మరియు మాసిక్ స్జెర్బోవ్స్కి 'ది గర్ల్ హూ క్రైడ్ పెర్ల్స్' కోసం ఉత్తమ యానిమేటెడ్ షార్ట్ ఫిల్మ్ విభాగంలో ఆస్కార్‌ను గెలుచుకున్నారు.

**రామ్‌గోపాల్, హైదరాబాద్**

## రికార్డులు సృష్టించిన సిన్నర్స్

ఆస్కార్ అవార్డ్స్ 2026 లో ఈ సారి నామినేషన్స్‌లో సిన్నర్స్ సినిమా చరిత్ర సృష్టించింది. ఇప్పటి వరకు ఏ సినిమా సాధించని ఘనతను సాధించింది. ఏకంగా 16 విభాగాల్లో నామినేషన్స్ దక్కించుకుంది. గతంలో కొన్ని సినిమాలు అత్యధికంగా 14 విభాగాల్లో నామినేషన్స్ దక్కించుకుని రికార్డు సృష్టించాయి. 1950లో విడుదలైన 'ఆల్ ఎభౌట్ ఈవ్', 1997లో విడుదలైన టైటానిక్, 2016 విడుదలైన లా లా ల్యాండ్ సినిమాలు 14 విభాగాల్లో నామినేషన్స్ దక్కించుకున్నాయి. ఈ మూడు సినిమాల రికార్డులను సిన్నర్స్ తుడిచిపెట్టింది. ఆస్కార్ చరిత్రలో ఓ సినిమాకు వచ్చిన అత్యధిక నామినేషన్స్ ఇవే కావడం విశేషం. రాయన్ కూగ్లర్ ఈ సినిమాకు దర్శకత్వం వహించగా, మైఖేల్ బి. జోర్డాన్, హైలీస్టెయిన్‌ఫీల్డ్, మైల్స్ కాటన్, జాక్ ఓ కానెల్, ఉన్మి మోసాకు, జేమీ లాసన్, ఒమర్ మిల్లర్, డేల్రాయ్ లిండ్‌లో ఈ సినిమాలోని ఇతర ప్రధాన పాత్రల్లో నటించారు. గత ఏడాది ఏప్రిల్ 18న ఈ సినిమా అమెరికాలో విడుదలైంది. దాదాపు 100 మిలియన్ డాలర్లతో రూపుదిద్దుకున్న ఈ సినిమా, 350 మిలియన్ డాలర్లకు పైగా వసూలు చేసి, బ్లాక్‌బస్టర్ హిట్ ఫిల్మ్‌గా నిలిచింది. మరి..ఆస్కార్ నామినేషన్స్‌లో రికార్డులు సృష్టించిన 'సిన్నర్స్' సినిమా, ఆస్కార్ అవార్డులను సొంతం చేసుకోవడంలోనూ కొత్త రికార్డులు క్రియేట్ చేసింది. గతంలో 'ఆల్ అబౌట్ ఈవ్, టైటానిక్, లా లా ల్యాండ్' సినిమాలకు 14 ఆస్కార్ నామినేషన్స్ దక్కాయి. గతంలో ఆస్కార్స్‌లో అత్యధిక నామి నేషన్స్ దక్కించుకున్న రికార్డు ఈ సినిమాల పేరిట ఉండేది. తాజాగా, 'సిన్నర్స్' సినిమా ఈ రికార్డును అధిగమించి, 16 నామినేషన్స్ దక్కించుకుని, నామినేషన్స్‌లో ఆల్ టైమ్ రికార్డును సృష్టించింది




## ఒకే అవార్డుకు ఇద్దరు విజేతలు




సినీ ప్రియులతో పాటు ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురుచూసిన ఆస్కార్ () వేదికపై అరుదైన, ఆసక్తికరమైన సంఘటన చోటుచేసుకుంది. అందరూ ఉత్కంఠగా ఎదురుచూస్తున్న క్షణం.. ప్రజెంటర్ కుమాయిల్ నంజియాని తన చేతిలో ఉన్న ఎన్వలప్ ఓపెన్ చేసి ఏం మాట్లాడలేదు.. దీంతో వేదికంతా సైలెంట్‌గా మారింది. 'ఒకే కేటగిరీకి ఇద్దరు విజేతలుగా నిలిచారు. ఈ జాబితా టై అయింద'ని చెప్పడంతో.. డాల్బీ థియేటర్ చప్పట్లతో మారుమోగింది. 98 ఏళ్ల ఆస్కార్ చరిత్రలో ఏడోసారి ఈ అరుదైన 'టై' () చోటుచేసుకోవడంతో అందరిలో ఆసక్తి నెలకొంది. బెస్ట్ లైవ్ యాక్షన్ షార్ట్ ఫిల్మ్ విభాగంలో విజేతలకు నటుడు కుమాయిల్ నంజియాని అవార్డును అందించారు. ఈ అవార్డుకు 'ది సింగర్స్', 'టూ పీపుల్ ఎక్స్ఛేంజ్ సలైవా' చిత్రాలు ఎంపికయ్యాయని చెప్పే క్రమంలో సందడి నెలకొంది. 'షార్ట్ ఫిల్మ్ అవార్డు ఇవ్వడానికి రెట్టింపు సమయం పడుతుండటం విచిత్రం' అంటూ నంజియాని చమత్కరించగా.. హోస్ట్ కోనన్ ఓబ్రియన్ స్పందిస్తూ, 'ఈ టై వల్ల ప్రపంచవ్యాప్తంగా 22 మిలియన్ల మంది ఆస్కార్ బెట్టింగ్ చేసిన వారి పరిస్థితి ఏంటో' అని జోక్ చేశారు.

**ఆస్కార్ చరిత్రలో 'టై'లు..**

2012: ఉత్తమ సౌండ్ ఎడిటింగ్ (స్కైఫాల్, జీరో డార్క్ థర్టీ)
1994: ఉత్తమ షార్ట్ ఫిల్మ్ (లైవ్ యాక్షన్) (ఫ్రాంక్ కాఫ్కాస్ ఇట్స్ ఏ వండర్‌ఫుల్ లైఫ్, ట్రెవర్)
1986: ఉత్తమ ఫీచర్ డాక్యుమెంటరీ (ఆర్టీ షా: టైమ్ ఈజ్ ఆల్ యూ హావ్ గాట్, డౌన్ అండ్ అవుట్ ఇన్ అమెరికా)
1968: ఉత్తమ నటి (కేథరిన్ హెప్బర్న్ బార్బరా స్ట్రీసాండ్)
1949: ఉత్తమ డాక్యుమెంటరీ (ఏ ఛాన్స్ టు లివ్, సో మచ్ ఫర్ సో లిటిల్)
1932: ఉత్తమ నటుడు (వాలెస్ బీరీ, ఫ్రెడ్రిక్ మార్చ్)

## ఆస్కార్ విజేతల జాబితా




ఆస్కార్ అవార్డ్స్: ఉత్తమ చిత్రం – వన్ బ్యాటిల్ ఆఫ్టర్ అనదర్
ఆస్కార్ అవార్డ్స్: ఉత్తమ నటుడు: మైఖేల్ బి జోర్డాన్ (సిన్నర్స్)
ఆస్కార్ అవార్డ్స్: ఉత్తమ నటి – జెస్సీ బక్లీ (హామ్నెట్)
ఉత్తమ దర్శకుడు – పాల్ థామస్ ఆండర్సన్ (వన్ బ్యాటిల్ ఆఫ్టర్ అనదర్)
ఉత్తమ సహాయ నటుడు – సీన్ పెన్ (వన్ బ్యాటిల్ ఆఫ్టర్ అనదర్)
ఆస్కార్ అవార్డ్స్: ఉత్తమ సహాయ నటి – ఎమీ మాడిగన్ (వెపన్స్)
ఉత్తమ యానిమేటెడ్ ఫీచర్ ఫిల్మ్ – కెపాప్ డిమాన్ హంటర్స్
ఉత్తమ యానిమేటెడ్ షార్ట్ ఫిల్మ్– ది గర్ల్ హు క్రైడ్ పెరల్స్
ఆస్కార్ అవార్డ్స్: ఉత్తమ కాస్ట్యూమ్ డిజైన్ – ఫ్రాంకెన్‌స్టైయిన్
ఉత్తమ మేకప్ అండ్ హెయిర్ స్టైలింగ్ – ఫ్రాంకెన్‌స్టైయిన్
ఆస్కార్ అవార్డ్స్: ఉత్తమ క్యాస్టింగ్ – వన్ బ్యాటిల్ ఆఫ్టర్ అనదర్
ఉత్తమ లైవ్ యాక్షన్ షార్ట్ ఫిల్మ్ – ది సింగర్స్, టూ పీపుల్ ఎక్స్ఛేంజ్ సలైవా
ఆస్కార్ అవార్డ్స్: ఉత్తమ ఒరిజినల్ స్క్రీన్‌ప్లే – సిన్నర్స్
ఉత్తమ డాక్యుమెంటరీ ఫీచర్ ఫిల్మ్ – మిస్టర్. నోబడీ ఎగనెస్ట్ పుతిన్
ఉత్తమ డాక్యుమెంటరీ షార్ట్ ఫిల్మ్ – ఆల్ ది ఎంప్టీ రూమ్స్
ఆస్కార్ అవార్డ్స్: ఉత్తమ సౌండ్ – ఎఫ్ 1
ఆస్కార్ అవార్డ్స్: ఉత్తమ ఎడిటింగ్ – వన్ బ్యాటిల్ ఆఫ్టర్ అనదర్
ఆస్కార్ అవార్డ్స్: ఉత్తమ సినిమాటోగ్రఫీ– సిన్నర్స్
ఆస్కార్ అవార్డ్స్: ఉత్తమ విజువల్ ఎఫెక్ట్ – అవతార్ ఫైర్ అండ్ యాష్
ఉత్తమ ఇంటర్నేషనల్ ఫీచర్ ఫిల్మ్ – సెంటిమెంటల్ వ్యాల్యూ (నార్వే)
ఆస్కార్ అవార్డ్స్: ఉత్తమ ఒరిజినల్ సాంగ్ – గోల్డెన్ (కెపాప్ డెమోన్ హంటర్స్)
ఆస్కార్ అవార్డ్స్: ఉత్తమ అడాప్టెడ్ స్క్రీన్‌ప్లే – వన్ బ్యాటిల్ ఆఫ్టర్ అనదర్
ఆస్కార్ అవార్డ్స్: ఉత్తమ ఒరిజినల్ స్కోర్ – సిన్నర్స్
ఆస్కార్ అవార్డ్స్: ఉత్తమ ప్రొడక్షన్ డిజైన్ – ఫ్రాంకెన్‌స్టైయిన్

# నామన్ అవార్డ్స్
# గిల్, మంధాన మెరుపు




ఆదివారం న్యూఢిల్లీలో జరిగిన ప్రతిష్టాత్మకమైన నామన్ అవార్డులు 2026లో భారత క్రికెట్ నియంత్రణ మండలి (బి సిసిఐ) భారత క్రికెట్ స్పెక్ట్రంలో అత్యుత్తమ ప్రదర్శనను జరుపుకుంది. ఈ వార్షిక వేడుకలో అంతర్జాతీయ, దేశీయ మరియు వయస్సు-ఆధారిత క్రికెట్లో అసాధారణ ప్రదర్శనలు మరియు సహకారాలను సత్కరిస్తారు.

ఈ సంవత్సరం వేడుకలో, రోజర్ బిన్నీ, రాహుల్ ద్రవిడ్ మరియు మిథాలీ రాజ్లను కల్నల్ సి.కె. నాయుడు లైఫ్టైమ్ అచీవ్మెంట్ అవార్డుతో సత్కరించారు, ఇది బి సిసిఐ యొక్క అత్యున్నత గౌరవం. భారతదేశ ప్రస్తుత టెస్ట్ మరియు వన్డే కెప్టెన్ శుభ్మాన్ గిల్ 2024-25 సీజన్కు ఉత్తమ అంతర్జాతీయ క్రికెటర్ అవార్డును గెలుచుకున్నారు, స్మృతి మంధాన మహిళల క్రికెట్లో విజేతగా నిలిచింది.దీప్తి శర్మ మరియు హర్షిత్ రాణా విజేతలలో ఉన్నారు పురుషుల క్రికెట్లో అంతర్జాతీయ క్రికెట్లో ఉత్తమ అరంగేట్రం చేసినందుకు హర్షిత్ రాణాకు అవార్డు కూడా లభించింది, శ్రీ చరణికి మహిళల క్రికెట్లో గౌరవం లభించింది. ఈ ఇద్దరు ఆటగాళ్లు క్రమం తప్పకుండా భారత జట్టులో కనిపిస్తారు, కానీ అంతకు ముందు న్యూజిలాండ్తో జరిగిన సిరీస్లో గాయపడటంతో ఈ భారత ఆల్ రౌండర్ ఈ టోర్నమెంట్కు దూరమయ్యాడు. 2024-25 సీజన్లో అత్యధిక వికెట్లు తీసిన ఆటగాడిగా దీప్తి అవార్డును కూడా గెలుచుకున్నాడు. 2024-25 సీజన్లో దేశీయ పరిమిత ఓవర్ల పోటీలలో ఉత్తమ ఆల్ రౌండర్గా లాలా అమర్నాథ్ అవార్డును ఆయుష్ మాత్రే గెలుచుకున్నాడు.

బి సిసిఐ నామన్ అవార్డ్స్ 2026 విజేతలు

జగ్మోహన్ దాల్మియా ట్రోఫీ: 2024-25 ఉత్తమ మహిళా క్రికెటర్ (జూనియర్ డొమెస్టిక్): ఇరా జాదవ్ (ముంబై)

జగ్మోహన్ దాల్మియా ట్రోఫీ: 2024-25 ఉత్తమ మహిళా క్రికెటర్ (సీనియర్ డొమెస్టిక్): షఫాలీ వర్మ (హర్యానా)

జగ్మోహన్ దాల్మియా ట్రోఫీ: 2024-25లో (యు16) విజయ్ మర్చంట్ ట్రోఫీలో అత్యధిక వికెట్ల టేకర్ - ఎలైట్




గ్రూప్: యశ్వర్ధన్ సింగ్ చౌహాన్ (మధ్యప్రదేశ్)

జగ్మోహన్ దాల్మియా ట్రోఫీ: 2024-25లో (యు16) విజయ్ మర్చంట్ ట్రోఫీలో అత్యధిక వికెట్లు టేకర్ - ప్లేట్ గ్రూప్: కిషన్ సర్కార్ (త్రిపుర)

జగ్మోహన్ దాల్మియా ట్రోఫీ: 2024-25లో (యు16) విజయ్ మర్చంట్ ట్రోఫీలో అత్యధిక పరుగులు సాధించిన వ్యక్తి - ఎలైట్ గ్రూప్: శంతను సింగ్ (ఉత్తరప్రదేశ్)

జగ్మోహన్ దాల్మియా ట్రోఫీ: 2024-25లో (ఖ16) విజయ్ మర్చంట్ ట్రోఫీలో అత్యధిక పరుగులు సాధించిన వ్యక్తి - ప్లేట్ గ్రూప్: ప్రీతమ్ రాజ్ (బీహార్)

ఎం.ఏ. చిదంబరం ట్రోఫీ: 2024-25లో (యు19) కూచ్ బెహార్ ట్రోఫీలో అత్యధిక వికెట్లు తీసిన ఆటగాడు - ఎలైట్ గ్రూప్: హేమచుదేశన్ జీ (తమిళనాడు)

ఎం.ఏ. చిదంబరం ట్రోఫీ: 2024-25లో (యు19) కూచ్ బెహార్ ట్రోఫీలో అత్యధిక వికెట్లు టేకర్ - ప్లేట్ గ్రూప్: అర్కజిత్ రాయ్ (త్రిపుర)



ఎం.ఏ. చిదంబరం ట్రోఫీ: 2024-25లో (యు19) కూచ్ బెహార్ ట్రోఫీలో అత్యధిక పరుగులు సాధించిన వ్యక్తి - ఎలైట్ గ్రూప్: నిత్యా జీ పాండ్యా (బరోడా)

ఎం.ఏ. చిదంబరం ట్రోఫీ: 2024-25లో (యు19) కూచ్ బెహార్ ట్రోఫీలో అత్యధిక పరుగులు సాధించిన వ్యక్తి - ప్లేట్ గ్రూప్: రాగవన్ రామమూర్తి (పుదుచ్చేరి)

ఎం.ఏ. చిదంబరం ట్రోఫీ: అత్యధిక వికెట్లు తీసిన (యు23) కల్నల్ సి.కె నాయుడు ట్రోఫీ 2024-25 - ఎలైట్ గ్రూప్: విక్కీ ఓస్త్వాల్ (మహారాష్ట్ర)

ఎం.ఏ. చిదంబరం ట్రోఫీ: (యు23) కల్నల్ సి.కె నాయుడు ట్రోఫీ 2024-25లో అత్యధిక వికెట్లు తీసిన ఆటగాడు - ప్లేట్ గ్రూప్: దిప్జ్యోతి సైకియా (అస్సాం)

ఎం.ఏ. చిదంబరం ట్రోఫీ: (యు23) కల్నల్ సి.కె నాయుడు ట్రోఫీ 2024-25లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడు - ఎలైట్ గ్రూప్: మాక్నీల్ ఎ.చీ. (కర్ణాటక)

ఎం.ఏ. చిదంబరం ట్రోఫీ: (యు23) కల్నల్ సి.కె నాయుడు ట్రోఫీ 2024-25లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడు - ప్లేట్ గ్రూప్: =. జశ్వంత్ శ్రీరామ్ (పుదుచ్చేరి)

మాధవరావు సింధియా అవార్డు: రంజీ ట్రోఫీ 2024-25లో అత్యధిక వికెట్లు తీసిన ఆటగాడు - ఎలైట్ గ్రూప్: హర్ష్ దూబే (విదర్భ)

మాధవరావు సింధియా అవార్డు: రంజీ ట్రోఫీ 2024-25లో అత్యధిక వికెట్లు తీసిన ఆటగాడు - ప్లేట్ గ్రూప్: సుచిత్ జీ. (నాగాలాండ్)

మాధవరావు సింధియా అవార్డు: రంజీ ట్రోఫీ 2024-25లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడు - ఎలైట్ గ్రూప్:ే.ఎ. రాథోడ్ (విదర్భ)

మాధవరావు సింధియా అవార్డు: రంజీ ట్రోఫీ 2024-25లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడు - ప్లేట్ గ్రూప్: స్నేహల్ కౌతంకర్ (గోవా)

లాలా అమర్నాథ్ అవార్డు - దేశీయ పరిమిత ఓవర్ల పోటీలలో అత్యుత్తమ ఆల్రౌండర్, 2024-25: ఆయుష్ మత్రే (ముంబై)

లాలా అమర్నాథ్ అవార్డు - రంజీ ట్రోఫీలో అత్యుత్తమ ఆల్రౌండర్, 2024-25: హర్ష్ దూబే (విదర్భ)

బి సిసిఐ దేశీయ టోర్నమెంట్లు 2024-25లో అత్యుత్తమ ప్రదర్శన: ముంబై క్రికెట్ అసోసియేషన్

దేశీయ క్రికెట్లో అత్యుత్తమ అంపైర్, 2024-25: ఉల్హాస్ గాంధే (విదర్భ సి .ఏ.)

వన్ డే అంతర్జాతీయ మ్యాచ్లలో అత్యధిక వికెట్లు - 2024-25 - మహిళలు: దీప్తి శర్మ

వన్ డే అంతర్జాతీయ మ్యాచ్లలో అత్యధిక పరుగులు సాధించిన క్రీడాకారిణి - 2024-25 - మహిళలు: స్మృతి మంధాన

2024-25లో అత్యుత్తమ అంతర్జాతీయ అరంగేట్రం - మహిళలు: ఎన్. శ్రీ చరణి

2024-25లో అత్యుత్తమ అంతర్జాతీయ అరంగేట్రం - పురుషులు: హర్షిత్ రాణా

2024-25లో అత్యుత్తమ అంతర్జాతీయ క్రికెటర్ - మహిళలు: స్మృతి మంధాన

పాలీ ఉమ్రిగర్ అవార్డు - 2024-25లో అత్యుత్తమ అంతర్జాతీయ క్రికెటర్ - పురుషులు: శుభ్మన్ గిల్

కల్నల్ సి.కె. నాయుడు జీవితకాల సాఫల్య పురస్కారం: రోజర్ బిన్నీ

కల్నల్ సి.కె. నాయుడు జీవితకాల సాఫల్య పురస్కారం: రాహుల్ ద్రవిడ్

కల్నల్ సి.కె. నాయుడు జీవితకాల సాఫల్య పురస్కారం: మిథాలీ రాజ్



# అర్జెంటీనా - స్పెయిన్ ఫైనలిసిమా రద్దు



ఖతార్లో జరగాల్సిన అర్జెంటీనా మరియు స్పెయిన్ మధ్య జరగాల్సిన ఫైనలిసిమా అనే మ్యాచ్ను రద్దు చేసినట్లు యుఇఎఫ్ఎ ఆదివారం తెలిపింది.దక్షిణ అమెరికా ఛాంపియన్ అర్జెంటీనా మరియు యూరోపియన్ ఛాంపియన్ స్పెయిన్ మధ్య మ్యాచ్ మార్చి 27న దోహాలో జరగాల్సి ఉంది. ఉత్తర అమెరికాలో ఈ వేసవిలో జరిగే ప్రపంచ కప్కు ముందు లియోనెల్ మెస్సీ మరియు లామిన్ యమల్ నేతృత్వంలోని జట్ల మధ్య ఇది మార్క్యూ మ్యాచ్ కానుంది.కానీ యునైటెడ్ స్టేట్స్ మరియు ఇజ్రాయెల్ ఇప్పుడు మూడవ వారంలో చేసిన వైమానిక దాడులకు ప్రతీకారంగా ఇరాన్ పొరుగు దేశాలపై దాడులను తీవ్రతరం చేసినప్పుడు ఆట యొక్క భద్రత తీవ్ర సందేహానికి గురైంది."ఖతార్లోని యుఇఎఫ్ఎ మరియు ఆర్గనైజింగ్ అధికారుల మధ్య చాలా చర్చల తర్వాత, ఈ ప్రాంతంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితుల కారణంగా, యుఇఎఫ్ఎ యూరో 2024 విజేతలు స్పెయిన్ మరియు కాన్మెబోల్ కోపా అమెరికా 2024 ఛాంపియన్స్ అర్జెంటీనా మధ్య జరిగే ఫైనలిసిమా మార్చి 27న ఖతార్లో ఆశించిన విధంగా జరగదని యుఇఎఫ్ఎ ఒక ప్రకటనలో తెలిపింది.2022 ప్రపంచ కప్ ఫైనల్కు వేదికగా నిలిచిన లుసైల్ స్టేడియంలో అర్జెంటీనా మరియు స్పెయిన్ ఆడాల్సి ఉంది. మెస్సీ రెండుసార్లు గోల్ చేయడం మరియు కైలియన్ ఎంబప్పే 3-3తో ఉత్కంఠభరితమైన మ్యాచ్లో హ్యాట్రిక్ సాధించడంతో అర్జెంటీనా ఫ్రాన్స్ను పెనాల్టీ షూటౌట్లో గెలిచింది. స్పెయిన్ రాజధానితో సహా దోహాకు ప్రత్యామ్నాయాలుగా ఇతర వేదికలను పరిగణించినట్లు సమాచారం. అయితే, యుఇఎఫ్ఎ, అది అన్వేషించిన అన్ని ఇతర సాధ్యమైన ప్రత్యామ్నాయాలను "చివరికి అర్జెంటీనా ఫుట్బాల్ అసోసియేషన్కు ఆమోదయోగ్యం కాదని నిరూపించబడింది" అని తెలిపింది."మొదటి ఎంపిక మాడ్రిడ్లోని శాంటియాగో బెర్నాబ్యూ స్టేడియంలో అసలు తేదీన స్టేడియంలో 50:50 మద్దతుదారుల విభజనతో మ్యాచ్ను నిర్వహించడం" అని యుఇఎఫ్ఎ తెలిపింది. "ఇది అటువంటి ప్రతిష్టాత్మక ఈవెంట్కు తగిన ప్రపంచ స్థాయి వాతావరణాన్ని అందించేది, కానీ అర్జెంటీనా నిరాకరించింది."ఈ ఈవెంట్ను రెండు దశల్లో నిర్వహించే ఎంపికను కూడా తిరస్కరించారు, ఒకటి మార్చి 27న మాడ్రిడ్లో, మరొకటి 2028లో యూరోలు మరియు కోపా అమెరికాలో బ్యూనస్ ఎయిర్స్లో. ప్రపంచ కప్ తర్వాత ఈ సంవత్సరం చివర్లో మ్యాచ్ ఆడాలని అర్జెంటీనా ప్రతిపాదించింది, కానీ స్పెయిన్కు తేదీలు అందుబాటులో లేవు.మార్చి 27న ఇటలీలో మ్యాచ్ ఆడటానికి అర్జెంటీనా సాకర్ ఫెడరేషన్ (అభివృద్ధి)కి యుఇఎఫ్ఎ నుండి ఆఫర్ వచ్చిందని దక్షిణ అమెరికా సాకర్ సంస్థ కాన్మెబోల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది, అయితే డిఫెండింగ్ ప్రపంచ కప్ మరియు కోపా అమెరికా ఛాంపియన్లు మార్చి 31న మ్యాచ్ జరుగుతుందని తిరస్కరించారు."విచారకరంగా, యుఇఎఫ్ఎ వారి అసలు ఆఫర్ తర్వాత కేవలం నాలుగు రోజులకే 31న జరుగుతున్న మ్యాచ్ సాధ్యం కాదని చెప్పింది, కాబట్టి ఫైనలిసిమా రద్దు చేయబడింది" అని దక్షిణ అమెరికా సమాఖ్య తెలిపింది. "మొదటి క్షణం నుండి తటస్థ మైదానంలో మ్యాచ్ ఆడటానికి అన్ని ప్రయత్నాలు మరియు ఆసక్తి ఉన్నప్పటికీ, అది సాధ్యం కాలేదని కాన్మెబోల్ మరియు అభివృద్ధి తీవ్రంగా చింతిస్తున్నాయి."2022లో లండన్లోని వెంబ్లీ స్టేడియంలో ఇటలీపై 3-0 తేడాతో అర్జెంటీనా ఫైనలిసిమా ప్రారంభ ఎడిషన్ను గెలుచుకుంది.ఇరాన్ డ్రోన్ మరియు క్షిపణి దాడులతో గల్ఫ్ అరబ్ దేశాలను తాకిన మధ్యప్రాచ్యంలో హింస ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేసింది, ఆర్థిక మార్కెట్లను కలవరపెట్టింది మరియు చమురు ధరలు పెరిగాయి.ఇది ఫైనలిసిమాకు మించి అంతర్జాతీయ క్రీడా ప్రపంచాన్ని కూడా ప్రభావితం చేసింది. యుద్ధం కారణంగా ఏప్రిల్లో జరగాల్సిన బహ్రెయిన్ మరియు సౌదీ అరేబియాలో ఫార్ములా 1 రేసులు రద్దు చేయబడ్డాయి, అయితే అమెరికా సహ-ఆతిథ్యం ఇస్తున్న ఈ వేసవి ప్రపంచ కప్లో ఇరాన్ పాల్గొనకూడదని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సూచించారు.

### చిన్నస్వామిలో ఐపీఎల్
# మ్యాచ్‌లకు గ్రీన్ సిగ్నల్



ఎం. చిన్నస్వామి స్టేడియంలో జరగనున్న, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) మ్యాచ్లకు తుది ఆమోదం లభించింది. ఈ వేదికపై మ్యాచ్లను నిర్వహించడానికి కర్ణాటక ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. హోం మంత్రి అధ్యక్షతన జరిగిన ఒక కీలక సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు; ఈ సమావేశానికి నిపుణుల కమిటీ, కర్ణాటక రాష్ట్ర క్రికెట్ సంఘం (కెఎస్సిఎ), రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సిబి) మరియు డిఎన్ఆర్ (ఈవెంట్ నిర్వహణ సంస్థ) ప్రతినిధులు హాజరయ్యారు.నిపుణుల కమిటీ నివేదిక ఆధారంగా, స్టేడియం సంసిద్ధత మరియు భద్రతా చర్యలకు సంబంధించిన ఒక నివేదికను ఈ సమావేశంలో సమర్పించారు. ఈ నివేదికను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం, రాబోయే ఐపీఎల్ మ్యాచ్లను నిర్వహించడానికి హోం మంత్రి అధికారికంగా ఆమోదం తెలిపారు.

**ప్రముఖులకు కెఎస్సిఎ కృతజ్ఞతలు :** తన నాయకత్వం మరియు మార్గదర్శకత్వం అందించినందుకు డాక్టర్ జి. పరమేశ్వర్ గారికి, జి. ఎం. మహేశ్వర రావు గారికి, బెంగళూరు నగర పోలీస్ కమిషనర్ సీమంత్ కుమార్ సింగ్ గారికి, నిపుణుల కమిటీ సభ్య కార్యదర్శులకు కర్ణాటక రాష్ట్ర క్రికెట్ సంఘం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. అలాగే, ఈ విషయాన్ని రాష్ట్ర మంత్రివర్గం దృష్టికి తీసుకువెళ్లి, సూత్రప్రాయ ఆమోదం తెలిపినందుకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మరియు ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ గార్లకు కూడా కెఎస్సిఎ ధన్యవాదాలు తెలియజేసింది."వెంకటేష్ ప్రసాద్ నేతృత్వంలోని కెఎస్సిఎ బృందం, వివిధ ప్రభుత్వ శాఖలు మరియు చట్టబద్ధమైన అధికారులతో నిరంతరం కలిసి పనిచేస్తోంది. నిపుణుల కమిటీ చేసిన అన్ని సిఫార్సులను పాటిస్తూ, బెంగళూరుకు క్రికెట్ ఉత్సాహాన్ని తిరిగి తీసుకురావడానికి మేము కఠోరంగా శ్రమించాము. ఐపీఎల్ మ్యాచ్లను అత్యంత సురక్షితంగా మరియు వృత్తిపరంగా నిర్వహించడానికి ఆర్సిబి జట్టుకు మేము పూర్తి సహకారం అందిస్తాము. క్రికెట్ అభిమానులకు ఇది ఒక చిరస్మరణీయ అనుభవం కానుంది," అని కెఎస్సిఎ అధికార ప్రతినిధి వినయ్ మృత్యుంజయ్ .గతంలో కూడా, ఈ వేదికపై మ్యాచ్లను నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. అయితే ఈసారి, సంబంధిత పక్షాలన్నింటి సమక్షంలో ఈ ప్రకటన చేయడం విశేషం.

**ఐపీఎల్ ఎప్పుడు ప్రారంభమవుతుంది?**

2026 ఐపీఎల్ మార్చి 28న ప్రారంభమవుతుంది. దీనికి సంబంధించి మొదటి దశ షెడ్యూల్ కూడా విడుదలైంది. పశ్చిమ బెంగాల్, తమిళనాడు మరియు కేరళ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు సమీపంలో ఉన్నందున, కేవలం మొదటి 20 మ్యాచ్ల షెడ్యూల్ను మాత్రమే ప్రస్తుతం ప్రకటించారు. తొలి దశలో చిన్నస్వామిలో ఆర్సిబి మ్యాచ్లు : మార్చి 28 - ఆర్సిబి జం ఎస్.ఆర్.హెచ్. - చిన్నస్వామి స్టేడియం, బెంగళూరు,ఏప్రిల్ 5 - ఆర్సిబి జం సి.ఎస్.కె. - చిన్నస్వామి స్టేడియం, బెంగళూరు ఏప్రిల్ 10 - ఆర్ ఆర్ జం ఆర్సిబి - బర్సపరా స్టేడియం, గౌహతి

# ఫెర్నాండెజ్ రికార్డు... యునైటెడ్ 3-1 విజయం



మరియు మేము ఎక్కడ ఉన్నామో మరియు ఆటలను గెలవడానికి ఏమి అవసరమో అర్థం చేసుకుంటున్నాము శ్రీ మాంచెస్టర్ యునైటెడ్ ఆదివారం విజయ మార్గాలకు తిరిగి వచ్చింది మరియు మైఖేల్ కారిక్ నేతృత్వంలోని ప్రచారం క్లబ్ కోసం మెరుగ్గా కొనసాగింది. మార్చి 15న ఓల్డ్ ట్రాఫోర్డ్లో ఆస్టన్ విల్లాతో జరిగిన మ్యాచ్లో, కాసెమిరో, మాథ్యూస్ కున్హా మరియు బెంజమిన్ సెస్కో గోల్స్తో వారు 3-1 తేడాతో విజయం సాధించారు.ఈ విజయంలో, కెప్టెన్ బ్రూనో ఫెర్నాండెజ్ కీలక పాత్ర పోషించాడు, రికార్డు పుస్తకాలలో తన పేరును లిఖించాడు. పోర్చుగీస్ ప్లేమేకర్ ప్రీమియర్ లీగ్లో సీజన్లో తన 16వ అసిస్ట్ను సాధించి క్లబ్ లెజెండ్ డేవిడ్ బెక్హామ్ను అధిగమించాడు. 1999--2000 సీజన్లో బెక్హామ్ గతంలో 15 అసిస్టు చేసిన క్లబ్ రికార్డును అతను అధిగమించాడు. 31 ఏళ్ల మాథ్యూస్ కున్హా అద్భుతమైన త్రూ బాల్తో మ్యాచ్లో క్లబ్ యొక్క కీలకమైన రెండవ గోల్ సాధించాడు.తన విజయం గురించి మాట్లాడుతూ, జట్టు గోల్ చేయడంలో సహాయపడే తన నైపుణ్యం కూడా ఈ మైలురాయిని చేరుకోవడానికి సహాయపడిందని తాను సంతోషంగా ఉన్నానని ఫెర్నాండెజ్ అన్నారు.



నా సహచరులకు సేవ చేయడం వల్ల నేను మరింత గర్వంగా మరియు సంతోషంగా ఉన్నాను. అది ఇంకా మంచిది ఎందుకంటే నేను ఆడే స్థితిలో మీరు ఆడినప్పుడు ఇతరులకు ఆనందం ఇవ్వడం కూడా చాలా మంచిది, కాబట్టి వారు స్కోర్ చేయడానికి, సంతోషంగా ఉండటానికి మరియు వారికి క్షణాలు ఇవ్వడానికి నేను సహాయం చేయగలనని నేను చాలా సంతోషంగా ఉన్నాను, "అని ఫెర్నాండెజ్ అన్నారు."స్పష్టంగానే, ఇది నాకు చాలా పెద్ద విజయం. కానీ నాకు ప్రధాన విజయం ఏమిటంటే సీజన్ చివరి నాటికి అగ్రస్థానంలో ఉండటం."ఫెర్నాండెజ్ క్లబ్ను టాప్-ఫోర్ ఫినిషింగ్కు మరియు ఖజుఖీూ ఛాంపియన్స్ లీగ్లో బెర్త్కు నడిపించిన విజయంలో కీలక పాత్ర పోషించాడు. కాసెమిరో ఫెర్నాండెజ్ ఇచ్చిన క్రాస్ను హెడర్తో లాచ్ చేయడం ద్వారా యునైటెడ్ కోసం గోల్స్ సంఖ్యను ప్రారంభించాడు మరియు వారికి 1-0 ఆధిక్యాన్ని అందించాడు. విల్లా రాస్ బార్క్లీ చేసిన గోల్తో గోల్ కీపర్ సెన్నె లామెన్స్ను అధిగమించి శక్తివంతమైన స్ట్రైక్తో సమం చేశాడు.కున్హా మరియు సబ్స్టిట్యూట్ బెంజమిన్ సెస్కో క్లబ్ కోసం తదుపరి రెండు గోల్స్ సాధించి 3-1 తేడాతో విజయం సాధించడంలో సహాయపడ్డారు.తాత్కాలిక కోచ్ మైఖేల్ కారిక్ ఆస్టన్ విల్లాపై తన జట్టు ప్రదర్శనను ప్రశంసించాడు."మేము గెలవడాన్ని ఆస్వాదించవచ్చు. ఇది మంచి అనుభూతి మరియు మేము అలవాటు పడాలని కోరుకుంటున్నాము. మేము దానిపై మూత ఉంచుతున్నాము

సూర్య www.suryaa.com

# సినిమా

## ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా 'గబ్బర్ సింగ్' స్థాయి విజయం సాధిస్తుంది



'గబ్బర్ సింగ్' వంటి సంచలన విజయం తరువాత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, కల్ట్ కెప్టెన్ హరీష్ శంకర్ కలయికలో వస్తున్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. మైత్రి మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. శ్రీలీల, రాశి ఖన్నా కథానాయికలు. దేవి శ్రీ ప్రసాద్ స్వరకర్తగా వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి ఎస్. తమన్ నేపథ్య సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలు, టీజర్, ట్రైలర్ విశేషంగా ఆకట్టుకొని సినిమాపై భారీ అంచనాలు ఏర్పడేలా చేశాయి. అంచనాలు ఆకాశాన్ని తాకుతున్న వేళ, మాస్ సినిమాకు కొత్త నిర్వచనం ఇవ్వడానికి ఉగాది కానుగా మార్చి 19వ తేదీన 'ఉస్తాద్ భగత్ సింగ్' థియేటర్లలో అడుగుపెట్టనుంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం సాయంత్రం హైదరాబాద్ లోని పోలీస్ గ్రౌండ్స్ లో ప్రీ రిలీజ్ వేడుకను ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. "ఉస్తాద్ భగత్ సింగ్ ప్రీ వేడుకకు హాజరైన అభిమానులకు, లైవ్ లో వేడుకను వీక్షిస్తున్న ప్రజలకు నమస్కారాలు. సినిమా నాకు చాలా ఇష్టమైనవి. నాకు అన్నం పెట్టింది సినిమా. ప్రజలకు సేవ చేసే గుర్తింపు ఇచ్చింది సినిమా. అందుకే నా నిర్మాతలు బాగుండాలని కోరుకుంటాను. సినిమా కోసం ఉత్సాహంగా వచ్చే నా అభిమానులకు ఆనందం కలగాలని కోరుకుంటాను. సినిమా ఎంత వసూలు చేసింది అని నేను ఎప్పుడూ పట్టించుకోను. సినిమా బాగుండాలని కోరుకుంటాను. తెలుగు సినిమా, తమిళ సినిమా అని చూడను.. భారతీయ సినిమా అనుకుంటాను నేను. మన తెలుగు చిత్ర పరిశ్రమ ఆస్కార్ స్థాయికి చేరుకోవడం గొప్ప ఘనత. ఇలాంటి పరిశ్రమలో భాగం కావడం నాకు ఆనందంగా ఉంటుంది. నా వరకు ఒకే ఒక్క హీరో మెగాస్టార్ చిరంజీవి గారు. ఆయన పక్కన ఉంటే నేను హీరో అనే సంగతి మర్చిపోతాను. అలాంటి అన్నయ్య చిరంజీవి గారు ఉస్తాద్ భగత్ సింగ్ ట్రైలర్ చూసి ట్వీట్ చేయడం చాలా సంతోషంగా ఉంది. అలాగే ట్వీట్ చేసిన రామ్ చరణ్ కి నా కృతజ్ఞతలు. సినిమా విజయం సాధించాలనే అందరం కలిసి పని చేస్తాం. ఈ ప్రయాణంలో ఒడిదుడుకులు ఎదుర్కొంటాం. వాటిని తట్టుకొని సినిమా పూర్తి చేయడం చాలా కష్టమైనది. గబ్బర్ సింగ్ తరువాత నేను, హరీష్ శంకర్ చేసిన సినిమా ఇది. మొదట ఒక కథ అనుకున్నాం. తర్వాత కథ మారింది. కోవిడ్ వచ్చింది. వీటన్నింటి మధ్య నేను రాజకీయాల్లోకి వెళ్లి, అక్కడ పదవీ బాధ్యతలు తీసుకోవడం జరిగింది. నాకున్న బాధ్యతలు, విధులకు ఇబ్బంది కలగకుండా.. చాలా తక్కువ సమయంలోనే ఈ సినిమాను పూర్తి చేశాము. 40-45 రోజుల్లోనే సినిమా పూర్తి చేశాము. డిప్యూటీ సీఎం అయిన తర్వాత మేము అడగడానికి ఆలోచిస్తుంటే, మీ సినిమా పూర్తి చేస్తానని చెప్పి ఆయన మాకు ధైర్యం ఇచ్చారు. పవన్ కళ్యాణ్ గారితో సినిమా చేయాలని అనుకున్నప్పటి నుంచి దీనికి దర్శకుడు హరీష్ శంకర్ కావాలని అనుకున్నాను. గబ్బర్ సింగ్ ని మించేలా ఈ సినిమాను తెరకెక్కించిన హరీష్ శంకర్ గారికి ధన్యవాదాలు. ఈ సినిమా కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు. ఇది పవన్ కళ్యాణ్ గారి మార్క్ ఎంటర్టైనర్ సినిమా. మార్చి 19న థియేటర్లలో సినిమా చూసి ఎంజాయ్ చేయండి" అన్నారు.

## "తిమ్మరాజుపల్లి టీవీ" నుంచి 'ఊరు సాంగ్'



న్యూ టాలెంట్ ను ఎంకరేజ్ చేస్తూ హీరో కిరణ్ అబ్బవరం సుమైర స్టూడియోస్ తో కలిసి తన కేఏ ప్రొడక్షన్స్ పై నిర్మిస్తున్న సినిమా "తిమ్మరాజుపల్లి టీవీ". తేజ వేల్పుచర్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రంతో సాయి తేజ్, వేద జలంధర్ హీరో హీరోయిన్స్‌గా పరిచయమవుతున్నారు. "తిమ్మరాజుపల్లి టీవీ" చిత్రంతో వి.మునిరాజు దర్శకుడిగా పరిచయమవుతున్నారు. విలేజ్ బ్యాక్ డ్రాప్ లో సాగే పీరియాడిక్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. "తిమ్మరాజుపల్లి టీవీ" సినిమా నుంచి 'ఊరు సాంగ్' రిలీజ్ చేశారు. వంశీకాంత్ రేఖన బ్యూటిఫుల్ గా కంపోజ్ చేసిన ఈ పాటకు సనరే సాహిత్యాన్ని అందించారు. మమత రమేష్ పాడారు. 'ఊరు సాంగ్' ఎలా ఉందో చూస్తే – 'కొమ్మ కొమ్మల్లో కోయిల కూయంగ, తెల్లవారే మా పల్లె పచ్చపచ్చంగ, ఎచ్చని ఎలుగు సీరే కట్టె సక్కంగ, ముగ్గుల పూలు పెట్టి మెరిసే అందంగ, గడపల తోరణాలే గంతులు వేసెనుగా, పువులా పరిమళాలే గాలులు వీచెనుగా, ముస్తాభవుతున్నాదీ శివరాతిరి పండక్కి ఊరు, చిన్నా పెద్దల్లోన మొదలయ్యెను జాతర జోరు..'అంటూ ఆహ్లాదకరమైన పల్లెటూరిలో జరిగే శివరాత్రి జాతర సందడిని, ఆ పండక్కి ఊరు ప్రజలంతా సన్నద్ధమయ్యే తీరును వర్ణిస్తూ ఆకట్టుకునేలా సాగుతుందీ పాట.

## సుడిగాలి సుధీర్ గోట్ సెన్సార్ పూర్తి



ప్రముఖ హాస్య కథానాయకుడు సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం దివ్యభారతి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి వేదవ్యాస్ దర్శకుడు. మహాతేజ క్రియేషన్స్ అండ్ జైష్ణవ్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి చంద్రశేఖర్ రెడ్డి మొగుళ్ళ నిర్మాత. ప్రస్తుతం నిర్మాణానంతర పనులను జరుపుకుంటోన్న ఈ చిత్రం మార్చి 26న ప్రపంచవ్యాప్తంగా థియేట్రికల్ రిలీజ్ కానుంది. ఇప్పటి వరకు ఈ చిత్రం నుంచి విడుదలైన ప్రతి కంటెంట్‌కు మంచి స్పందన వస్తోంది. త్వరలోనే ఈ చిత్రం ట్రైలర్‌ను కూడా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. కాగా ఈ చిత్రం తాజాగా సెన్సారును పూర్తిచేసుకుంది. సెన్సారు వాళ్లు ఈచిత్రానికి యుబైఏ సర్టిఫికెట్‌ను జారీ చేశారు. నిర్మాత మాట్లాడుతూ ప్రస్తుతం నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఖర్చు విషయంలో ఎక్కడా రాజీపడకుండా చాలా రిచ్‌గా చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం. టెక్నికల్‌గా కూడా చిత్రం ఉన్నతస్థాయిలో వుంటుంది. సుడిగాలి సుధీర్ కెరీర్‌లో ఈ చిత్రం మైల్‌స్టోన్‌గా నిలుస్తుంది. సినిమా ఆద్యంతం ప్రతి ఫ్రేమ్ ఎంతో అద్భుతంగా ఉంటుంది. పూర్తి కమర్షియల్ అంశాలతో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో నేటి యువతను ఆలోచింపజేసే ఓ మంచి విషయం కూడా దాగి ఉంటుంది.

## 'విశ్వనాథ్ & సన్స్' టీజర్



సూర్య ప్రధాన పాత్రలో నటిస్తున్న 'విశ్వనాథ్ ఛ సన్స్' సినిమా టీజర్ విడుదలైంది. ఈ టీజర్ ద్వారా సంజయ్ విశ్వనాథ్ అనే పాత్ర యొక్క ప్రపంచాన్ని ప్రేక్షకులకు పరిచయం చేశారు. వెంకీ అట్లూరి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాను సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు. ఈ చిత్రం భావోద్వేగాలతో నిండిన, ఆసక్తికరమైన సినీ అనుభూతిని అందించనుందని టీజర్ హామీ ఇస్తోంది. టీజర్‌లో సంజయ్ విశ్వనాథ్ అనే అంతర్జాతీయ పిస్టల్ షూటర్ పాత్రను చూపించారు. 40 ఏళ్ల వయసులో కూడా తన కలలను వదలకుండా ముందుకు సాగుతున్న వ్యక్తిగా అతడిని పరిచయం చేశారు. సూర్య ఈ సినిమాలో తండ్రి ప్రేమ, భావోద్వేగ లోతు రెండూ కలిసిన ఒక గాఢమైన పాత్రలో కనిపిస్తున్నారు. ఆయన తెరపై కనిపించిన తీరు, వెంకీ అట్లూరి రాసిన ప్రభావవంతమైన సంభాషణలు.. సూర్య సినీ ప్రయాణంలో చిరస్థాయిగా నిలిచిపోయిన అద్భుతమైన ప్రదర్శనలను గుర్తు చేస్తున్నాయి. కథకు కొత్తదనాన్ని జోడించే పాత్రలో మమితా బైజు కనిపిస్తున్నారు. ఆమె పాత్ర సినిమాలో ఉత్సాహం, చురుకుదనం తీసుకొస్తుందని టీజర్ సూచిస్తోంది. వయస్సు అంతరం ఉన్న అసాధారణ ప్రేమకథను కూడా ఈ సినిమా చూపించబోతున్నట్టు టీజర్‌లో చూచాయగా తెలిపారు. సున్నితమైన భావోద్వేగాలతో అందమైన కథ చెప్పడం వెంకీ అట్లూరి శైలి. తనదైన ప్రత్యేక శైలి రచనతో.. ఈ అంశాన్ని కూడా లోతుగా, భావోద్వేగ పరిపక్వతతో మధురానుభూతిని కలిగించేలా చూపిస్తారు అనడంలో సందేహం లేదు.

## కొత్త సంస్థతో ఆలియా



బాలీవుడ్ స్టార్ అలియా భట్ కేవలం నటనకే పరిమితం కాకుండా నిర్మాతగా కూడా తన సామ్రాజ్యాన్ని వేగంగా విస్తరిస్తోంది. ఇప్పటికే ఎటర్నల్ సన్ షైన్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై -డార్లింగ్స్-, -జిగ్రా- వంటి వైవిధ్యమైన చిత్రాలను నిర్మించిన సంగతి తెలిసిందే. తాజాగా తన 33వ పుట్టినరోజు ను పురస్కరించుకుని -ఎటర్నల్ కిడ్స్- అనే మరో కొత్త నిర్మాణ సంస్థని ప్రారంభించి ఆశ్చర్యపరిచింది. తన మాతృ సంస్థకు ఇదొక చిన్నారి లాంటిదని, పిల్లల కోసం అద్భుతమైన కథలను అందించడమే లక్ష్యమని పేర్కొంది. అలియా భట్ ఈ కొత్త సంస్థ ద్వారా ప్రధానంగా తన బాల్యానికి సంబంధించిన జ్ఞాపకాలను, తాతయ్య నరేంద్రనాథ్ రజ్దాన్ చెప్పిన కథలను వెండితెరపైకి తీసుకురావాలని భావిస్తోంది. -మా చిన్నప్పుడు మేము పెరిగిన కథలను మళ్ళీ సజీవం చేయబోతున్నాం- అంటూ ఆమె ఎమోషనల్ అయింది. ఈ కొత్త బ్యానర్‌లో ఇప్పటికే మూడు ప్రాజెక్టులు పట్టాలెక్కడం విశేషం. సీ, జీ, ఎం అనే సినిమాలను నిర్మిస్తుంది. వీటికి సంబంధించిన పేర్లను త్వరలో వెల్లడించనుంది. ఇవీ ఆమె చిన్న నాటి జ్ఞాపకాల నుంచి పుట్టిన కథలుగా తెలుస్తోంది. గతంలో -ఎటర్నల్ సన్ షైన్- ప్రారంభించినప్పుడు అలియా భట్ చాలా జోరుగా సినిమాలు తీస్తుందని అందరూ భావించారు. అయితే ఆ సంస్థ లో కేవలం పరిమితంగా ప్రయోగాత్మక చిత్రాలే చేస్తున్నారు. తాజాగా -ఎటర్నల్ కిడ్స్- ద్వారా మళ్ళీ యాక్టివ్ మోడ్‌లోకి రావడం గమనార్హం. తల్లిగా మారిన తర్వాత పిల్లల కంటెంట్ పట్ల ఆమెకు ఆసక్తి పెరిగిందని, అందుకే తన కూతురు రాహా వంటి చిన్నారులందరినీ అలరించేలా ఫ్యామిలీ-ఫ్రెండ్లీ కథలను నిర్మించడమే తన తదుపరి లక్ష్యమని అమ్మడు గత ఇంటర్వ్యూలలోనే సూచన ప్రాయంగా చెప్పింది. నిర్మాతగా అలియా కేవలం సొంత సినిమాలకే పరిమితం కాకుండా, కొత్త టాలెంట్‌ను కూడా ప్రోత్సహిస్తోంది. ప్రస్తుతం ఆమె తన సోదరి షాహీన్ భట్‌తో కలిసి అమెజాన్ ప్రైమ్ వీడియో కోసం -డోంట్ బీ షై- అనే రొమాంటిక్ కామెడీ చిత్రాన్ని నిర్మిస్తోంది. -జిగ్రా- వంటి సీరియస్ సినిమాల తర్వాత మళ్ళీ వినోదానికి ప్రాధాన్యతనిస్తూ, వైవిధ్యమైన జోనర్లలో తన నిర్మాణ సంస్థను పరుగులు పెట్టించాలని అమ్మడిలో గట్టి పట్టుదల కనిపిస్తోంది. ప్రస్తుతం అలియా భట్ నటిగా -ఆల్ఫా-, -లవ్ అండ్ వార్- వంటి భారీ చిత్రాల్లో నటిస్తోన్న సంగతి తెలిసిందే. నిర్మాతగా ఎటర్నల్ కిడ్స్ ద్వారా విభిన్నమైన అభిరుచిని చాటుకుంటోంది. మొదటి సంస్థతో పోలిస్తే ఈ కొత్త విభాగం మరింత వేగంగా ప్రాజెక్టులను పూర్తి చేసేలా కనిపిస్తోంది. చిన్నపిల్లల ప్రపంచంలో అలియా సృష్టిం చబోయే మ్యాజిక్ ఎలా ఉంటుందో చూడాలని అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

## అందరూ ఎంజాయ్ చేసేలా 'ఉస్తాద్ భగత్ సింగ్'

**'గబ్బర్ సింగ్' వంటి సంచలన విజయం తరువాత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, కల్ట్ కెప్టెన్ హరీష్ శంకర్ కలయికలో వస్తున్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. మైత్రి మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. రాశి ఖన్నా, శ్రీలీల కథానాయికలు. దేవి శ్రీ ప్రసాద్ స్వరకర్తగా వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి ఎస్. తమన్ నేపథ్య సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలు, టీజర్, ట్రైలర్ విశేషంగా ఆకట్టుకొని సినిమాపై భారీ అంచనాలు ఏర్పడేలా చేశాయి. అంచనాలు ఆకాశాన్ని తాకుతున్న వేళ, ఉగాది కానుగా మార్చి 19వ తేదీన 'ఉస్తాద్ భగత్ సింగ్' థియేటర్లలో అడుగుపెట్టనుంది. ఈ నేపథ్యంలో తాజాగా మీడియాతో ముచ్చటించిన కథానాయిక రాశి ఖన్నా, ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా విశేషాలను పంచుకున్నారు.**

**ప్రస్తుతం మీ జీవితం ఎలా ఉంది? ఈ ప్రాజెక్ట్‌లోకి ఎలా వచ్చారు?**

నా జీవితం ఇప్పుడు చాలా బిజీగా ఉంది. నిజం చెప్పాలంటే, పవన్ కళ్యాణ్ గారి సినిమా అనగానే కథ కూడా వినకుండా ఎంతో ఉత్సాహంతో వెంటనే ఓకే చెప్పేశాను. నేను నా మొదటి సినిమా చేస్తున్నప్పటి నుంచే, పవన్ కళ్యాణ్ గారి స్టార్డమ్ గురించి, పవనిజం గురించి విన్నాను. అప్పుడే ఆయనతో కలిసి ఒక్క సినిమా అయినా చేయాలి అనుకున్నాను. 'ఉస్తాద్ భగత్ సింగ్'తో నా కల నెరవేరింది.

**ఈ సినిమాలో మీ పాత్ర ఎలా ఉంటుంది?**

నా పాత్ర పేరు శ్లోక. తను చాలా మోడరన్ అమ్మాయి. సినిమాలో ప్రతి పాత్రకు ప్రాధాన్యత ఉంది. నా పాత్రకు కూడా మంచి క్యారెక్టరైజేషన్ ఉంటుంది. నాకు ఇందులో ఒక మాస్ సాంగ్ ఉంది. నాకు డ్యాన్స్ అంటే ఇష్టం కాబట్టి, ఆ సాంగ్ షూటింగ్ చాలా ఎంజాయ్ చేశాను.

**పవన్ కళ్యాణ్ గారితో పని చేసిన అనుభవం ఎలా ఉంది?**



పవన్ గారు చాలా సింపుల్ పర్సన్, ఎప్పుడూ పుస్తకాలు చదువుతూ కనిపిస్తారు. ఆయనలో ఒక తెలియని అమాయకత్వం ఉంది. మీరు నటి కావాలని ముందే అనుకున్నారా? అని మొదటిరోజే నన్ను అడిగారు. లేదు సార్, నేను ఐఏఎస్ ఆఫీసర్ కావాలనుకున్నానని ఆయనతో చెప్పాను. ఆయన తక్కువ మాట్లాడతారు.. కానీ, ప్రతి మాటలో విలువ ఉంటుంది. నాతో ప్రజా సేవ చేయమని చెప్పారు. పవన్ గారు ఎప్పుడూ ప్రజల గురించే ఆలోచిస్తారు. ఆయన నుంచి మానవత్వం నేర్చుకున్నాను. ఉస్తాద్ వేడుకలో స్టేజ్ మీద నుంచి పవన్ గారి అభిమానులను చూస్తుంటే, ఆయనను ఒక దేవుడిలా ఆరాధిస్తున్నట్లు అనిపించింది.

**దర్శకుడు హరీష్ శంకర్ గారి గురించి ఏం చెప్తారు?**

హరీష్ శంకర్ గారు చాలా స్మార్ట్. ఆయనకు మాస్ పల్స్ బాగా తెలుసు. సాధారణంగా 120 రోజులు పట్టే షూటింగ్‌ను ఆయన కేవలం 40 రోజుల్లోనే పూర్తి చేశారు. సరిగా నిద్ర కూడా పోకుండా సినిమా కోసం ఎంతో కష్టపడ్డారు. షూటింగ్ సమయంలో సెట్‌లోనే పంచ్ డైలాగ్స్ రాసి ఇస్తుంటారు. సినిమా పట్ల ఆయన అంకితభావం చూసి చాలా నేర్చుకున్నాను.

**ఇద్దరు హీరోయిన్లు (శ్రీలీల, మీరు) ఉండటం వల్ల స్క్రీన్ స్పేస్ తగ్గుతుందని అనిపించలేదా?**

మా ఇద్దరికీ కలిసి సన్నివేశాలు లేవు. ప్రతి పాత్ర దేనికదే ప్రత్యేకంగా ఉంటుంది. నా పాత్రలో కూడా మంచి వేరియేషన్స్ ఉంటాయి.

**పవన్ కళ్యాణ్ గారి డేట్స్ కి తగ్గట్టుగా మీరు డేట్స్ ఇవ్వాలి కదా.. ఏమైనా ఇబ్బంది పడ్డారా?**

పవన్ కళ్యాణ్ గారి షెడ్యూల్స్ ఎలా ఉంటాయో చెప్పలేమని హరీష్ గారు ముందే చెప్పారు. అందుకు తగ్గట్టుగా నేను అడ్జస్ట్ చేసుకుంటాను అని చెప్పాను. కొన్నిసార్లు పగలు రాత్రి తేడా లేకుండా 24 గంటల షిఫ్టులు కూడా పని చేశాను.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044